


# ఎల్లో సింగం
YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 321 | పేజీలు 22 | వెల 4/- | బుధవారం 12 నవంబర్ 2025




# ఆలోచనతో రండి.. అవకాశాలు అందుకోండి

- ఏపీలో పెట్టుబడుల హరిత విప్లవం
- కనిగిరి నుంచి కనకపట్నం దాకా.. అభివృద్ధి యాత్ర
- 175 నియోజకవర్గాల్లో పెట్టుబడులకు ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కులు
- ఎంఎస్ఎంఈల ద్వారా 5 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం
- సీఐఐ భాగస్వామ్య సదస్సులో రూ.10 లక్షల కోట్ల ఎంఓయూలు
- కేంద్రం ఏ పాలసీ తెచ్చినా మొదట అమలు చేసేది ఏపీనే
- 2026 నాటికి వెలుగొండ పూర్తిచేసి ప్రకాశం జిల్లాకు నీళ్లిస్తాం
- కనిగిరి ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- 17 జిల్లాల్లో వర్చువల్‌గా పారిశ్రామిక పార్కుల ప్రారంభించిన సీఎం




*"ఏపీ ఇప్పుడు పారిశ్రామిక విప్లవం దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. ప్రతీ నియోజకవర్గంలో యువత ఆలోచనలను వాస్తవంలోకి మార్చే 175 ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కులు ప్రారంభం కావడంతో, రాష్ట్రంలో పెట్టుబడులకు సులభమైన వాతావరణం ఏర్పడింది. కనిగిరి ఎంఎస్ఎంఈ పార్క్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూపొందిస్తున్న పారిశ్రామిక సూపర్ హబ్ ద్వారా 5 లక్షల ఉద్యోగాలు, రూ.10 లక్షల కోట్ల ఎంఓయూలు, మరియు కొత్త ఆవిష్కరణలకు మార్గం సృష్టించబడుతున్నట్లు తెలిపారు. యువత ఆలోచనలు ఇప్పుడు ఏపీ ఆర్థిక భవిష్యత్తును మార్చే శక్తిగా మారుతున్నాయి – ఇక్కడే వాస్తవం, ఇక్కడే విజయ కథ మొదలవుతోంది!"*

### మైనారిటీ సంక్షేమానికి కొత్త దశా..

## రూ.200 కోట్లతో ప్రార్థనా మందిరాలు, షాదీఖానాల పునరుద్ధరణ



- 2025-26 బడ్జెట్‌లో మైనారిటీ సంక్షేమానికి రూ.5,434 కోట్లు కేటాయింపు
- మౌలానా అబుల్ కలామ్ అజాద్ స్ఫూర్తితో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు
- రెసిడెన్షియల్ స్కూళ్లలో మైనారిటీ ఆడపిల్లలకు ఉచిత విద్య
- మైనారిటీ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
- వక్ఫ్ ఆస్తులను పరిరక్షిస్తాం
- పీఎం వికాస్ పథకంలో 1,500 మందికి నైపుణ్య శిక్షణ
- ఇమామ్‌లకు రూ.10,000, మౌజన్లకు రూ.5,000 గౌరవ వేతనం
- హజ్ యాత్రికులకోసం ఒక్కొక్కరికి రూ.1 లక్ష ఆర్థిక సాయం
- మైనారిటీ సంక్షేమ దినోత్సవంలో సీఎం చంద్రబాబు
- ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేసిన వారికి అవార్డుల ప్రదానం



## ఉదారంగా ఆదుకోండి

- మొంథా తుపానుతో రాష్ట్రానికి రూ.6,384 కోట్ల నష్టం
- ముందస్తు హెచ్చరికలతో ప్రాణనష్టం జరగకుండా కాపాడాం
- 3.36 లక్షల కుటుంబాలకు తక్షణ ఆర్థిక సాయం
- 12,856 విద్యుత్ స్తంభాలు, 4,794 కిమీ రహదారులు దెబ్బతిన్నాయి
- సముద్ర కోత నివారణకు ప్రత్యేక నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి
- గత పాలకులు విపత్తు నిధిని ఖాళీ చేశారు
- మొంథా తుపాను నష్టంపై అంచనాకు వచ్చిన కేంద్ర బృందంతో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఆర్టీజీఎస్ వ్యవస్థ ద్వారా నష్టాన్ని తగ్గించారని సీఎంను కొనియాడిన కేంద్ర బృందం

## ఏపీకి మరో కీలక పరిశ్రమ

- దేశంలోనే అతిపెద్ద మల్టీ-లేయర్ పీసీబీ తయారీ యూనిట్
- రూ.1,595 కోట్లు పెట్టుబడి, 2,170 అధిక నైపుణ్య ఉద్యోగాలు
- మంత్రి లోకేష్ వెల్లడి

## టీడీపీకి కార్యకర్తే బలం

- ప్రతీ కార్యకర్తకు న్యాయం చేస్తాం
- ప్రతిపక్ష బలాన్ని మరింత పెంచాలి
- స్థానిక సమన్వయం, ఫలితాలపై దృష్టి
- పార్టీ పదవులు, కార్యక్రమాల సమీక్ష జోనల్ బాధ్యత
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దిశానిర్దేశం



### నేడు రాష్ట్రంలో ఒకేసారి

## 3 లక్షల గృహ ప్రవేశాలు

- 17 నెలల్లో ఇళ్లు పూర్తి చేసిన కూటమి ప్రభుత్వం
- పేదల ఇంటి కలను సాకారం చేసిన చంద్రబాబు నాయకత్వం
- అన్నమయ్య జిల్లా నుంచి వర్చువల్‌గా ప్రారంభం
- పీఎం ఆవాస్ యోజన కింద 3,00,192 ఇళ్ల పంపిణీ
- ఉచిత ఇసుక విధానంతో నిర్మాణానికి తోడ్పాటు
- అన్నమయ్య జిల్లా నుంచి వర్చువల్‌గా ప్రారంభించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

# ఆలోచనతో రండి..
# అవకాశాలు అందుకోండి

- ఏపీలో పెట్టుబడుల హరిత విప్లవం
- కనిగిరి నుంచి కనకపట్నం దాకా.. అభివృద్ధి యాత్ర
- 175 నియోజకవర్గాల్లో పెట్టుబడులకు ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కులు
- ఎంఎస్ఎంఈల ద్వారా 5 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం
- సీఐఐ భాగస్వామ్య సదస్సులో రూ.10 లక్షల కోట్ల ఎంఓయూలు
- కేంద్రం ఏ పాలసీ తెచ్చినా మొదట అమలు చేసేది ఏపీనే
- 2026 నాటికి వెలుగొండ పూర్తిచేసి ప్రకాశం జిల్లాకు నీళ్లిస్తాం
- కనిగిరి ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- 17 జిల్లాల్లో వర్చువల్‌గా పారిశ్రామిక పార్కుల ప్రారంభించిన సీఎం






**కనిగిరి, నవంబర్ 11(ఎల్లో సింగం) :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. యువత ఆలోచనలతో ముందుకు వస్తే పారిశ్రామిక యూనిట్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చేయూత ఇస్తుందని ప్రకటించారు. దీనికోసం రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లోనూ ప్లగ్ అండ్ ప్లే విధానంలో పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. విద్యుత్తు, నీటి సరఫరా, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలను ఈ పార్కుల్లో కల్పిస్తూ పెట్టుబడులకు అనువుగా ఉండేలా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పెదఈర్లపాడులో ఎంఎస్ఎంఈ పార్కును ముఖ్యమంత్రి ప్రారంభించారు. దీంతో పాటు 17 జిల్లాల్లో ఏర్పాటు చేసిన మరో 49 ఎంఎస్ఎంఈ పార్కులకు వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. 868 ఎకరాల విస్తీర్ణంలో రూ.873 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టులను పరిశ్రమల శాఖ చేపట్టింది. పారిశ్రామిక పార్కుల్లో భూమి పొందిన 1597 ఎంఎస్ఎంఈ సంస్థలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు సీఎం చేశారు. వీటితో పాటు రాష్ట్రంలో రూ.25,256 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటైన 38 వివిధ మెగా పారిశ్రామిక యూనిట్లను కూడా ముఖ్యమంత్రి వర్చువల్ గా ప్రారంభించారు. అనంతరం శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, కర్నూలు, అనంతపురం, చిత్తూరు తదితర జిల్లాల్లోని పారిశ్రామిక పార్కుల్లో ఏర్పాటు చేసిన పారిశ్రామిక వేత్తలతోనూ సీఎం వీడియో కాన్ఫరెన్సు ద్వారా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

### సీఐఐ భాగస్వామ్య సదస్సులో రూ.10 లక్షల కోట్ల ఎంఓయూలు

పరిశ్రమలకు అనువైన వాతావరణం, పాలసీలు రాష్ట్రంలో ఉన్నాయి. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులకు ప్రభుత్వం తగిన చేయూత అందిస్తుందని సీఎం అన్నారు. ఈ అంశంపై మాట్లాడుతూ "నేడు 99 కంపెనీల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసుకుంటున్నాం. వీటి ద్వారా రూ.2.65 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చి 2 లక్షల మందికి పైగా యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు వస్తాయి. జనవరికి మరో 70 ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభిస్తాం.175 నియోజకవర్గాల్లోనూ పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేసి ప్రతీ కుటుంబంలోనూ ఒక ఔత్సాహిక పారిశ్రామిక వేత్తను తయారుచేస్తాం. భవిష్యత్ అంతా టెక్నాలజీదే. క్వాంటం కంప్యూటింగ్ జనవరికి అమరావతిలో ప్రారంభం అవుతుంది. ప్రపంచానికి క్వాంటం కంప్యూటర్లను మన రాష్ట్రం నుంచి ఉత్పత్తి చేసి పంపించేలా పరిస్థితి మారుతుంది. సౌర విద్యుత్ ఉత్పత్తిని ఇంటి నుంచే తయారు చేసుకునేలా ప్యానెల్స్ ఏర్పాటు చేస్తున్నాం. రిలయన్స్ బయో ఫ్యూయెల్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తోంది. తక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తి చేసేలా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేస్తున్నాం. డ్రోన్ సిటీని ఓర్వకల్లులో ఏర్పాటు చేస్తున్నాం. సివిలియన్, డిఫెన్స్ అప్లికేషన్ల కోసం డ్రోన్లను ఇక్కడే తయారు చేస్తాం. రాష్ట్రానికి సెమీ కండక్టర్ పరిశ్రమ కూడా త్వరలోనే ఏర్పాటు అవుతోంది. 14,15వ తేదీల్లో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సులో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు చేసుకోబోతున్నాం. ఈ ఒప్పందాల ద్వారా 8 లక్షలకు పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

### గత ప్రభుత్వంలో పరిశ్రమలు మూతపడ్డాయి

గత పాలనలో పరిశ్రమలు మూతపడ్డాయని .. పారిశ్రామికవేత్తలు రాష్ట్రం నుంచి పారిపోయారని ముఖ్యమంత్రి అన్నారు. ఈ అంశంపై సీఎం మాట్లాడుతూ"చెత్త నుంచి సంపద సృష్టించడమే ఇప్పుడు కొత్త విధానం. కొత్తగా ఏర్పాటు అవుతున్న కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్లు దీనిని అందిపుచ్చుకోవటం సంతోషదాయకం. దీనిద్వారా రాష్ట్రంలోని రైతులకు ప్రయోజనం కలుగుతుంది. పారిశ్రామిక పార్కుల్లో విద్యుత్, నీళ్లు, రహదారులు వంటి సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నాం. ఉద్యోగాలు ఇవ్వటం కాదు... పారిశ్రామికవేత్తగా చేస్తామని చెప్పి ఇప్పుడు దానిని నిరూపిస్తున్నాం. సమస్యల సుడిగుండంలో ఉన్న రాష్ట్రంలో 17 నెలల క్రితం పాలనా పగ్గాలు చేపట్టాం. ధ్వంసమైన ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరిస్తున్నాం' అని సీఎం వివరించారు. గత పాలకులు పీపీఏలు రద్దు చేశారు. కరెంటు వాడుకోకుండానే రూ.9 వేల కోట్ల ప్రజాధనం చెల్లించారు. ఆ నిధులు వృధా కాకుండా ఉండి ఉంటే రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులు కట్టుకునే వాళ్లం. అన్ని విధాలుగా గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. గత ప్రభుత్వంలో ఛలోఛలో అని పారిశ్రామిక వేత్తలు రాష్ట్రం నుంచి వెళ్లిపోతే... ఇప్పుడు భలేభలే అంటూ రాష్ట్రానికి వస్తున్నారు. విశాఖకు లక్ష కోట్ల పెట్టుబడితో గూగుల్ కంపెనీ వస్తోంది. ఇదీ కూటమి ప్రభుత్వంపై కంపెనీలకు ఉన్న విశ్వాసం. కేంద్రం ఏ పాలసీ తీసుకొచ్చినా దాన్ని మొదట అమలు చేస్తోంది ఏపీనే. ప్రధాని మోదీ ఏది మొదలు పెట్టినా ఏపీలో తక్షణం అమలు చేస్తున్నాం. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రభుత్వానికి పూర్తి సహకారం ఇస్తున్నారు. పట్టు వదలని విక్రమార్కుడిలా మంత్రి లోకేష్ పనిచేస్తూ సాధించి తీసుకువస్తున్నారు. అని సీఎం స్పష్టం చేశారు.

### సంపద సృష్టిలో ప్రజల భాగస్వామ్యం

రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను తయారు చేస్తాం. లక్ష మంది మహిళా పారిశ్రామిక వేత్తల్ని తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆలోచనలే ఇప్పుడు ఆస్తి, రైతులు ఎఫ్‌పీఓలు పెట్టుకుని పారిశ్రామికవేత్తలుగా మారండి. హార్టికల్చర్, ఆక్వా కల్చర్, సేవల రంగంతో పాటు అన్ని రంగాల్లోనూ రాష్ట్రం ముందుకు వెళ్లాలి. ఎంఎస్ఎంఈల ద్వారానే 5 లక్షల ఉద్యోగాలు కల్పించాలని నిర్ణయించాం. రాష్ట్రంలో ఉన్న వనరుల్ని సద్వినియోగం చేసుకునేలా అన్ని ప్రాంతాలనూ అభివృద్ధి చేస్తున్నాం. కర్నూలు తిరుపతి సహా మరికొన్ని ప్రాంతాలతో మరో రీజియన్‌గా అభివృద్ధి చేస్తాం. పోర్టులను అభివృద్ధి చేసి రాష్ట్రాన్ని ఈస్ట్ కోస్ట్ లాజిస్టిక్స్ హబ్ గా తయారు చేస్తాం. 15 శాతం వృద్ధి రేటు సాధించటం లక్ష్యంగా పెట్టుకున్నాం. రాష్ట్రంలో సగటు తలసరి ఆదాయం గణనీయంగా పెంచేలా పనిచేస్తున్నాం. రామాయపట్నం పోర్టుకు దగ్గరే బీపీసీఎల్ లక్ష కోట్ల పెట్టుబడితో రిఫైనరీని ఏర్పాటు చేస్తోంది. రాష్ట్రంలో సంపద సృష్టిస్తాం.. అందులో ప్రజలందరినీ భాగస్వామ్యం చేస్తాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

### వచ్చే ఏడాది వెలుగొండ ద్వారా నీళ్లు

రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధపెట్టా. ఈ ప్రాంతాలకు పరిశ్రమలు, నీళ్లు తీసుకొస్తాం. అన్ని ప్రాంతాలకు పరిశ్రమలు, నీళ్లు విస్తరించాల్సి ఉంది. 2026లో వెలిగొండ పూర్తి చేసి నీళ్లిస్తాం. కనిగిరి ఇక కనకపట్నం అవుతుంది. కనిగిరి, యర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం ప్రాంతాల్లో కరవు అధికంగా ఉంటుంది. ఈ నియోజకవర్గాలకు నీళ్లిస్తామని హామీ ఇచ్చాం.. దాన్ని త్వరలోనే నెరవేరుస్తాం. 2019లో అధికారంలోకి రాకపోవడం వల్ల ప్రాజెక్టు ఆలస్యమైపోయింది. శ్రీశైలం నుంచే కాదు గోదావరి నీళ్లు కూడా ఈ ప్రాంతానికి తెస్తాం. వైకుంఠపాళి వల్లే ప్రజల కష్టాలు తీరకుండా అలాగే ఉండిపోయాయి. భవిష్యత్తులో ఇది జరక్కూడదు' అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, ఏపీఐఐసీ ఛైర్మన్ రామరాజు, జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.



## మైనారిటీ సంక్షేమానికి కొత్త దశ..

# రూ.200 కోట్లతో ప్రార్థనా మందిరాలు, షాదీఖానాల పునరుద్ధరణ











- 2025-26 బడ్జెట్‌లో మైనారిటీ సంక్షేమానికి రూ.5,434 కోట్లు కేటాయింపు
- మౌలానా అబుల్ కలామ్ అజాద్ స్ఫూర్తితో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు
- రెసిడెన్షియల్ స్కూళ్లలో మైనారిటీ ఆడపిల్లలకు ఉచిత విద్య
- మైనారిటీ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
- వక్ఫ్ ఆస్తులను పరిరక్షిస్తాం
- పీఎం వికాస్ పథకంలో 1,500 మందికి నైపుణ్య శిక్షణ
- ఇమామ్‌లకు రూ.10,000, మౌజన్లకు రూ.5,000 గౌరవ వేతనం
- హజ్ యాత్రికులకోసం ఒక్కొక్కరికి రూ.1 లక్ష ఆర్థిక సాయం
- మైనారిటీ సంక్షేమ దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేసిన వారికి అవార్డుల ప్రదానం

**విజయవాడ, నవంబర్ 11(ఎల్లో సింగం):** మైనారిటీ సంక్షేమానికి ఎన్డీఏ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మైనారిటీలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు యువతకు నైపుణ్య శిక్షణ ద్వారా ఉద్యోగ, ఉపాధి కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన మైనారిటీ సంక్షేమ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబు హాజరయ్యారు. భారతరత్న మౌలానా అబుల్ కలామ్ అజాద్ జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...'దేశభక్తికి చిరునామా మౌలానా అబుల్ కలామ్ అజాద్. ఆయన దేశంలో నాలెడ్జ్ ఎకానమీకి నాంది పలికారు. దేశ మొదటి విద్యా శాఖా మంత్రిగా ఎన్నో సేవలు అందించారు. 1951లో మొదటిగా ఐఐటీ స్థాపించారు. అజాద్ స్ఫూర్తితో విద్యారంగంలో సంస్కరణలు తెస్తున్నాం. టీడీపీ హయాంలోనే ఉమ్మడి రాష్ట్రంలో ఉర్దూ వర్సిటీ పెట్టాం. రాష్ట్ర విభజన తర్వాత కర్నూలులో ఏర్పాటు చేశాం. ఒకప్పుడు మైనారిటీ సోదరులు మక్కాకు వెళ్లేందుకు బెంగుళూరు, ముంబయి వెళ్లేవారు. హైదరాబాద్‌లో అసెంబ్లీకి ఎదురుగా హజ్ హౌస్ కట్టి అక్కడి నుంచి విమానంలో మక్కా పంపాం. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఉర్దూ అకాడమీ ఏర్పాటు ఘనత టీడీపీదే. ఆనాడు దూరదృష్టితో హైదరాబాద్ అభివృద్ధికి తీసుకున్న చర్యలతో చాలా మంది ముస్లింలు లబ్ధి పొందారు' అని సీఎం చంద్రబాబు అన్నారు.

### సంక్షేమంలో మైనారిటీలకు ప్రాధాన్యత

2025-26 బడ్జెట్ లో మైనారిటీల సంక్షేమానికి రూ.రూ.5,434 కోట్లు కేటాయించాం. ఎన్నికల్లో హామీ మేరకు సూపర్ సిక్స్ అమలు చేశాం. మైనారిటీలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, తల్లికి వందనం, దీపం పథకం కింద గ్యాస్ సిలిండర్లు, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం చేస్తున్నాం. మైనారిటీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇచ్చాం. 175 మందిని డిఎస్సీ ద్వారా ఉర్దూ ఉపాధ్యాయులుగా నియమించాం. పీఎం వికాస్ పథకం కింద రూ.11 కోట్లతో 1,500 మందికి నైపుణ్య శిక్షణ ప్రారంభించాం. రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేసి మైనారిటీ ఆడపిల్లలకు ఇంటర్ వరకూ ఉచితంగా చదివిస్తున్నాం. ఇమామ్‌లకు రూ.10,000, మౌజన్లకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం ఇస్తున్నాం. హజ్ యాత్రికుల కోసం ఒక్కొక్కరికి రూ.1 లక్ష చొప్పున ఆర్థికసాయం అందిస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో నిలిచిన వెయ్యికి పైగా మసీదులు, చర్చి, షాదీఖానాలు, కమ్యూనిటీ హాళ్లనిర్మాణం, పునరుద్ధరణకు రూ.200 కోట్లు మంజూరు చేస్తాం. వక్ఫ్ ఆస్తులను రక్షిస్తున్నాం. అర్హత కలిగిన ఇమామ్ లందరినీ ప్రభుత్వ ఖాజీలుగా నియమిస్తాం. నూర్ బాషా కార్పొరేషన్‌కు రూ.100 కోట్లు ఖర్చు చేస్తాం' అని సీఎం తెలిపారు.

గత ప్రభుత్వం మైనారిటీ సంక్షేమాన్ని గాలికి వదిలేసింది

'గత ప్రభుత్వం ఐదేళ్లూ మైనారిటీల సంక్షేమాన్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించింది. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్లు కూడా ఇవ్వలేదు. గత పాలకులు షాదీఖానాల నిర్మాణాలకు పైసా కూడా ఇవ్వలేదు. నిలిచిపోయిన పనులన్నింటినీ ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి చేస్తుంది. నంద్యాల జిల్లాలో ముస్లిం ధార్మిక సమ్మేళనం ఇస్తెమా కార్యక్రమానికి రూ.కోటీ 75 లక్షల మంజూరు చేశాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేసిన వారికి అవార్డులు

'రాష్ట్ర మైనారిటీ సంక్షేమ దినోత్సవం సందర్భంగా ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేసిన వారికి నగదు ప్రోత్సాహకాలను సీఎం అందించారు. మౌలానా ఆజాద్ జాతీయ పురస్కారం కింద రూ.2.5 లక్షల నగదును అవార్డు గ్రహీతకు అందించారు. అలాగే అబ్దుల్ హక్ అవార్డు కింద 1.25 లక్షలు, రైజింగ్ స్పోర్ట్స్ పర్సన్ విభాగంలో నలుగురికి లక్ష రూపాయల చొప్పున నగదు పురస్కారాన్ని సీఎం అందించారు. దీంతో పాటు జీవన సాఫల్య పురస్కారానికి ఎంపికైన 8 మందకికి రూ.25 వేల చొప్పున సీఎం అందజేశారు. ఉత్తమ ఉర్దూ అధ్యాపకులుగా ఐదుగురు, ఉత్తమ ఉపాధ్యాయులుగా 66 మంది ఎంపికవ్వగా వారందరికీ రూ.10 వేల చొప్పున ప్రోత్సాహకాన్ని అందించారు. ఉత్తమ విద్యార్థులుగా ఎంపికైన 58 మందికి రూ.5 వేలు చొప్పున సీఎం అందించారు. ఈ కార్యక్రమానికి మంత్రి ఫరూఖ్, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ ఛైర్మన్లు హాజరయ్యారు.





# ఉదారంగా ఆదుకోండి

- మొంథా తుపానుతో రాష్ట్రానికి రూ.6,384 కోట్ల నష్టం
- ముందస్తు హెచ్చరికలతో ప్రాణనష్టం జరగకుండా కాపాడాం
- 3.36 లక్షల కుటుంబాలకు తక్షణ ఆర్థిక సాయం
- 12,856 విద్యుత్ స్తంభాలు, 4,794 కిమీ రహదారులు దెబ్బతిన్నాయి
- సముద్ర కోత నివారణకు ప్రత్యేక నిధులు ఇవ్వాలని సీఎం విజ్ఞప్తి
- గత పాలకులు విపత్తు నిధులు ఖాళీ చేశారు
- మొంథా తుపాను నష్టంపై అంచనాకు వచ్చిన కేంద్ర బృందంతో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఆర్టీజీఎస్ వ్యవస్థ ద్వారా నష్టాన్ని తగ్గించారని సీఎంను కొనియాడిన కేంద్ర బృందం



**అమరావతి, నవంబర్ 11(ఎల్లో సింగం):**
ఆంధ్రప్రదేశ్ కు మొంథా తుపాను కారణంగా వాటిల్లిన నష్టంపై త్వరితగతిన నివేదిక ఇచ్చి ఉదారంగా ఆదుకునేలా సిఫార్సు చేయాలని కేంద్ర బృందాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. తుపాను కారణంగా ఇళ్లు, రహదారులు, విద్యుత్ స్తంభాలు, పంటలు, ఆక్వా, చేనేత రంగాలు దెబ్బతిన్నాయని అన్ని రంగాల్లో మొత్తంగా రూ.6384 కోట్ల రూపాయల నష్టం వాటిల్లినట్టు కేంద్ర బృందానికి సీఎం వివరించారు. మంగళవారం సీఎం క్యాంపు కార్యాలయంలో తుపాను నష్టంపై అంచనాకు వచ్చిన కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి పాసుమీ బసు నేతృత్వంలోని కేంద్ర బృందం ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమైంది. క్షేత్రస్థాయిలో జరిపిన పరిశీలనల్ని సీఎం దృష్టికి తీసుకువచ్చింది. రెండు బృందాలుగా వేర్వేరు ప్రాంతాల్లో పర్యటించి తుపాను నష్టాన్ని అంచనా వేశామని వివరించింది. కోనసీమ, తూర్పుగోదావరి, ఏలూరు, కృష్ణా, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో వేర్వేరు ప్రాంతాలను సందర్శించనట్టు తెలిపింది. మొంథా తుపాను, భారీ వర్షాల కారణంగా జరిగిన నష్టంపై రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రజంటేషన్ ద్వారా కేంద్ర బృందానికి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 443 మండలాల్లోని 3,109 గ్రామాలు మొంథా తుపాను కారణంగా ప్రభావితం అయ్యాయని ప్రభుత్వం నివేదికలో పేర్కొంది.

దాదాపు 10 లక్షల మంది తుపానుతో పాటు భారీ వర్షాలకు ప్రభావితం అయ్యారని వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా 9,960 ఇళ్లు నీట మునిగాయని 1.11 లక్షల కుటుంబాలు నిరాశ్రయులయ్యారని ప్రభుత్వం పేర్కొంది. తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు 4,566 ఇళ్లు దెబ్బతిన్నట్టు వివరించింది. 1.61 లక్షల హెక్టార్లలో పంట దెబ్బతిందని.. 3.27 లక్షల మంది రైతులు నష్టపోయారని కేంద్ర బృందానికి నివేదించింది. వ్యవసాయ పంటలతో పాటు ఆక్వా, పశుసంవర్ధకం, చేనేత రంగం కూడా తీవ్రంగా నష్టపోయినట్టు వెల్లడించింది.

4,794 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయని, 12,856 విద్యుత్ స్తంభాలు నేల కూలినట్టు తెలిపింది. అలాగే 2,318 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు పాడయ్యాయని నివేదికలో పేర్కొంది. మొంథా తుపాను వల్ల నష్టపోయిన ప్రజల్ని ఆదుకునేందుకు 22 జిల్లాల్లో 1.92 లక్షల మందిని రిలీఫ్ క్యాంపులకు తరలించామని ప్రభుత్వం వెల్లడించింది. మొత్తం 3.36 లక్షల కుటుంబాలకు రూ.3 వేల చొప్పున తక్షణ ఆర్థిక సాయంగా అందించినట్టు కేంద్ర బృందానికి వివరించింది. రాష్ట్రంలో రహదారులు, విద్యుత్ లాంటి మౌలిక సదుపాయాలను తక్షణం పునరుద్ధరించేందుకు తక్షణ సాయంగా రూ.2,622 కోట్లను మంజూరు చేయాల్సిందిగా ప్రభుత్వం కేంద్ర బృందానికి నివేదించింది.

**త్వరితగతిన సాయం వచ్చేలా చూడండి**

రాష్ట్రంలో జరిగిన తుపాను నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించినందున త్వరితగతిన నివేదిక ఇచ్చి రాష్ట్రాన్ని ఆదుకోవాలని సీఎం కేంద్ర బృందాన్ని కోరారు. ఏపీ నుంచి రెండు రోజుల్లో తుది అంచనాలను కూడా పంపుతామని తెలిపారు. దీనిపై స్పందించిన కేంద్ర బృందం.. త్వరితగతిన కేంద్రానికి సిఫార్సులు చేస్తామని వెల్లడించింది. ఆర్టీజీఎస్ నుంచి ముందస్తు హెచ్చరికలు పంపి సరైన సమయంలో విలువైన ప్రాణాల్ని కాపాడగలిగారని కేంద్ర బృందం ముఖ్యమంత్రిని కొనియాడింది. రెస్క్యూ బృందాలను, వనరుల్ని ముందుగానే పంపి ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించారని అభిప్రాయపడింది. గర్భిణుల్ని కూడా ముందస్తుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించి వైద్యసేవలు సత్వరం అందేలా చూసిన విషయాన్ని కూడా గుర్తించామని కేంద్ర బృందం సీఎంకి తెలిపింది. భారీ వర్షాల కారణంగా ఆకస్మిక వరదలు వచ్చి పంటలు నీట మునిగినట్టు క్షేత్రస్థాయి పర్యటనలో గుర్తించామన్నారు. తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు నిబంధనలు సవరించేలా సిఫార్సు చేయాలని సీఎం కోరారు. పత్తి రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ఓవైపు రాష్ట్ర విభజన, మరోవైపు గత పాలకుల విధ్వంస పాలన ఏపీని తీవ్రంగా నష్ట పరిచిందని ముఖ్యమంత్రి కేంద్ర బృందానికి తెలిపారు. రాష్ట్ర విపత్తు నిధుల్ని కూడా దారి మళ్లించారని, కేంద్ర ప్రాయోజిత పథకాలను కూడా నిలిపివేశారని.. ఈ అంశాన్ని కేంద్రానికి కూడా నివేదించామని సీఎం అన్నారు. గత ప్రభుత్వ విధ్వంస పాలన కారణంగా ఏర్పడిన లోటుపాట్లను సవరించుకునే ప్రయత్నాలు చేస్తున్నామని సీఎం వివరించారు.

**సముద్ర కోత నివారణ పనులకు నిధులివ్వండి**

తూర్పు కోస్తాలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎప్పుడూ తుపాన్ల కారణంగా నష్టం జరుగుతూనే ఉందని ముఖ్యమంత్రి కేంద్ర బృందానికి తెలిపారు. సూళ్లూరు పేట నుంచి ఇఛ్ఛాపురం వరకూ ఉన్న ప్రాంతాలు తుపాన్ల కారణంగా తీవ్రంగా ప్రభావితం అవుతున్నాయని వివరించారు. తుపాన్ల గమనాన్ని గమనించేలా సాంకేతికత వినియోగిస్తున్నా దాని ప్రభావాన్ని తగ్గించేందుకు ఆస్కారం లేదని.. ఫలితంగా ఆస్తి నష్టం జరుగుతోందని అన్నారు. అవేర్ తో పాటు ఇతర సాంకేతిక వ్యవస్థల ద్వారా వరద నియంత్రణను చేయగలుగుతున్నామని సీఎం పేర్కొన్నారు. ఆర్టీజీఎస్ ద్వారా ముందస్తుగానే హెచ్చరికలు పంపి ప్రాణ నష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగామని ముఖ్యమంత్రి కేంద్ర బృందానికి వివరించారు. గాలుల వేగాన్ని గుర్తించి ముందస్తుగానే విద్యుత్ సరఫరా నిలిపివేసి నష్టాన్ని కూడా తగ్గించినట్టు తెలిపారు. సముద్రపు నీరు, నదులు, వాగుల నుంచి వచ్చిన ఆకస్మిక వరదల కారణంగా పంటలు, రహదారులు పెద్దఎత్తున దెబ్బతిన్నాయని అన్నారు. తీరప్రాంతాల్లోని సముద్ర కోత నివారణకు వేర్వేరు చోట్ల పనులు చేపట్టేందుకు నిధులు కేటాయించేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర బృందాన్ని కోరారు. కోస్టల్ సీ ఎరోజన్ మిటిగేషన్ ప్రాజెక్టులో భాగంగా కాకినాడ సమీపంలోని ఉప్పాడ వద్ద సముద్రపు కోత నివారణ కోసం చేపట్టే పనులకు రూ.323 కోట్లు, విశాఖ సమీపంలో రూ.203 కోట్లు, శ్రీకాకుళం సమీపంలో రూ.98 కోట్లు నిధులు కేటాయించేలా చూడాలని విజ్ఞప్తి చేసింది. రాష్ట్రంలో పిడుగుల హెచ్చరికల వ్యవస్థ, లైటనింగ్ అరెస్టర్ల ఏర్పాటుకు రూ.11.77 కోట్లు, అటవీ ప్రాంతాల్లో అగ్నిప్రమాదాల నివారణ వ్యవస్థల ఏర్పాటుకు రూ.18.48 కోట్లు కేటాయించేలా చూడాలని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి సీఎస్ కే.విజయానంద్, రెవెన్యూ, వ్యవసాయ, జలవనరుల, ఆర్థిక శాఖ, ఆర్టీజీఎస్ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# విద్య రంగంలో అబుల్ కలామ్ సేవలు మరువలేనివని

**- సీఎం చంద్రబాబు ఘన నివాళి**



**అమరావతి, నవంబర్ 11(ఎల్లో సింగం):**
విద్య, శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధిలో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చేసిన సేవలు మరువలేనివని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అబుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా సీఎం ఎక్స్ వేదికపై పోస్టు చేస్తూ ఆయనకు ఘన నివాళి అర్పించారు. సంస్కరణలతో దేశ విద్యా వ్యవస్థకు బలమైన పునాది వేసిన స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ అని గుర్తుచేశారు. విద్య, శాస్త్ర, సాంకేతిక రంగాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని సీఎం పేర్కొన్నారు. అబుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళి అర్పిస్తూ, జాతీయ విద్యా దినోత్సవం మరియు మైనార్టీ సంక్షేమ దినోత్సవం సందర్భంగా ప్రజలకు సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు.



## నేడు రాష్ట్రంలో ఒకేసారి

# 3 లక్షల గృహ ప్రవేశాలు


- 17 నెలల్లో ఇళ్లు పూర్తి చేసిన కూటమి ప్రభుత్వం
- పేదల ఇంటి కలను సాకారం చేసిన చంద్రబాబు నాయకత్వం
- అన్నమయ్య జిల్లా నుంచి వర్చువల్‌గా ప్రారంభం
- పీఎం ఆవాస్ యోజన కింద 3,00,192 ఇళ్ల పంపిణీ
- ఉచిత ఇసుక విధానంతో నిర్మాణానికి తోడ్పాటు
- అన్నమయ్య జిల్లా నుంచి వర్చువల్‌గా ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు

**అమరావతి, నవంబర్ 11(ఎల్లో సింగం):**

ఎన్నికల మేనిఫెస్టో అమల్లో భాగంగా కూటమి ప్రభుత్వం మరో హామీని నెరవేరుస్తోంది. అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా రాష్ట్రంలోని సొంత ఇల్లు లేని పేదలకు ఇళ్లు ఇస్తామని ఎన్నికల్లో కూటమి పార్టీలు హామీ ఇచ్చాయి. ఈ హామీ అమల్లో భాగంగా అధికారంలోకి వచ్చిన 17 నెలల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి లబ్దిదారులకు ప్రభుత్వం కేటాయించింది. నిర్మాణం పూర్తి చేసిన ఈ ఇళ్లలో ఒకేమారు లబ్దిదారులు గృహ ప్రవేశాలు చేయనున్నారు. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా 3 లక్షల ఇళ్లలో లబ్దిదారుల గృహ ప్రవేశాలు జరుగనున్నాయి. అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం దేవగుడిపల్లి గ్రామంలో సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో సీఎం పాల్గొనడంతో పాటు...రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణం పూర్తి చేసుకున్న ఇళ్లను వర్చువల్‌గా ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. లబ్దిదారులకు ఇంటి తాళాలు అందించనున్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-బీఎల్సీ కింద నిర్మించిన 2,28,034 ఇళ్లు, పీఎంఏవై గ్రామీణ్ కింద 65,292 ఇళ్లు, పీఎంఏవై జన్మన్ పథకం కింద మరో 6,866 ఇళ్లలో లబ్దిదారులు గృహ ప్రవేశాలు చేయనున్నారు. మొత్తంగా 3,00,192 ఇళ్లకు బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి ఈ గృహ ప్రవేశాలు జరగనున్నాయి. ప్రభుత్వం అమలు చేస్తున్న ఇసుక విధానం ద్వారా దాదాపు ఉచిత ఇసుక విధానంతో దాదాపు 20 టన్నుల ఇసుక ఉచితంగా పొందేందుకు ప్రభుత్వం వీలు కల్పించింది.

### పేదలకు గూడు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత

2014 తర్వాత తెలుగుదేశం ప్రభుత్వం వివిధ విభాగాల్లో 8 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసింది. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన 17 నెలల కాలంలోనే 3 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యాయి. గత పాలకులు పేదల సొంతింటి కలల్ని కూల్చేసింది. 4.73 లక్షల ఇళ్లు రద్దు చేసింది. 2.73 లక్షల మంది లబ్దిదారులకు చెల్లించాల్సిన మొత్తాన్ని బకాయి పెట్టింది. గత ప్రభుత్వం నిలిపేసిన ఇళ్ల నిర్మాణాలకు చెందిన బకాయి బిల్లులను దశల వారీగా కూటమి ప్రభుత్వమే చెల్లించింది. ప్రస్తుతం పూర్తి చేసిన ఈ ఇళ్లనే కాకుండా.. మరిన్ని ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసి లబ్దిదారులకు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 3 లక్షల ఇళ్ల ప్రారంభోత్సవ



కార్యక్రమంలో ఆయా జిల్లాల నుంచి మంత్రులు ప్రజాప్రతినిధులు కూడా ఈ సామూహిక గృహప్రవేశాల కార్యక్రమంలో పాల్గొననున్నారు.



# టీడీపీకి కార్యకర్తే బలం

- ప్రతీ కార్యకర్తకు న్యాయం
- ప్రతిపక్ష బలాన్ని మరింత పెంచాలి
- స్థానిక సమన్వయం, ఫలితాలపై దృష్టి
- పార్టీ పదవులు, కార్యక్రమాల సమీక్ష జోనల్ బాధ్యత
- జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దిశానిర్దేశం

**అమరావతి, నవంబర్ 11(ఎల్లో సింగం):**

తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అధినేతలని, వారందరికీ న్యాయం జరగాలనే బాధ్యత ఎమ్మెల్యేలు, ఇంఛార్జ్ మంత్రులు, జోనల్ కోఆర్డినేటర్లపై ఉందని జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పష్టం చేశారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయ ఎన్టీఆర్ భవన్‌లో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, జోనల్ కోఆర్డినేటర్లతో సమావేశం నిర్వహించిన లోకేష్ కార్యకర్తల ప్రాధాన్యతకు పెద్దగా దృష్టి పెట్టారు.

లోకేష్ మాట్లాడుతూ, ప్రతిపక్షంలో ఉన్నప్పటి కంటే మరింత బలంగా, పట్టుదలతో పనిచేసి కార్యకర్తలకు న్యాయం కల్పించాలని పేర్కొన్నారు. ప్రతీ నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు గ్రీవెన్స్ నిర్వహించాలి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఇంఛార్జ్ మంత్రులతో సమన్వయం సాధిస్తూ స్థానిక ఎన్నికలకు వ్యూహాత్మకంగా సన్నాహాలు చేయాలని కూడా సూచించారు.

జోనల్ కోఆర్డినేటర్లు స్థానిక ఎమ్మెల్యేలతో కలసి నియోజకవర్గాలకోసం




క్లస్టర్, యూనిట్, బూత్, కుటుంబ సాధికార సారథులతో సమావేశాలు నిర్వహించాలని లోకేష్ ఆదేశించారు. పార్టీ, నామినేటెడ్ పోస్టుల భర్తీని నెలాఖరులో పూర్తి చేస్తామని కూడా చెప్పారు. పైగా, పెన్షన్ పంపిణీ, గ్రీవెన్స్, క్యాడర్ మీటింగ్స్, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు, ఇంఛార్జ్‌లు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. ప్రతి నేత పార్టీ డైరెక్షన్‌లోనే పని చేయాలని, ఇచ్చిన నివేదికలను అధిష్టానం సమీక్షిస్తుందని స్పష్టం చేశారు.

సమావేశంలో జోనల్ కోఆర్డినేటర్‌లు మంతెన సత్యనారాయణ రాజు, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బీదా రవిచంద్ర యాదవ్, దామచర్ల సత్య, సుజయ్ కృష్ణ రంగారావు, దీపక్ రెడ్డి, కోవెలమూడి రవీంద్ర, వేపాడ చిరంజీవి రావు, మందలపు రవి, పెళ్లకూరు శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

# ఏపీకి మరో కీలక పరిశ్రమ

- దేశంలోనే అతిపెద్ద మల్టీ-లేయర్ పీసీబీ తయారీ యూనిట్
- రూ.1,595 కోట్లు పెట్టుబడి, 2,170 అధిక నైపుణ్య ఉద్యోగాలు
- మంత్రి లోకేష్ వెల్లడి

**అమరావతి, నవంబర్ 11(ఎల్లో సింగం):**



ఆంధ్రప్రదేశ్‌లో భారతదేశంలోనే అతిపెద్ద మల్టీ-లేయర్ పీసీబీ తయారీ యూనిట్ ఏర్పాటుకి సిద్ధమవుతోంది. తిరుపతి సమీపంలోని నాయుడుపేటలో సిర్మా SGS సంస్థ రూ.1,595 కోట్లు పెట్టుబడి పెట్టి ఈ ఆధునిక యూనిట్‌ను నిర్మించనుంది అని విద్య, ఐటీశాఖల మంత్రి లోకేష్ తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా 2,170కి పైగా నైపుణ్య ఉద్యోగాలు సృష్టించబడతాయి, ఇది కేవలం పెట్టుబడి మాత్రమే కాదు, రాష్ట్రంపై పెట్టుబడిదారుల నమ్మకాన్ని చూపించే సంకేతంగా నిలుస్తుంది.

మంత్రి లోకేష్ తెలిపినట్లుగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని ప్రాధాన్యతగా తీసుకుని పరిశ్రమలకు అనుకూల వాతావరణాన్ని సృష్టిస్తోంది. సిద్ధమైన భూమి, విద్యుత్, నీరు వంటి ప్రాథమిక సదుపాయాలు, నైపుణ్యవంతమైన మనవ వనరులు, పోర్టులకు సమీపత వంటి ప్రయోజనాలు, పెట్టుబడిదారులకు వేగంగా ప్రాజెక్ట్‌ను ప్రారంభించే అవకాశం కల్పిస్తున్నాయి.

సిర్మా గ్లోబ్ మేనేజింగ్ డైరెక్టర్ జె.ఎస్. గుజ్రాల్ చెప్పారు, "మాకు వేగం అవసరం. అందుకే ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకున్నాం. ఇది 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' కాకుండా 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' ఏపీ ప్రత్యేకత అని నిరూపిస్తోంది. ఈ పెట్టుబడి దేశానికి సంవత్సరానికి సుమారుగా 70 బిలియన్ డాలర్ల ఎలక్ట్రానిక్స్ దిగుమతుల వ్యయాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషించనుంది. అదేవిధంగా, స్థిరమైన, విశ్వసనీయ సరఫరా వ్యవస్థను నిర్మించడంలో కూడా ఇది సహాయపడుతుంది.

"ఈ ఆధునిక యూనిట్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో శక్తివంతమైన ఎలక్ట్రానిక్స్ తయారీ ఎకో-సిస్టమ్ ఏర్పడబోతోంది. ఇది రాష్ట్రానికి, ప్రజలకు గర్వకారణమైన మైలురాయిగా నిలుస్తుంది." యువత, పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడే ఈ ప్రాజెక్ట్ రాష్ట్రాన్ని దేశంలో ఎలక్ట్రానిక్స్ రంగంలో కీలక కేంద్రంగా నిలబెట్టనుందని మంత్రి లోకేష్ అభివర్ణించారు.

# మీకు నేనున్నా..!

- టీడీపీ కేంద్ర కార్యాలయంలో 72వ రోజు ప్రజాదర్బార్ మంత్రి లోకేష్
- దివ్యాంగులకు పెన్షన్, ఆర్థిక భరోసా
- అనంతపురం వార్డు అభివృద్ధికి మంత్రి హామీ
- కడపలో 250 మంది సైనికుల కుటుంబాలకు ఉచిత భూమి హామీ
- ప్రజల సమస్యలకు త్వరిత పరిష్కారానికి కృషిచేస్తామని హామీ



**అమరావతి, నవంబర్ 11(ఎల్లో సింగం):** వివిధ సమస్యలపై వినతి పత్రాలతో తరలివచ్చిన వారికి విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ భరోసా ఇచ్చారు. సమస్యలు పరిష్కరించి అండగా నిలబడతానని హామీ ఇచ్చారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం మంత్రి నారా లోకేష్ 72వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. మంత్రి లోకేష్‌ను స్వయంగా కలుసుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్.. వారు ఎదుర్కొంటున్న సమస్యలపై విజ్ఞప్తులు స్వీకరించారు. పలు సమస్యల పరిష్కారం కోసం అప్పటికప్పుడే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. సాధ్యమైనంత త్వరగా అర్జీలు పరిష్కరించి అండగా నిలుస్తామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తుల్లో కొన్ని...

అక్రమ కేసులతో కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి వేధించారు

టీడీపీ సానుభూతిపరుడిననే కక్షతో వైసీపీ హయాంలో అప్పటి ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి తనపై అక్రమంగా హత్య కేసు బనాయించి ఇబ్బందులకు గురిచేశాడని, దీంతో తీవ్రంగా నష్టపోయానని సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం శిరిగారిపల్లికి చెందిన కే.రవీంద్ర.. మంత్రి లోకేష్‌ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

మాజీ సైనికుల సేవలను గుర్తించి కడప నగరం లేదా చింతకొమ్మదిన్నె మండలంలో 250 మంది మాజీ సైనికుల కుటుంబాలకు ఉచితంగా లేదా, ప్రభుత్వ నామమాత్రపు ధరతో పదెకరాల స్థలాన్ని కేటాయించి అండగా నిలవాలని కడపకు చెందిన జై జవాన్ మూచ్యువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

అనంతపురం జిల్లా గుంతకల్లు 7వ వార్డు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని పట్టణానికి చెందిన సురేష్ కోరారు. రోడ్లు, డ్రైనేజీ సదుపాయం కల్పించడంతో పాటు విద్యా సదుపాయాలు మెరుగుపర్చాలని విన్నవించారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

వంశపారంపర్యంగా తమకు సంక్రమించిన 4.86 ఎకరాల వ్యవసాయ భూమిని వైసీపీ నేతలు ఆక్రమించారని, విచారించి తగిన న్యాయం చేయాలని కడప జిల్లా వేముల మండలం నల్లచెరువుపల్లెకు చెందిన కస్తూరి రామన్న ఫిర్యాదు చేశారు. తమ భూమిని సాగుచేయకుండా అడ్డుకుంటున్నారని, సర్వే నిర్వహించేందుకు వచ్చిన అధికారులను బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విచారించి తమ భూమిని తిరిగి అప్పగించాలని విన్నవించారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

పోలవరం ప్రాజెక్ట్ ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని ఏఎస్ఆర్ జిల్లా దేవీపట్నం, పూడిపల్లికి చెందిన గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. దేవీపట్నంలో పునరావాస కాలనీ నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయాలని, 2013 భూసేకరణ చట్టం ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి పునరావాసం కల్పించాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

భవన నిర్మాణ కార్మికురాలిగా పనిచేస్తున్న తన తల్లి 9 నెలల క్రితం మరణించారని, నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమం కింద తమకు ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని గుంటూరు జిల్లా ప్రత్తిపాడుకు చెందిన కోడూరు అశోక్ విన్నవించారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

పలు రాష్ట్రాల్లో ప్రజల నుంచి పెద్దఎత్తున డిపాజిట్లు సేకరించి బోర్డు తిప్పేసిన ఒంగోలుకు చెందిన మైత్రి ప్లాంటేషన్ అండ్ హార్టికల్చర్ రియల్టర్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ బాధితులకు న్యాయం చేయాలని కర్నూలు జిల్లా, మద్దికెర మండలం, పెరవలికి చెందిన ఎమ్.రంగస్వామి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

వైసీపీ హయాంలో తొలగించిన దివ్యాంగ పెన్షన్‌ను పునరుద్ధరించడంతో పాటు కష్టాల్లో ఉన్న తమకు ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని విజయవాడ రాణిగారితోటకు చెందిన షేక్ గుల్జార్ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

ఆప్కాస్ కింద ఆఫీస్ సబార్డినేట్ ఉద్యోగం చేస్తున్న తాను రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయానని, అయితే పొరుగు సేవల ఉద్యోగి కావడంతో తనకు దివ్యాంగ పెన్షన్ అందడం లేదని గుంటూరు జిల్లా ఉప్పలపాడుకు చెందిన యు.భాస్కర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే రేషన్ కార్డు పరిధిలో ఉండటంతో దివ్యాంగుడైన తన తండ్రికి కూడా వైసీపీ హయాంలో పెన్షన్ తొలగించారని వాపోయారు. తమ కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

అనారోగ్యంతో బాధపడుతున్న తాను ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందానని, ఎలాంటి ఆధారం లేని తనకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని విజయవాడ జక్కంపూడికి చెందిన అన్నె వసుంధర విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.








## గ్రామాల్లో విచ్చలవిడిగా..

# బెల్ట్ షాపులు



- పెట్రేగిపోతున్న మద్యం దందా.. ఎక్సైజ్ మౌనమే ఫలితం
- బెల్ట్ షాపులు నిర్వహిస్తే బెల్టు తీస్తాం
- రోడ్డున పడుతున నిర్వాసిత కుటుంబలు
- అటువైపుగా కన్నెత్తి చూడని ఎక్సైజ్ శాఖ అధికారులు

**ఏలూరు జిల్లా ఎల్లో సింగం స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 11:**

కుక్కునూరు వెలేరుపాడు  పోలవరం బుట్టాయిగూడెం కొయ్యలగూడెం జీలుగుమిల్లి  గోపాలపురం టి నర్సాపురం మండలంలలో  గ్రామాలలో ఆదివాసి గిరిజన గ్రామాలలో మద్యం మాఫియా  గ్రామాలలో బెల్ట్ షాపులు ఏర్పాటు చేయించి మద్యాన్ని ఏరులై పారిస్తూ పోలవరం నిర్వాసితుల కుటుంబాలలో చిచ్చు పెడుతూ అలజడి సృష్టిస్తున్నారు. పొద్దంతా కష్టపడి ఒచ్చిన డబ్బంతా మద్యానికే కార్చుచేస్తుండడంతో కుటుంబాలు రోడ్డున పదేపరస్థితి కనిపిస్తుంది.పోలవరము నియోజక వర్గం ముంపు ప్రాంతంలో మద్యం విక్రయాలపై ఎటువంటి నియంత్రణ లేకుండా బెల్టు షాపులు ద్వారా విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు కొనసాగిస్తూ సిండికేట్ మాఫియా తమ జేబులు నింపుకుంటున్నారు. గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహణ కొనసాగుతున్నయి . రాత్రి పగలు తేడా లేకుండా జరుగుతున్న ఈ మద్యం ఆక్రమ అమ్మకాలు జరుగుతున్నాయనే అంశం పై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వేలేరుపాడు మండలంలోని గ్రామాలు పోలవరం ప్రాజెక్టు కారణంగా ముంపునకు గురయ్యే గ్రామాలు కావడంతో, ప్రభుత్వం వారికి పునర్నిర్మాణం కొరకు (ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ నిమిత్తం కోట్లాది రూపాయలు కూటమి ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అందజేయడం జరుగుతుంది. మొన్ననే మంత్రి 1000 కోట్ల రూపాయలు బాధిత కుటుంబాలకు అందచేసినారు. ఇదే అదునుగా భావించిన మద్యం షాపు గుత్తేదార్లు ఏడు  మండలంల లోని తన అక్రమ మద్యం సామ్రాజ్యాన్ని కొనసాగిస్తూ నిర్వాసితు గ్రామాల లో ఆక్రమ బెల్ట్ షాపులు నిర్వహిస్తూ ప్రభుత్వం అందించే పునరావాస ప్యాకేజీని మద్యానికి బానిస అయినటువంటి నిర్వాసితులు మళ్లీ రోడ్డునా పడే పరిస్థితి కనిపిస్తుంది .బెల్ట్ షావులు ద్వారా గ్రామాలలో ఎప్పుడు బడితే అప్పుడు మద్యం అందుబాటులోఉండటంతో, యువత మద్యానికి బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారు .పోలవరం నిర్వాసిత గ్రామాల ప్రజలకు కూటమి ప్రభుత్వం ఇంటి విలువలకు సంబంధించిన డబ్బులను కూడా బాధిత కుటుంబాల ఖాతాలోకి గత వారు రోజుల నుంచి జేమా అవుతున్నాయి.గ్రామాలలో మద్యం అందుబాటులో.ఉండటం కారణంగా మందుబాబుల కుటుంబాలు రోడ్డున పడే

ఆవకాశం ఉందని,కూటమి ప్రభుత్వం అందించే పరిహారం సొమ్ము బెల్ట్ షాపుల పాలుకానున్నది. ముంపు గ్రామాల్లో అడ్డు అదుపు లేకుండా బెల్ట్ షాపుల ద్వారా జరుగుతున్న ఆక్రమ మద్యం వ్యాపారాన్ని అరికట్టడంలో ఎక్సైజ్ శాఖ విఫలం అవడం వారి చిత్తశుద్ధి ఏ విధంగా ఉందో అర్థం  అవుతుంది. ఒకపక్క రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బెల్ట్ షాపులు నిర్వహిస్తే బెల్టు తీస్తామని హెచ్చరిస్తున్న గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహణ కొనసాగుతుందంటే, ఎక్సైజ్ శాఖ వారికి తెలియకుండానే జరుగుతుందా అనే విమర్శలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి. పూర్తిగా నివాస ప్రాంతం, పాఠశాలలు, దేవాలయాలు, చర్చి, దగ్గరే ఉన్న బెల్టు షాపుల వల్ల విద్యార్థులు,మహిళలు, వృద్ధులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రతిరోజూ ఉదయాన్నే బెల్టు షాపులు వద్ద తాగిన వారు రోడ్డు మీద అల్లరి చేస్తున్న కారణంగా మహిళలకు,పిల్లలకు అసౌకర్యం కలుగుతోందిని గ్రామాలలో ఆక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాపుల కారణంగా తమ కుటుంబాలు ఆర్థికంగా కుదేలవుతున్నాయని మహిళలు తీవ్రమైన ఆరోపణలు చేస్తున్నారు గుత్తేదారి నుంచి తమ కుటుంబాలను కాపాడాలని మహిళలు ప్రభుత్వాని కోరుతున్నారు.మద్యం షాపులపై నియంత్రణ బాధ్యత ఉన్న ఎక్సైజ్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోకుండా మద్యం షాపు గుత్తేదార్ ఇచ్చే మామూలు మత్తులో ఊగిపోతున్నారని మహిళలు బహిరంగనే ఆరోపిస్తున్నారు.విచ్చలవిడిగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపుల్లో నకిలీ మద్యం కూడా అమ్ముతున్నారని ఆరోపణలు మండలంలో జోరుగా గుస గుసలు వినిపిస్తున్నాయి. ఈ నకిలీ మద్యం కారణంగా మందుబాబుల ఆరోగ్యం రోజు రోజుకు క్షీణిస్తూ అనారోగ్యానికి గురవుతూ వైద్యం కోసం వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందని మందుబాబులు కుటుంబాలకు చెందిన మహిళలు ఆందోళనను వ్యక్తం చేస్తున్నరు. మద్యానికి బానిసలవుతున్న యువతను కాపాడాలని, పునరావుస కేంద్రాలకు తరలి వెళ్లే నిర్వాసితులు ప్రభుత్వం అందజేస్తున్న ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ తో సంతోషంగా వుండేవిధంగా చూడాలని గ్రామాల్లో బెల్ట్ షావులు విచ్చలవిడిగా మద్యాన్ని విక్రయించటం కారణంగా చాలామంది తమ ప్యాకేజీ సొమ్మును ఇక్కడనే ఖర్చు చేసుకునే పరిస్థితి వచ్చిందని, నిర్వాసితులను దృష్టిలో పెట్టుకొని జిల్లా మంత్రి, ఎంపీ ఎమ్మెల్యేలు, చొరువ తీసుకొని కుక్కునూరు వెలేరుపాడు  పోలవరం బుట్టాయిగూడెం కొయ్యలగూడెం జీలుగుమిల్లి  కామవరపు కోట మండలంలో బెల్ట్ షాప్ ల ద్వారా జరిగే ఆక్రమ మద్యం వ్యాపారానికి అడ్డుకట్ట వేసి అక్రమ మద్యాన్ని అరికట్టాలని పోలవరం నియోజక వర్గా ప్రజలు కోరుతున్నారు.

# కుక్కునూరు దళితవాడ శుభ్రతకు కొత్త వెలుగు




ఎల్లో సింగం న్యూస్‌కి కృతజ్ఞతలు తెలిపినా ప్రజలు

**కుక్కునూరు ఏలూరు జిల్లా ఎల్లో సింగం స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 11 :**

కుక్కునూరులో పరిపాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది ప్రజలు అనారోగ్యాల పాలై అనేక ఇబ్బందులు పడుతున్న ఒక అధికారి కూడా స్పందించడం లేదంటూ . పంచాయతీలో చెత్తాచెదారంతో అస్తవ్యస్తంగా ఉన్నప్పటికీ పంచాయతీ అధికారి దళితవాడను చిన్నచూపు చూడడం ఏంటని ప్రశ్నిస్తున్న దళితవాడ ప్రజలబాధను ప్రజల సమస్యలు తెలుసుకున్న ఎల్లో సింగం పత్రికలో ప్రచిరించడం జొరిగింది. ఎల్లో సింగం కథనానికి స్పందించిన అధికారులు దళిత వాడ ను శుభ్ర పరచిన కుక్కునూరు పంచాయితీ సెక్రటరీ ధర్మ గోవింద్.మేము అనారోగ్య పాలు కాకముందే మా ఎస్సీ కాలనీ శుభ్రం చేయాలి అటూ ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధిని వేడుకున్న కాలనీవాసులు.ఎల్లో సింగం న్యూస్ కి కృతజ్ఞతలు తెలియ చేసిన కుక్కునూరు ప్రజలు. ప్రజల సంక్షేమమే రాష్ట్ర అభివృద్ధి  అని అన్న ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు మాటలను మండల పంచాయితీ అధికారులు నిజం చేయడంతో కృతజ్ఞతలు తెలియ చేసిన గ్రామ ప్రజలు.



ఎల్లో సింగం YELLOW SINGAM
10 Nov 2025 - Page 7

## దళితవాడాలంటే అంత చులకాన ?

### దోమలతో గ్రామాలన్నీ గబ్బు కొడుతున్న పట్టించుకోరా

- ప్రజల సంక్షేమమే రాష్ట్ర అభివృద్ధి
- ముఖ్యమంత్రి మాటలను లెక్కచేయని మండల అధికారులు
- ఓటు హక్కు కొరకే దళితులను చూస్తారా ?
- ప్రజలు ప్రాణాలు పోయాక వస్తారా?
- సెక్రటరీకి తెలియజేసిన పట్టించుకోని పరిస్థితి
- నిర్లక్ష్యం వహిస్తున్న మండల పంచాయతీ అధికారులపై చర్యలు తీసుకోవాలి

కుక్కునూరు ఏలూరు జిల్లా ఎల్లో సింగం

కుక్కునూరులో పరిపాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది ప్రజలు అనారోగ్యాల పాలై అనేక ఇబ్బందులు పడుతున్న ఒక అధికారి కూడా స్పందించడం లేదు. పంచాయతీలో చెత్తాచెదారంతో అస్తవ్యస్తంగా ఉన్నప్పటికీ పంచాయతీ అధికారి దళితవాడను చిన్నచూపు చూడడం ఏంటని ప్రశ్నిస్తున్న దళితవాడ ప్రజలు. సంజయ్ నగర్ బీసీ కాలనీకి బ్లీచింగ్ చల్లారు దానికి అనుకొని ఉన్న ఎస్సీ కాలనీని పట్టించుకోని సెక్రటరీ. ఏంటంటే రేపు మాకు అంటూ కాలం వెల్లదీస్తున్నారే తప్ప పని మాత్రం చేయడం లేదు. దోమలతో గ్రామాలన్నీ గబ్బు కొడుతున్న పట్టించుకోని సెక్రెటరీ డంపింగ్ యార్డ్ సంజయ్ నగర్ ఎస్సీ కాలనీ దగ్గరే ఉన్న శానిటైజేషన్ చేపించని అధికారులు. మేము అనారోగ్య పాలు కాకముందే మా ఎస్సీ కాలనీ శుభ్రం చేయాలి అటూ వేడుకుంటున్న కాలనీవాసులు. గత రెండు వారాలుగా రేపు మాపు అంటూ అందరినీ మభ్యపెడుతున్న పంచాయతీ మండల అధికారులు. మరి ఎవరి కోసం పనిచేస్తారో అర్థం కాని పరిస్థితి నెలకొంది ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఎస్సీ కాలనీలి శుభ్రపరచి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరుతున్న ఎస్సీ కాలనీ ప్రజలు. దళిత గ్రామాలలో అనారోగ్య సమస్యలు ఏర్పడ్డాక శానిటైజ్ చేపిస్తారా నిలదీస్తున్న గ్రామస్తులు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల సంక్షేమమే రాష్ట్ర అభివృద్ధి అని చెప్పిన కిందిస్థాయి అధికారుల నిర్లక్ష్యం వల్ల కూటమి ప్రభుత్వానికి ఓ మర్చగా మిగిలిపోయే పరిస్థితి కనిపిస్తుంది. ఆఫీసులకే పరిమితంగా కుండా గ్రామాలలో కూడా ఉన్నతాధికారులు పర్యవేక్షించి ప్రజల కనీస అవసరాలైన తీరిస్తే బాగుంటుందంటున్న ప్రజలు.

## రాజంపేట నియోజకవర్గ సమస్యలను



# మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లిన మేడ విజయ శేఖర్ రెడ్డి

నందలూరు(ఎల్లో సింగం ప్రతినిధి)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ను మంగళగిరిలో మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ విజయ శేఖర్ రెడ్డి రాజంపేట నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మేడ విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో రహదారుల దుస్థితి, నీటి పారుదల వ్యవస్థల లోపం, విద్యుత్ సదుపాయాల సమస్యలు,అలాగే యువతకు ఉపాధి అవకాశాల కొరత వంటి అంశాలను వివరించారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వీటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రివర్యులను కోరారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వీటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రివర్యులను కోరారు.రాజంపేట నియోజకవర్గం అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన సూచించారు.ఈ అంశాలపై స్పందించిన మంత్రి నారా లోకేష్నియోజకవర్గ ప్రజల సమస్యలను సీరియస్గా పరిగణించి,సంబంధిత శాఖల ద్వారా అవసరమైన చర్యలు తీసుకునేలా చూస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వం యొక్క లక్ష్యమని పేర్కొన్నారు.మేడ విజయ శేఖర్ రెడ్డి ఈ సమావేశం రాజంపేట నియోజకవర్గ అభివృద్ధికి దోహదం చేస్తుందని స్థానిక ప్రజలు అభిప్రాయపడ్డారు.

# పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉపాధి కల్పనకు ప్రత్యేక కృషి

**-విమానయాన రంగంలో నైపుణ్య అభివృద్ధికి కర్నూలు విమానాశ్రయంలో ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ఏర్పాటు**

**-రాష్ట్ర వ్యవసాయం, సహకారం, మార్కెటింగ్, పశు సంవర్ధక, డైరీ అభివృద్ధి, మత్స్య శాఖా మంత్రి వర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు**





కర్నూలు, ఎల్లో సింగం
పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉపాధి కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా కృషిచేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయం, సహకారం, మార్కెటింగ్, పశు సంవర్ధక, డైరీ అభివృద్ధి, మత్స్య శాఖా మంత్రి వర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా 50 ఎంఎస్ఎంఈ పార్కులకు కనిగిరి నుంచి ముఖ్యమంత్రి వర్చువల్ గా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో భాగంగా కర్నూలు ఎయిర్ పోర్ట్ లో ఏర్పాటు చేస్తున్న ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ను ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కర్నూలు ఎయిర్పోర్ట్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి వర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు, కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, ఆంధ్ర ప్రదేశ్ ఎయిర్పోర్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రవీణ్ ఆదిత్య, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటుకు అనువైన వాతావరణం, పాలసీలను అమలుచేయడం వల్ల పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని తెలిపారు. కర్నూలు ఎయిర్పోర్ట్ లో మెల్ స్టార్ ఏవియేషన్స్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎయిర్పోర్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ సహకారంతో ఏర్పాటు కానున్న ఈ సంస్థ ద్వారా వాణిజ్య, ప్రైవేట్ పైలట్ లకు శిక్షణ ఇచ్చే ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ %ణ+జూా% ఆమోదిత కోర్సులు.. కమర్షియల్ పైలట్ లైసెన్స్ ప్రైవేట్ పైలట్ లైసెన్స్ , మల్టీ ఇంజన్ రేటింగ్, ఇన్స్ట్రుమెంట్ రేటింగ్ తదితర కోర్సుల్లో శిక్షణ ఇవ్వనుందన్నారు. మొదటి దశలో రెండు ఎకరాల్లో రూ.100 కోట్లతో ఈ సంస్థ ఏర్పాటవుతోందని, ఈ సంస్థ ద్వారా విమానయాన రంగంలో నైపుణ్య అభివృద్ధికి దోహద పడటమే కాకుండా, రాష్ట్రం పైలట్ శిక్షణలో ప్రముఖ కేంద్రంగా తయారు కానుందని మంత్రి తెలిపారు. ఈ సంస్థ ద్వారా ప్రత్యక్షంగా మొదటి దశలో వంద మందికి ప్రత్యక్షంగా, 250 పరోక్షంగా ఉపాధి లభించనుందని, రెండవ మరింత విస్తరించేందుకు ప్రణాళికలు ఉన్నట్లు మంత్రి తెలిపారు. వచ్చే ఏడాది జూలై నాటికి నిర్మాణాలు పూర్తి చేసి వంద మందికి శిక్షణ ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. కర్నూలు జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి శర వేగంగా సాగుతోందని తెలిపారు. ఓర్వకల్లు పారిశ్రామిక హక్కు ద్వారా అనేక పరిశ్రమలు, డ్రోన్ సిటీ లాంటి ప్రాజెక్టులు రావడం వల్ల యువతకు విరివిగా ఉపాధి లభిస్తుందని తెలిపారు. కర్నూలు ఎయిర్పోర్ట్ లో ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేయడం వల్ల విదేశాలకు పైలట్ ట్రైనింగ్ వెళ్ళే అవసరం తగ్గుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తోందని తెలిపారు. ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ఏర్పాటు వల్ల విమానయాన రంగ అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఆంధ్ర ప్రదేశ్ ఎయిర్పోర్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రవీణ్ ఆదిత్య, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, మెల్ స్టార్ ఏవియేషన్స్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ డైరెక్టర్ కశ్యప్, సెట్కూరు సీఈఓ డా.వేణు గోపాల్, కర్నూలు ఎయిర్పోర్ట్ డైరెక్టర్ విద్యా సాగర్, డిఐఓ ప్రవీణ్ రెడ్డి, డీఈ అమృత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సమస్యలను సత్వరమే తెలియజేయడంలో ఆశలు కీలకంగా వ్యవహరించాలి

## వ్యాదులు గుర్తించేందుకే ఆరోగ్య సర్వేలు: ఎన్.సి.డి పిఓ డాక్టర్ జగన్ మోహన్



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:
వ్యాదులు గుర్తించే లక్ష్యంగా ఆరోగ్య సర్వేలు నిర్వహించాలని జిల్లా ఎన్.సి.డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు స్పష్టం చేశారు. పెదబొండపల్లి ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా సందర్శించి ఆశా డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆరోగ్య కార్యక్రమాలు ద్వారా వైద్య సేవలు అందుతున్న తీరుపై సమీక్షించారు. వ్యాధి లక్షణాలు గుర్తించడమే లక్ష్యంగా ఆరోగ్య సర్వే చేపట్టాలని ప్రస్తుతం కొనసాగుతున్న అసంక్రమిత వ్యాదుల సర్వే, స్కూల్ హెల్త్, అంగన్వాడీ స్క్రీనింగ్ లు పై ఆరా తీసి నివేదికలు పరిశీలించారు. సర్వే సమగ్రంగా నిర్వహించి 18 ఏళ్ల పై బడిన వారిలో బిపి,షుగరు ,క్యాన్సర్,దీర్ఘకాలిక వ్యాధి లక్షణాలు,18 ఏళ్ల లోపు 4డి లు అంటే ఎదుగుదల లోపాలు,ఆలస్యాలు,వైకల్య సమస్యలు,వ్యాదులు గుర్తించి నిర్దేశించిన మాధ్యమాల ద్వారా తగు చికిత్స అందించాలని సూచించారు. సాన్స్ సర్వే ద్వారా చిన్నారుల్లో న్యూమోనియా,శ్వాస సంబంధిత సమస్యలు గుర్తించాలన్నారు. త్వరలో నిర్వహించనున్న లేప్రసీ సర్వే కు సంసిద్ధతపై అడిగి తెలుసుకున్నారు.హాస్టల్స్ సందర్శిస్తూ విద్యార్థుల ఆరోగ్యంపై పర్యవేక్షణ ఉండాలన్నారు.ఆరోగ్య అంశాలపై ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.ఇందుకు ఐఈసి సద్వినియోగం చేయాలన్నారు.వ్యాదుల మూల కారణాలపై దృష్టి సారించి శాఖల సమన్వయంతో నివారణ చర్యలు చేపట్టాలన్నారు. గ్రామీణ స్థాయిలో ఆరోగ్య సమస్యలు సత్వరమే తెలియజేయడంలో ఆశ లు కీలకంగా వ్యవహరించాలన్నారు.అనంతరం పిహెచ్సీ లో రికార్డులు తనిఖీ చేశారు.కిశోర బాలల ఆరోగ్యానికి చెందిన ఏ.ఎఫ్.హెచ్.సి క్లినిక్ తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ జి.ధరణి, సూపర్వైజర్స్ టి.వెంకట నాయుడు,జయలక్ష్మి,శంకర్, వైద్య సిబ్బంది ఉన్నారు.

## ఏపీ లో డ్వాక్రా మహిళలకు గుడ్ న్యూస్



AP:డ్వాక్రా మహిళలకు మెప్మా ( MEPMA ) ఎలక్ట్రిక్ బైక్లు, స్కూటీలు, ఆటోలు కొనుగోలు చేయడానికి ఆర్థిక తోడ్పాటు కూటమి ప్రభుత్వం అందిస్తుంది. మహిళలు స్వయం ఉపాధి కింద ఈ వాహనాలను డ్వాక్రా గ్రూపుల ద్వారా తీసుకుంటే సబ్సిడీ కూడా పొందవచ్చు, స్కూటీ లేదా బైక్ తీసుకుంటే రూ 12 వేలు, ఆటో అయితే రూ 30 వేల వరకు సబ్సిడీ ఇస్తారు. మరిన్ని వివరాలు కోసం ఆయా జిల్లాల్లోని మెప్మా అధికారులను సంప్రదించాలని కోరుచున్నాను.

## మానసిక ఆరోగ్యం గురించి అవగాహన సదస్సు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లోసింగం సింగం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భరోసా సెంటర్ టీమ్లోని సపోర్ట్ పర్సన్ రామదేవి మరియు ఏఎన్ఎం సాంధ్యారాణి మూడు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలు ఎంపీపీ ప్రాథమిక పాఠశాల గాంధీనగర్ (సరపాక%-%బర్గంపాహాడ్ మండలం), శ్రీ సరస్వతి శిశు మందిర్ అవసరమ్ విద్యాలయం (భద్రాచలం) మరియు శ్రీ చైతన్య స్కూల్ రాజుపేట (భద్రాచలం)లో జరిగాయి. విద్యార్థులకు భరోసా సెంటర్ సేవలు, గుడ్ టచ్ %-% బ్యాడ్ టచ్, పోకసో చట్టం, సోషియల్ మీడియా. మొబైల్ దుష్ప్రభావాలు, విద్య ప్రాముఖ్యత, టి. సేఫ్. యాప్, అలాగే ఫిలిస్ క్రిస్టల్ పద్ధతుల ద్వారా మానసిక ఆరోగ్యం గురించి అవగాహన కల్పించారు.

# రోడ్డు ప్రమాద క్షతగాత్రులను పరామర్శించిన మంత్రి నారాయణ

**- ధైర్యంగా ఉండాలని అన్ని విధాల ఆదుకుంటామని మంత్రి భరోసా**

**- నెల్లూరు ఎన్టీఆర్ నగర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం తనను తీవ్రంగా కలిచివేసిందని విచారం వ్యక్తం చేసిన మంత్రి నారాయణ**

నెల్లూరు ఎల్లో సింగం

నెల్లూరు ఎన్టీఆర్ నగర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగి ముగ్గురు మృతిచెందగా, మరి కొంతమందికి తీవ్ర గాయాలైన సంఘటన విషాదాన్ని నెలకొల్పింది. ఈ సమాచారం తెలుసుకున్న రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ గారు హుటాహుటిన మంగళవారం విజయవాడ నుండి నెల్లూరుకు చేరుకున్నారు. నెల్లూరులోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మంత్రి పరామర్శించారు. వారితో మంత్రి నారాయణ మాట్లాడి వివరాలు అడిగారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాకు మంత్రి సూచించారు. మృతిచెందిన వారి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ నెల్లూరు ఎన్టీఆర్ నగర్ లో జరిగిన రోడ్డు ప్రమాదం తనను తీవ్రంగా కలిచివేసిందన్నారు. లారీ ఢీకొన్న ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందటం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నవారిని పరామర్శించి ధైర్యం చెప్పానన్నారు. ప్రమాదంలో సిరీ గార్డెన్ కి చెందిన తండ్రి కొడుకులు ఖాజీ నజాం మొహిద్దీన్ షేక్ , ముజాహిద్దీన్ ఆలీ షేక్ లతో పాటు సురేష్ అక్కడికక్కడే మృతి చెందడం అత్యంత బాధాకరమని తెలిపారు. ముజాహిద్దీన్ ఆలీ షేక్ నెల్లూరు కార్పొరేషన్ లో శానిటరీ సెక్రెటరీగా పనిచేస్తున్నారన్నారు. అలాగే రోడ్డుపక్కన మొక్కజొన్న కంకులు అమ్ముకునే ఎన్టీఆర్ నగర వాసి మల్లిక, స్టోన్ హౌస్ పేటకు చెందిన కొబ్బరి బొండాల వ్యాపారి కొండయ్య , కంకులు కొనేందుకు వెళ్లిన ఇందుకూరుపేట వాసి విధ్యుత్ లైన్ మాన్ ఈదూరు అనీల్ లు తీవ్రంగా గాయపడ్డారని వారిని పరామర్శించినట్లు తెలియజేశారు. ముగ్గురికి మెరుగైన వైద్యం అందజేస్తున్నామన్నారు. క్షతగాత్రుల కుటుంబానికి భరోసాగా ఉంటామని తెలియజేశారు. ఆ దిశగా కలెక్టర్ హిమాన్షు శుక్లాకు ఆదేశాలు జారీ చేశారు



# ఐటీడీఏలో గిరిజన విద్యార్థులచే మాక్ పార్లమెంట్

సీతంపేట నవంబర్11(ఎల్లోసింగం)

ఐటిడిఏ లో వివిధ గిరిజన సంక్షేమపాఠశాలలు మరియు కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు మాక్ పా ర్లమెంట్ ను ఘనంగా నిర్వహించారు. మొత్తం 165 మందివిద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్నిగౌరవ శాసన సభ్యులు, పాలకొండ శ్రీ నిమ్మక జయకృష్ణ గారు,గౌరవ ప్రాజెక్ట్ అధికారి, ఐ.టి.డి.ఏ., సీతంపేట పవార్ స్వప్నిల్ జగన్నాథ్ లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోభాగంగా ముందుగా పాఠశాల స్థాయిలో ఎ, బి, సి, డి అను పార్టీలుఏర్పాటు చేసి మాక్ ఎన్నిక, ఓట్ల లెక్కింపు మరియు గెలిచినఅభ్యర్థుల ప్రకటన జరిగింది. తదుపరి క్లస్టర్ స్థాయిలో దీనినినిర్వహించి వివిధ పాఠశాలల నుండి ఎంపికైన విద్యార్థులుఐ.టి.డి.ఎ. స్థాయిలో నిర్వహించిన మాక్ పార్లమెంట్ కు హాజరుఅయ్యారు. ముందుగా మాక్ పార్లమెంట్ కు ఎంపికైన సభ్యుల(విద్యార్థులు) చే ప్రమాస్వీకారం చేయించడమైనది. తదుపరి స్పీకర్ఎన్నిక నిర్వహించడమైనది మరియు మెజారిటీ పార్టీ ప్రధాన మంత్రిమరియు మంత్రి మండలిని ఎన్నుకోవడం జరిగింది. వారిచేతరాష్ట్రపతి ప్రమాణ స్వీకారం చేయించారు. తదుపరి రాష్ట్రపతిప్రసంగం ఇవ్వడమైనది.మాక్ పార్లమెంట్ నిర్వహణ సందర్భంగాప్రధాన మంత్రి సభలో ప్రసంగించారు. విద్యా శాఖపై లోతైన చర్చజరిగింది. నూతన విద్యావిధానం పై చర్చించారు మరియు ఈచర్చలో భాగంగా సీతంపేట ఐ.టి.డి.ఏ.లో ప్రాజెక్ట్ అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్ గారు నూతనంగా ప్రవేశపెట్టిన "విద్యా ప్రగతి"కార్యక్రమ%శీ% చాలా బాగుందని సభ తీర్మానించి ప్రాజెక్ట్అధికారి గారిని సభ అభినంది%%చింది. ఆర్థిక శాఖ కుసంబంధించి కేటాయింపుల పై సభ్యులు చర్చించారు. రోడ్లు, పౌరవిమానయానం విషయమై నాణ్యత పై చర్చ జరిగింది. గిరిజనసంక్షేమం నకు సంబంధించి గిరిజనుల ఆరోగ్యంపై చర్చ సాగింది.స్త్రీ, శిశు సంక్షేమం విషయమై లైంగిక దాడులు, పోషకాహారంగురించి చర్చించారు. రైల్వే శాఖ పై ప్రమాదాలు నివారణ, స్పీడ్శ ట్రైన్ గురించి చర్చ జరిగింది. హెరీం శాఖకు సంబంధించి బాంబుదాడులు మరియు ఉగ్రవాదం గురించి లోతుగా చర్చించారు.( గామీణాభివృద్ధికి సంబంధించి కనీస మౌలిక వసతులు అవసరంగురించి చర్చించారు. విద్యుత్ శాఖ కు సంబంధించి నవీకరణమరియు వంద శాతం విద్యుదీకరణ విషయం పై చర్చించారు.విదేశీ వ్యవహారాలకు సంబంధించి చైనా, పాకిస్తాన్ తో సంబంధాలగురించి చర్చించారు. రక్షణ శాఖ కు సంబంధించి త్రివిధ దళాలతోపాటు దేశ భద్రతా పరమైన చర్యల గురించి చర్చించారు. క్రీడలకుసంబంధించి యువతను ప్రోత్సహించడం, ఆరోగ్యం, అంతర్రాష్ట్రక్రీడా పోటీలు మొదలైన విషయాల గురించి చర్చించారు. దీనిలోఆయా శాఖలకు మంత్రులుగా వ్యవహరించిన విద్యార్థులు చాలాచక్కగా సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. మాక్పార్లమెంట్ లో వాస్తవ పార్లమెంట్ ను ప్రతిబింబిస్తూ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అన్ని పదవులను విద్యార్థులు నిర్వఃవారి ప్రతిభను చాటుకున్నారు. ఈ విద్యార్థులలో ఉత్తమ మంఉత్తమ పార్లమెంటేరియన్ గా, ఉత్తమ ప్రతిపక్ష నేతవ్యవహరించిన విద్యార్థులకు అవార్డులు ఇవ్వడం జరుగుతవిద్యార్థులను పాలకొండ శాసనసభ్యులు, నిమ్మక జయమరియు పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు శ్రీఅధికారి వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో గిసంక్షేమ ఉప సంచాలకులు ఎం. అన్నాదొర, ఉప విద్యాశాఖాజి. రామమోహన రావు, మెళియాపుట్టి ఎ.టి.డబ్ల్యు.ఒ. పి.నారాయణ, బడ్డుమాసంగిప్రధానోపాధ్యాయులు పి.కోటీంసీతంపేట బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయుటి.వసంతలక్ష్మి, పి.ఎం.అర్.సి. జి.సి.డి.ఓ. రాములమ్మ, గుర కళాశాలలు మరియు ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయవిద్యార్థులు పాల్గొన్నారు.




# సంఘటితశక్తిగా హక్కులను సాధించుకోవాలి

## కార్తీక వన సమారాధనలో వక్తల పిలుపు

ఏలూరు జిల్లా ముదినేపల్లి:::ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి::::

ముదినేపల్లిలో నాయీ బ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో కార్తిక వన సమారాధన లో నాయకులు మాట్లాడుతూ సంఘటిత శక్తిగా ఎదిగిన నాడే హక్కులను సాధించుకోగలుగుతామని వక్తలు పిలుపునిచ్చారు. ముదినేపల్లిలో శ్రీ భక్తాంజనేయ స్వామి నాయిబ్రాహ్మణ సంఘం రెండవ వార్షిక కార్తిక వన సమారాధన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం విధి విధానాలు కార్యాచరణ చర్చించారు. అనంతరం వనసమారాధన విశిష్టతను పంచుకుని , అన్న సమారాధనలో పాల్గొన్నారు. సంగీత కచేరీలు అందరిని ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు సండ్లూరి వెంకటేశ్వరరావు , ఉపాధ్యక్షులు దాలిపర్తి లక్ష్మీనారాయణ , కార్యదర్శి కోసూరి రమణమూర్తి , సంయుక్త కార్యదర్శి పావులూరి హరికృష్ణ , ట్రెజరర్ గాజులపల్లి రాజశేఖర్ , సంఘ



ప్రముఖులు , నాయిబ్రాహ్మణ సంఘీయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణస్వీకారం

**ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల తో కలిసి పాల్గొన్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు.**



ఏలూరు జిల్లా ఎల్లో సింగం

:చింతలపూడి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీదరాల దుర్గా పార్వతి మధుబాబు ప్రమాణస్వీకార కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ తో కలిసి పాల్గొన్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు.అనంతరం ఆయన మాట్లాడుతూరైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి కూటమి ప్రభుత్వ ప్రాధాన్య లక్ష్యమని. మార్కెట్ కమిటీల ద్వారా రైతులకు న్యాయమైన ధర లభించేలా చర్యలు తీసుకుంటున్నాం అన్నార. నుతన ఏఎంసి చైర్మన్ దుర్గా పార్వతి మధుబాబు లకు శుభాకాంక్షలు తెలిపి రైతుల అభ్యున్నతికి కృషి చేయాలని కోరుకుంటున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, జిల్లా కార్యదర్శి ప్రధాన కార్యదర్శులు గడ్డ మనగు రవికుమార్, కరాటం సాయి, చింతలపూడి మాజీ శాసనసభ్యులు గంట మురళి, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు, చింతలపూడి ఎమ్మెల్యే సొంఘా రోషన్ కుమార్, టిడిపి అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్ర శేషు, డిసిసిబి మాజీ చైర్మన్ కరాటం రాంబాబు, కూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# గుణదల అంబిటస్ వరల్డ్ స్కూలులో షేడ్స్ వార్షికోత్సవ వేడుకలు

విజయవాడ,

ఉమ్మడి కృష్ణాజిల్లా, విజయవాడ రూరల్ మండలం, గుణదలలోని అంబిటస్ వరల్డ్ స్కూలులో షేడ్స్ వార్షికోత్సవ వేడుకల–2025 కార్యక్రమాన్ని నవంబర్ 22వ తేదీ సాయంత్రం పాఠశాల ఆడిటోరియంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిపి కె.జి.వి. సరిత పాల్గొంటున్నారని, వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.శ్రీప్రియ



ప్రత్యేకంగా ఆహ్వానించామని, తప్పకుండా పాల్గొంటానని డిసిపి సరిత హామీ ఇచ్చారని ఆమె తెలిపారు.కావున విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది, అతిరథ మహారధులు ఈ కార్యక్రమంలో తప్పనిసరిగా కావున విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది, అతిరథ మహారధులు ఈ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొని జయప్రదం చేయాలని ప్రిన్సిపల్ శ్రీప్రియ కోరారు.

# వైసీపీ హయాంలో పరిశ్రమలు రావాలంటే..

## మా షేర్లు, కమీషన్లు ఎంత అనే వారు



-ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ శంఖుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే
-4ఎకరాల విస్తీర్ణంలో 16 కోట్ల నిధులతో ఎంఎస్ఎంఈ పార్క్
-చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు ..ఇది ఒక మంచి అవకాశం
-ఎంఎస్ఎంఈ పార్కులో అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్న ఎమ్మెల్యే దగ్గుపాటి
-మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యేపై ఎమ్మెల్యే దగ్గుపాటి పరోక్ష విమర్శలు

అనంతపురం ఎల్లోసింగం

గత వైసీపీ ప్రభుత్వంలో ఏవరైనా పరిశ్రమలు ఏర్పాటు చేయాలంటే.. మా షేర్లు ఎంత, కమీషన్లు ఎంత అనే వారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. నగరంలోని సిరికల్చర్ కార్యాలయ ఆవరణంలో ఫ్లాంటేడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ అబింకా, కలెక్టర్ ఓ. ఆనంద్, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్ లు పాల్గొన్నారు. సిరికల్చర్ కార్యాలయ ప్రాంగణంలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ కు సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మొత్తం 4ఎకరాల విస్తీర్ణంలో 16 కోట్లతో ఇక్కడ పార్క్ ఏర్పాటు కానుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయాలనుకున్న వారికి.. ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సాహకాలు అందిస్తోందన్నారు. విద్యుత్, నీరుతో పాటు ఇతర మౌళిక సదుపాయాలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. వారు కేవలం మిషనరీస్ తీసుకొని వస్తే పరిశ్రమ ఏర్పాటుకు అన్ని రకాల సహకారం అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. 2047కల్లా ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్త ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషితో 16 నెలల్లో 10 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయన్నారు. నిన్న ఒక్కరోజే క్యాబినెట్ మీటింగ్ లో లక్ష కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. 10 లక్షల పైగా ఉద్యోగాలు కూడా వస్తున్నాయన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో జిల్లాలో ఒక పరిశ్రమ కూడా ఏర్పాటు చేయలేదన్నారు. కియా ఒక పరిశ్రమ కూడా ఏర్పాటు చేయలేదన్నారు. కియా పరిశ్రమలో అప్పటి ఎంపీ తనకు కార్లు ఫ్రీ కావాలని బెదిరించాలని ఆరోపించారు. అలాగే రాప్తాడు సమీపంలో జాకీ పరిశ్రమ వస్తే దాన్ని కమీషన్ల కోసం వెళ్లగొట్టారన్నారు. కమీషన్లు ఎంత, షేర్లు ఎంత అంటూ పారిశ్రామికవేత్తలను భయభ్రాంతులకు గురి చేశారన్నారు. ఇప్పటికే అనంతపురం జిల్లాలో ఆటోమొబైల్ హబ్ గా మారుస్తున్నారన్నారు. సోలార్, విండ్, డిఫెన్స్ పరిశ్రమలు అనంతపురంలో ఏర్పాటు కాబోతున్నాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## పేద,బలహీన వర్గాల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

### టీడీపి నాయకురాలు గులివిందల లీలావతి



ఎల్లోసింగం.విజయవాడ

రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతుందని ముఖ్యముగా వెనకబడిన వర్గాల సంక్షేమంపై దృష్టి సారించారని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం డ్వాక్రా అంగన్వాడీ అధ్యక్షురాలు శ్రీమతి గులివిందల లీలావతి అన్నారు. సెంట్రల్ టిడిపి కార్యాలయంలో ప్రభుత్వ విప్ శాసనసభ్యులు గౌరవ శ్రీ బోండా ఉమా మహేశ్వరరావు గారి ఆదేశాల మేరకు ప్రెస్ మీడియా లో మాట్లాడుతూ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాల అమలులో బీసీలకు పెద్దపీట వేయడం వంటివి ప్రస్తావించారు.ఎన్టీఆర్ పార్టీ ఆవిర్భవ%శీ% నుంచే బీసీలకు శాసనసభ,పార్లమెంటులో అవకాశాలు కల్పించిన చరిత్ర తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని ఆమె స్పష్టం చేశారు,

సీఎం చంద్రబాబు నాయుడు గారు ఆదేశాల మేరకు బీసీ సంక్షేమ మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో విజయవాడలోని గొల్లపూడి బీసీ భవనంలో మూడు రోజులు పాటు అన్ని కార్పొరేషన్ల చైర్మన్ లతో సమావేశం జరిపారు, గత జగన్ పాలనలో కుప్పకూలిన వ్యవస్థలను సరిచేయడ%శీ% రాబోయే రోజులలో ముఖ్యముగా కులవృత్తులు, చేతివృత్తుల వారికి ఆదరణ పథకం ద్వారా గతంలో వలె అండగా నిలవడానికి సమగ్ర%శీ%గా చర్చలు జరిగాయని తెలిపారు, రాబోయే రోజులలో ఆంధ్రప్రదేశ్ లో బీసీల పాలిట సువర్ణ ధ్యాయ%శీ% రాబోతుందనిఆశాభావం వ్యక్తం చేశారు. నారా లోకేష్ పాదయాత్రలో ఇచ్చిన లక్ష ఉద్యోగుల హామీ నెరవేరేలా పరిశ్రమల వెల్లువ రాష్ట్రంలో రావడం విశాఖలో జరుగునున్న సిఐఏ సదస్సు దీనికి నిదర్శనం.

ప్రస్తుత ప్రభుత్వం పేద వర్గాల (ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనార్టీలు అగ్రవర్ణాల పేదలు) సంక్షేమం కోసం పనిచేస్తుందని వారి కుటుంబాల్లో వెలుగు నింపటానికి కృషి చేస్తుందని హామీ ఇచ్చారు, కొందరు వ్యక్తులు కుల,మతాల మధ్య చిచ్చు పెట్టి రాష్ట్రంలో జరుగుతున్న పరిపాలనను చూసి ఓర్వలేక జగన్మోహన్ రెడ్డి కనుసన్నల్లో అలజడి సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని హెచ్చరించారు. బీసీ వర్గాలు అప్రమత్తంగా ఉండి పేద, బలహీన వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో 57వ.డివిజన్ తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు ఖమ్మంమెట్టు శృతి గారు. డివిజన్ మాజీ అధ్యక్షురాలు కళ్లేపల్లి ఉషరాణి గారు,టిడిపి సీనియర్ నాయకురాలు బావిశెట్టి సరోజినిగారు.బొల్లిశెట్టి రేణుక.ఉపేంద్ర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఘన నివాళులు



రాజంపేట, (ఎల్లో సింగం ప్రతినిధి)

భారత దేశ తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర సమరయోధుడు,బహుభాషా ప్రవీణుడు,భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని రాజంపేట జనసేన పార్టీ కార్యాలయం యల్లటూరు భవన్ లో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఆయన మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత విద్యా రంగానికి పునాది వేసిన మహానుభావులు అని,దేశ అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచి ఉంటుందని పేర్కొన్నారు.దేశ ప్రజలందరికీ జాతీయ విద్యా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజంపేట జనసేన నాయకులు మాజీ జడ్పిటిసి యల్లటూరు శివరామరాజు,మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అబూబకర్, కోడూరు మురళి ఆచారి, విశ్రాంత పోలీసు అధికారి కడిమల్ల శ్రీనివాసరాజు,బీజేపీ నాయకులు వినోద్ వర్మ,నీటి సంఘం అధ్యక్షులు నారదాసు రామచంద్ర,గాజుల కులాయప్ప,జనసేన యువ నాయకులు పెడకాల సుధాకర్ రాయల్,సారా రాజేష్,మౌలా, లక్ష్మీపతి రాజు,శివశంకర్ రాజు,సాయిరాజు,నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## చేనేతల అభివృద్ధి సంక్షేమమై లక్ష్యంగా

### సీఎం చంద్రబాబు నాయుడు కృషి - చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య

చీరాల ఎల్లో సింగం

చేనేతల అభివృద్ధి సంక్షేమమై లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు గారు కృషి చేస్తున్నారని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. చీరాల నియోజకవర్గంలోని వేటపాలెం మండలం నాయినిపల్లిలో ఎనిమిదిన్నర కోట్ల వ్యయంతో 23 ఎకరాలలో నిర్మించనున్న %మీవీజు% చేనేత హ్యాండ్లూమ్స్ పార్క్ పనులను ప్రకాశం జిల్లా కనిగిరి పిసిపల్లి నుండి సీఎం చంద్రబాబు వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఎమ్మెల్యే కొండయ్య చేనేతల తో భూమి పూజ చేయించారు. ఎమ్మెల్యే కొండయ్య శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో చేనేతలు హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నేతన్నలు అడిగిన చేనేత పార్క్ ను నిర్మాణం పనులు ప్రారంభం కావడం చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని ఎమ్మెల్యే కొండయ్య తెలిపారు.చీరాల చేనేత ల చిరకాల కళ అయినా చేనేత పార్క్ నిర్మాణం జరుగుతుండడంతో నేతన్నలు సీఎం చంద్రబాబు కు ఎమ్మెల్యే కొండయ్యకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు.



ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ గారు %ూవీజ% చైర్మన్ కౌతరపు జనార్ధన్ గారు చీరాల మున్సిపల్ చైర్మన్ మించాలా సాంబశివరావు గారు ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత గారు ఆర్డిఓ చంద్రశేఖర్ గారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాసిక వీరభద్రయ్య గారు బుచ్చే శ్వరరావు గారు కూటమి నాయకులు అధికారులు చేనేతలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



తుఫాను ప్రభావంతో జిల్లాలో దెబ్బతిన్న పంట పొలాలు కాలవలను పరిశీలించేందుకు వచ్చిన కేంద్ర సభ్యులు హెూమ్ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి గారిని చీరాల ఐటిసి అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి చీరాల నియోజకవర్గ నందు తుఫాన్ వల్ల నష్టాన్ని సంబంధించిన పూర్తి వివరాలు వారికి అందజేసిన చీరాల శాసనసభ్యులు శ్రీమద్దులూరి మాలకొండయ్య

# చదవుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగాలు కల్పించాలన్నదే మా లక్ష్యం..

## ఎమ్మెల్యే దగ్గుపాటి

**-అంబికా, దగ్గుపాటి ఫౌండేషన్స్ ఆధ్వర్యంలో మహిళలకు ఉద్యోగ మేళా**

**-ఉద్యోగాలు సాధించిన మహిళలకు నియామక పత్రాలు అందజేత**

**-వచ్చే జనవరిలో 100కంపెనీలతో జాబ్ మేళా నిర్వహిస్తామన్న దగ్గుపాటి**

**-మహిళలకు మెరుగైన అవకాశాలు కల్పించేలా చూస్తామన్న ఎంపీ అంబికా**



అనంతపురం ఎల్లో సింగం

అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాలో చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగాలు కల్పించాలన్నదే.. తమ ప్రభుత్వం లక్ష్యమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలో అంబికా ఫౌండేషన్, దగ్గుపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన మెగా జాబ్ మేళాకు మంచి స్పందన కనిపించింది. బెంగళూరు సమీపంలోని హొసూర్ కు చెందిన టాటా ఎలక్ట్రానిక్స్ కంపెనీ ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళాలో మొత్తం 300 మంది ఆన్లైన్ ఆఫ్లైన్ విధానంలో ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. వాల్మీకి భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఉద్యోగాలు సాధించిన వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ప్రత్యేకంగా చొరవ తీసుకొని ఈ జాబ్ మేళాకు శ్రీకారం చుట్టారన్నారు. టాటా ఎలక్ట్రానిక్స్ వంటి కంపెనీ అనంతపురం వచ్చి జాబ్ మేళా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. మొదటి నుంచి అనంతపురం అంటే ఒక కరువు ప్రాంతమని, వెనుకబడిన ప్రాంతమని గుర్తింపు ఉండేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి వలన అనంతపురం జిల్లాను హార్టికల్ లో దేశంలోనే నెంబర్ వన్ గా నిలపారన్నారు. ఇప్పుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యపరంగా జిల్లాను దేశంలోనే నెంబర్ వన్ గా నిలిపేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఇక్కడ చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగాలు రావాలన్నదే తమ ప్రభుత్వం లక్షమన్నారు. గతంలో ఆర్ట్స్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించి 3000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. వచ్చే జనవరిలో 100కంపెనీలతో 5వేల మందికి ఉద్యోగాలు వచ్చే విధంగా మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మరోవైపు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మహిళలకు ఉద్యోగాలు కల్పించాలన్న ఉద్దేశ్యంతోనే ఈ జాబ్ మేళా నిర్వహించినట్టు చెప్పారు. ఇక్కడ ఎంపికైన వారికి 19 వేల రూపాయల వేతనంతో పాటు ఉచితంగా వసతి, భోజనం, ఇతర రవాణా సౌకర్యాలు కల్పించబడతాయన్నారు. 10 నుంచి డిగ్రీ, డిప్లొమా వరకు చేసిన వారికి అర్హతగా నిర్ణయించినట్టు తెలిపారు. టాటా ఎలక్ట్రానిక్స్ వంటి కంపెనీల్లో పని చేస్తే సీనియార్టీ పెరిగి వారికి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానానికి వెళ్తారన్నారు.

## హాస్టల్ విద్యార్థునులకు దోమతెరలు, కూలింగ్ వాటర్ టిన్నుల అందజేత



గన్నవరం, ఎల్లో సింగం

గన్నవరం మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని దావాజీగూడెం బాలికల హాస్టల్ 1 విద్యార్థినులకు 15 దోమతెరలు, 3 కూలింగ్ వాటర్ టిన్నులు, 6 ఆల్ అవుట్ మిషన్లు, 6 రీఫిల్లు మంగళవారం అందజేశారు. అంతకుముందు మానవత సంస్థ ప్రతినిధులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు ఇష్టపడి చదవాలని, జీవితంలో ఉన్నత స్థితికి ఎదిగి తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలని కోరారు. ప్రభుత్వ సౌకర్యాలను, స్వచ్ఛంద సంస్థల సేవలను ఉపయోగించుకొని ఆరోగ్యకరమైన వాతావరణంలో చదువు కొనసాగించాలని కోరారు. సమావేశానికి మానవత చైర్మన్ మదుపల్లి బాలకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. సంస్థ అధ్యక్షులు వీసం ప్రసాదరావు, కన్వీనర్ కర్ర వరప్రసాద్, ఆర్థిక శాస్త్ర పూర్వ అధ్యాపకులు జి వెంకట్రావు, పాలిటెక్నిక్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వివి కృష్ణమోహన్, బెంగళూరు ఎయిర్ పోర్ట్ మాజీ డైరెక్టర్ ముక్కామల సుబ్బారావు, తదితరులు మాట్లాడారు. సంస్థ ఉపాధ్యక్షులు పువ్వుల ఆదినారాయణ, సహాయ కార్యదర్శి వడ్లమూడి వెంకటేశ్వరరావు, కోశాధికారి పొట్లూరు రామకృష్ణ, సభ్యులు కనకాల వెంకటేశ్వరరావు, దొడ్ల కుమార్, తదితరులు పాల్గొన్నారు. సహాయ సాంఘిక సంక్షేమ అధికారిణి శోభా గన్నవరం మానవతా సంస్థకు ధన్యవాదాలు తెలిపారు.

## గంగానమ్మ తల్లి గుడిలో కార్తిక శోభ



.ఏలూరు జిల్లా ముదినేపల్లి ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి

గంగానమ్మ తల్లి గుడిలో కార్తిక శోభ ముదినేపల్లి తెలుగుదేశంపార్టీ మండలాధ్యక్షుడు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి,యువనాయకులు ఆదిత్య చౌదరి సహాయ సహకారాలతో, పెదపాల పర్రు గ్రామంలో కార్తిక మాసం'3'వ సోమవారం సందర్భంగా ఆలయ అర్చకులు బి.బి.వి. నరసింహా రావు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ అధ్యక్ష్యులు ఎలిశెట్టి లక్ష్మి నరసింహారావు,కమిటీ మెంబర్లు, గ్రామస్తులు పాల్గొని అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయం చుట్టూ దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు మహిళలు, చిన్నారులు,గ్రామస్తులు, భక్తి శ్రద్ధలతో పాల్గొని దీపాలు వెలిగించారు అనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వాదం చేసి, గ్రామంలోని ప్రజలందరు ఆయుః, ఆరోగ్యాలతొ, పాడి,పంటలతో, వంశాభివృద్ధితో, ఆనందంగా ఉండాలని, అందరిని చల్లగా చూడాలని, అమ్మవారిని కోరుకుంటూ, ఆశీర్వాదించి తీర్థ,ప్రసాదాలు, పంచిపెట్టారు.

# నంద్యాలలో ఘనంగా

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు,,





నంద్యాల జిల్లా, ( ఎల్లో సింగం ప్రతినిధి.)

దేశ నిర్మాణంలో ఆజాద్ సేవలు చిరస్మరణీయం : నంద్యాల జాయింట్ కలెక్టర్ కార్తీక్ , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ నంద్యాల... భారతదేశ తొలి విద్యా శాఖ మంత్రి, భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి పురస్కరించుకొని మైనార్టీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవం 2025 ను మొదటగా నంద్యాల మున్సిపల్ ఆఫీస్ దగ్గర ఉన్న భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్థూపం దగ్గర ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్ నందు మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి శ్రీమతి సబిహా పర్వీన్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తిక్, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన ఎన్ఎండి ఫిరోజ్ , నంద్యాల డియోసెస్ బిషప్ ఆర్టీ రెవ్ సంతోష్ ప్రసన్నరావు జోసప్ , మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్ , నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, నంద్యాల డిఈఓ జనార్ధన్ రెడ్డి, ఉర్దూ డిఐ అస్మద్దీన్ , టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు, దూదేకుల ఫెడరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ బాబన్ , మెప్మా పీడీ వెంకట దాస్ తదితరులు హాజరయ్యారు ముందుగా, ముఖ్య అతిథులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఆజాద్ చేసిన పోరాటం, అలాగే స్వతంత్ర భారతంలో ఆయన తొలి విద్యా శాఖ మంత్రిగా అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. "ఆజాద్ గారు దేశంలో శాస్త్ర, సాంకేతిక విద్య అభివృద్ధికి, ఉన్నత విద్య సంస్థల ఏర్పాటుకు బలమైన పునాదులు వేశారని . ఆయన కృషి ఫలితంగానే నేడు మన దేశం విద్యా రంగంలో అగ్రగామిగా నిలుస్తోందని . నేటి యువత ఆజాద్ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి" అని పిలుపునిచ్చారు. జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి శ్రీమతి సబిహా పర్వీన్ మాట్లాడుతూ విద్యార్థులలో జాతీయ స్ఫూర్తిని, ఐకమత్యాన్ని పెంపొందించడంలో ఆజాద్ ఆశయాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. అనంతరం వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు మెమెంటోను , ప్రశంసా పత్రాన్ని బహుకరించడం జరిగింది. అలాగే వివిధ రంగాలలో ప్రావీణ్యం సాధించిన మైనార్టీ , క్రిస్టియన్ మైనార్టీ ప్రజలను ముఖ్యఅతిథిలు ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, వివిధ మైనార్టీ సంఘాల నాయకులు , మైనార్టీ సంక్షేమ శాఖ సిబ్బంది, విద్యార్థులు, నంద్యాల పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మటార్లపల్లి గ్రామంలో రూ.50 లక్షలతో నూతన CC రోడ్



కుప్పం (ఎల్లోసింగం)

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలతో కుప్పం మండల పరిధిలోని మటార్లపల్లి గ్రామంలో రూ.50 లక్షలతో నూతన సి సి రోడ్ కు మంగళవారం భూమి పూజ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ,ఏ పి ఎస్ ఆర్ టి సీ వైస్ చైర్మన్ శ్రీ పి.ఎస్ మునిరత్నం , మండల అధ్యక్షులు రాజగోపాల్ ,ఏ పి ఐ ఐ సీ డైరెక్టర్ ప్రేమ్ కుమార్ ,మున్సిపాలిటీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్ ,నడుమూరు సర్పంచ్ జెకె సంతోష్ , స్థానిక నాయకులు మాజీ క్లస్టర్ మహేంద్ర బాబు , క్లస్టర్ శ్రీనివాసు ,నియోజకవర్గ ఐటిడిపి ఉపాధ్యక్షులు బాలాజీ ,పంచాయతి అధ్యక్షులు మురళీ,యూనిట్ సుబ్రమణ్యం,బూత్ ఇంచార్జ్ లు,కె ఎస్ ఎస్ సభ్యులు పంచాయితీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు
ప్రారంభించడం జరిగింది.

# హిందూ, ముస్లింలు ఐక్యత కోసం మౌలానా కృషి మరువలేనిది

**-అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి**

**-టవర్ క్లాక్ వద్ద ఘనంగా అబుల్ కాలం ఆజాద్ జయంతి కార్యక్రమం**

**-కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అంబికా, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, జేసీ శివనారాయణశర్మ**

**-రెవెన్యూ భవన్ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ ఫోటోలు లేకపోవడంపై ఎమ్మెల్యే ఆగ్రహం**





అనంతపురం ఎల్లో సింగం

హిందూ ముస్లింల ఐక్యత కోసం మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన కృషి మరువలేనిదని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. టవర్ క్లాక్ వద్ద ఉన్న అబుల్ కలాం విగ్రహానికి ఎమ్మెల్యే దగ్గుపాటి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మతో పాటు టిడిపి మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం రెవెన్యూ భవన్ లో జరిగిన మౌలానా జయంతి, జాతీయ విద్యా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అయితే జాతీయ విద్యా దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటోలు లేకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా దినోత్సవంలో విద్యాశాఖ మంత్రి ఫోటో లేకపోవడం ఏంటని ప్రశ్నించారు. డిప్యూటీ సీఎం ఫోటో అధికారిక కార్యక్రమాల్లో పెట్టరా అంటూ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి ఇలాంటివి పునరావృత్తం కాకూడదని హెచ్చరించారు. ఈ సందర్భంగామరోసారి ఇలాంటివి పునరావృత్తం కాకూడదని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం రావడంలో మౌలానా పాత్ర చాలా కీలకం అన్నారు. ఆ రోజుల్లో బ్రిటిష్ వారు హిందూ ముస్లింల ఐక్యతను దెబ్బతీశారన్నారు. అప్పట్లోనే పత్రికలను స్థాపించి హిందూ, ముస్లింల ఐక్యత కోసం పని చేశారన్నారు. ఖిలాఫత్, సహాయ నిరాకరణ, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాల చురుగ్గా పాల్గొన్నారన్నారు. రెండుసార్లు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పని చేశారని గుర్తు చేశారు. విద్యాశాఖ మంత్రిగా ఆయన అందించిన సేవలు ఎంతో కీలకమన్నారు. విద్యను ఆయన ప్రోత్సహించడం వలనే ఈరోజు దేశంలో విద్యా వ్యవస్థ పటిష్టంగా ఉందన్నారు. మరోవైపు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో మౌలానా అనేక పోరాటాల్లో పాల్గొన్నారు. బ్రిటిష్ వారి జాతి వివక్ష విధానాలను ఆయన తీవ్రంగా వ్యతిరేకించారన్నారు. మహాత్మా గాంధీజీతో కలిసి అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మరోవైపు జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ మాట్లాడుతూ విద్యా కేవలం అక్షరాస్యతగా కాకుండా దేశాభివృద్ధికి, వ్యక్తిత్వ నిర్మాణానికి దోహదపడే సాధనంగా ఉపయోగపడుతుందని చాటి చెప్పిన గొప్ప వ్యక్తి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అన్నారు. ఆజాద్ జీవితం, ఆయన ఆదర్శాలు, దేశానికి అందించిన సేవలు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు.

# ఢిల్లీ పేలుళ్ల ఘటన దురదృష్టకరం

అవనిగడ్డ::ఎల్లో సింగం న్యూస్



ఢిల్లీలో పేలుళ్ల ఘటన దురదృష్టకరమని ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు అన్నారు. ఢిల్లీలోని ఎర్రకోట మెట్రో స్టేషన్ వద్ద సోమవారం సాయంత్రం కారులో పేలుళ్లు సంభవించిన ఘటనపై మంగళవారం ఉదయం విక్కుర్తి శ్రీనివాస్ విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ రాజధాని ఢిల్లీలో పేలుళ్ల ఘటన దురదృష్టకరమన్నారు. పేలుళ్ల ఘటనలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఘటనలో గాయాలైన వారు త్వరగా కోలుకోవాలని శ్రీనివాస్ కోరుకున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా సంఘటన జరిగిన వెంటనే ఘటన స్థలానికి చేరుకుని, వివరాలు తెలుసుకోవడం కేంద్ర ప్రభుత్వ పనితనానికి నిదర్శనం అన్నారు. పేలుళ్ల ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించిన తీరు అభినందనీయమన్నారు. అదే విధంగా ముందు చూపుతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో ఢిల్లీలో ఘటన దృష్ట్యా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల ప్రారంభమైన స్టార్ టర్న్ ఎల్.ఎల్.పి హొటల్స్.

తిరుపతి (ఎల్లో సింగం)




అంగరంగ వైభవంగా ముస్తాబై ప్రారంభానికి సిద్ధమైన స్టార్టర్ హొటల్ తిరుపతి రూరల్ తనపల్లి సర్కిల్ వద్దగల కోర్ట్ యాడ్ హొటల్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదగా వర్చువల్ పద్ధతిలో హొటల్స్ ని ప్రారంభించారు,చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని తిరుపతి రూరల్ మండలం తన పల్లి క్రాస్ సమీపంలో ఘనంగా ప్రారంభమైన స్టార్ టర్న్ హొటల్ ప్రారంభోత్సవం,చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు ఈ ప్రారంభోత్సవానికి హాజరైన మండల నాయకులు,స్థానిక క్లస్టర్ ఇన్చార్జిలు,మరియు తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, తిరుపతి నగర మేయర్ శ్రీమతి మౌర్య నారపరెడ్డి తిరుపతి మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ జనసేన పార్టీ సీనియర్ నాయకులు పసుపులేటి హరిప్రసాద్ వచ్చిన అతిథులకు ఘన స్వాగతం పలికిన హొటల్ యాజమాన్యం అధినేత సునీల్ కుమార్ రెడ్డి. హొటల్ లో భాగమైనటువంటి ఎలక్ట్రికల్ వచ్చేసి మైక్రాన్ కంపెనీ వారు అదే విధంగా ప్లంబింగ్ హైలాండ్ కంపెనీవారు ఫైవ్ ఫిటింగ్ ఫైవ్ ప్రో కంపెనీవారు ఇంటీరియల్ సౌందర్య కంపెనీ వారు మరియు ముఖ్యంగా హౌస్ కీపింగ్ పనోరమా కంపెనీ వారు వివిధ భాగాలుగా హొటల్ ప్రారంభానికి తమ వంతు సహాయ సహకారాలు అందించడం జరిగింది. ఈ కంపెనీ ప్రాజెక్ట్ మేనేజ్మెంట్ కన్సల్టెన్సీ జేఎల్ఎల్ సంస్థ నిర్వహిస్తున్నారు.

# కౌశల్ సైన్స్ ప్రతిభాన్వేషణ పోటీలకు చిట్వేల్ విద్యార్థులు ఎంపిక

## -జిల్లా స్థాయికి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు - ఈ నెల 27, 28న ఆన్‌లైన్ పరీక్షలు

చిట్వేల్, ఎల్లో సింగం ప్రతినిధి



అన్నమయ్య జిల్లా, చిట్వేల్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్)విద్యార్థులు కౌశల్ సైన్స్ ప్రతిభాన్వేషణ పోటీలు – 2025 యొక్క జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఈ పోటీలను భారతీయ విజ్ఞానమండలి, ఆంధ్రప్రదేశ్ సైన్స్ సిటీ సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. దుర్గరాజు తెలిపారు.

**–పోటీల లక్ష్యం – నిర్వహణ:**

ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు మాట్లాడుతూ, “ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లోని కౌశలాలను (నైపుణ్యాలను) పెంపొందించడానికి ఇటువంటి పోటీలు ఎంతో ఉపకరిస్తాయి” అని అన్నారు.ఈ పోటీలు మొత్తం మూడు విభాగాలలో (క్విజ్, పోస్టర్, రీల్స్) మరియు మూడు స్థాయిలలో జరుగుతాయని ఆయన వివరించారు.

**–జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు:**

పాఠశాల స్థాయి నుంచి జిల్లా స్థాయికి ఎంపికైన ప్రతిభావంతుల వివరాలను దుర్గరాజు వెల్లడించారు:

కె. తేజశ్రీ, కె. హేమ సాయి రెడ్డి, ఎస్. అహమ్మద్

రీల్ పి. భవ్య పోస్టర్ జె. సాత్విక

**–అభినందనలు:**

జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు మరియు పాఠశాల ఉపాధ్యాయుల బృందం హృదయపూర్వకంగా అభినందించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు చిరు బహుమతులను అందించి, తదుపరి పోటీలకు సిద్ధం కావాలని ప్రోత్సహించారు.

**–తదుపరి అంచె:**

జిల్లాస్థాయి కౌశల్ ఆన్‌లైన్ పరీక్షలు ఈ నెల 27, 28వ తేదీలలో జరగనున్నాయి. ఈ పోటీల్లోనూ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం ఆదర్శనీయం

## టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు

భద్రాద్రి కొత్తగూడెం (ఎల్లో సింగం ప్రతినిధి



హైదరాబాద్ గాంధీభవన్ లో స్వాతంత్ర్య సమరయోధులు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు కుమార్ రావు ,టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర్య పోరాటంలో పోషించిన కీలక భూమికను వివరించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన త్యాగాలను, పోరాట పటిమను నవ సమాజానికి తెలిసేలా చాటి చెప్పాలన్నారు.

# స్వామియే శరణమయ్యప్ప అన్నదాన ప్రభువే శరణమయ్యప్ప.

చల్లపల్లి::ఎల్లో సింగం న్యూస్



ఆంధ్రప్రదేశ్ కృష్ణాజిల్లా చల్లపల్లి గ్రామం విజయవాడ రోడ్ నిమ్మలతోటలో వేంచేసియున్నశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి క్షేత్రం లో స్వాములకు చద్ది ( అన్నప్రసాద వితరణ) కార్యక్రమంలో భాగంగా ఈరోజు 13వ రోజు11- 11-2025మంగళవారం చద్దిదాతలు చల్లపల్లి - వెంకటాపురం వాస్తవ్యులు శ్రీ కోనేరు సరోజిని కుమారుడు కోడలు శ్రీ కోనేరు మారుతి రావు, శ్రీమతి జ్యోతి దంపతులు లి ఆలయంలో చద్ది ఏర్పాటు చేసినారు. వారిని వారి కుటుంబాలకు శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి వారి కృపాకటాక్షములు ఉండాలని ,ఎల్లవేళలా ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలనిస్వామి వారిని ప్రార్థిస్తూ...

## కొత్తగూడెం నియోజకవర్గం ఇన్చార్జికి సమాచారం లేకుండా బి ఆర్.ఎస్.పార్టీ కమిటీల

### బిఆర్ఎస్ పార్టీ మాజీమంత్రి వనమా వెంకటేశ్వర్లు ఖండన

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం నియోజకవర్గం లో 1,చుంచుపల్లి మండలం – 2 శాఖలకు మండల అధ్యక్షులను మరియు సుజాత నగర్ మండలం కు నూతన అధ్యక్షులను బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు కనీసం తనను సంప్రదించ కుండా తను కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జ్ గా ఉన్న తనకు కనీసం సమాచారం లేకుండా కమిటీలు ప్రకటించడాన్ని వనమా వెంకటేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. తన రాజకీయ జీవితం లో వార్డ్ మెంబర్ నుండి మంత్రి గా పనిచేసి, నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రి గా పని చేసిన తను ఎప్పుడు ఇలాంటి చర్యలకు పాల్పడలేదని, పార్టీ లో గ్రూప్ రాజకీయలు చేసి పార్టీ లో చిలిక తెచ్చే పనులు చేయలేదని పార్టీ క్యాడర్ ను అయోమయం కు గురి చేయలేదని, తెలంగాణ బాపు బిఆర్ఎస్



పార్టీ అధినేత కేసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలు తుచాతప్పకుండా పాటిస్తు కొత్తగూడెంకు నియోజకవర్గం లో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేశానని, ఇలా తనను సంప్రదించ కుండా జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పదవులు పంపచం సరైన సంస్కృతి కాదని జిల్లా అధ్యక్షుడు చేసిన ఈ పని తన తీవ్రంగా ఖండిస్తున్నాను అని వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. పార్టీ అధిష్టానం దృష్టి కి ఈ విషయం తీస్కో వెళ్తానని ఈ కమిటీలు రద్దు చేయించి, పార్టీ క్యాడర్ అభిష్టం మేరకు నూతన కమిటీలు వేస్తామని వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. సోషల్ మీడియాలో లో ఈ పదవుల వార్త చూసి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు కు ఫోన్ చేయగా రేగ కాంతారావు ఫోన్ లీఫ్ట్ చేయడం లేదని జిల్లా అధ్యక్షుడు ఇలా ఒంటెద్దు పోకడలకు పోయి పార్టీ క్యాడర్ లో చీలికలు తెస్తే పార్టీకి నష్టం జరిగుతుందని వనమా ఆవేదన వ్యక్తం చేశారు. .

## పీకే ఓ సీ ప్రాజెక్ట్ అధికారిగా పదవీ బాధ్యతలు చేపట్టిన మిక్కినేని రమేష్

### మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం శాలువాతో ఘనంగా సత్కరించిన. కర్నే బాబురావు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

మణుగూరు ఏరియా ప్రతిష్టాత్మక గని పీకే ఓ సీ ప్రాజెక్ట్ ఆఫీసర్ (ఏజెంట్) గా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన మిక్కినేని రమేష్ ని మంగళవారం నాడు తన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసిన పుష్పగుచం శాలువాతో ఘనంగా సత్కరించి తన అభిమానాన్ని చాటుకున్న మణుగూరు ప్రాంత గ్రామనివాసి సామాజిక సేవకులు కర్నె బాబురావు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ గతంలో 2002 నుండి 2013 వరకు మణుగూరు ఏరియాలో పీకే ఓసి లో అసిస్టెంట్ మేనేజర్ గా విధులు నిర్వహించారు. 2013 నుండి 2015 వరకు కాలరీ మేనేజర్ గా శ్రీరాంపూర్ ఆర్కే వన్ ఎ లో రెండు



సంవత్సరాలు విధులు నిర్వహించారు. 2015 నుంచి బెల్లంపల్లి కైరగుడ టు నిర్వహించి 2021 ఏప్రిల్ వరకు పనిచసి పదోన్నతి పై 2021 ఏప్రిల్ కొత్తగూడెం ఏరియా వీకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ గా బదిలీ అయ్యారు. నవంబర్ పదో తారీకు 2025న మణుగూరు ఏరియా పీకే ఓ సి కి ప్రాజెక్ట్ అధికారిగా బదిలీపై వచ్చారనీ కర్నే బాబురావు తెలిపారు. రమేష్ ఆధ్వర్యంలో పీకే ఓసి కి ఉన్న పేరు ప్రఖ్యాతులు కొనసాగించే విధంగా కార్మికులతో కార్మిక సంఘాలతో కాంటాక్ట్ కార్మికులతో, ఓబి వర్కర్లతో మంచి సంబంధాలు కొనసాగించాలని పీకే ఓ సి కి సంస్థ నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలు సాధించే విధంగా పారిశ్రామిక సంబంధాలు కొనసాగించాలని రక్షణతో కొన్ని ఉత్పత్తికి పాటుపడాలని ఆయన ఆకాంక్షించారు

## వికె సెవెన్ ఓసి . ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు కి ఘన సన్మానం

### మర్యాద పూర్వకం కలిసిన కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టి యు సి. వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం వ్యాక్స్ప పిట్ సెక్రటరీ గోపు కుమారస్వామి ఆధ్వర్యంలో. ఐ ఎన్ టి యు సి. కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్. ఐ ఎన్ టి యు సి. పిట్,బ్రాంచి,సెంట్రల్ కమిటీ మెంబర్స్ లను పరిచయం చేస్తూ వీకేసీమ్ లో పనిచేస్తున్న కార్మికుల సమస్యల గురించి ప్రాజెక్ట్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అలానే డిప్యుటేషన్ పై వివిధ ఏరియాస్ లో పనిచేస్తున్న వీకేసీమ్ పర్మనెంట్ కార్మికులను వీకేసీమ్ ప్రారంభం అయి ఇక్కడ పనులు మొదలినందున. వికేఓసిపి నుండి గతములో వెళ్ళినవారిని ని మళ్ళీ తీసుకొచ్చి పూర్వ వైభవం తేవలసింది గా కోరడం జరిగింది. సేఫ్టీ ,ఓసీపీ లో ఉన్న ఇష్యూల పై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమం లొ ఐ ఎన్ టి యు సి నాయకులు విప్లవ రెడ్డి, గౌస్ ,పోషం శ్రీనివాస్, కాసర్ల సమ్మయ్య, భరత్, వసంత్, దుర్గాసింగ్,



కనకం కుమార్, రామారావు,సంధీర్ శ్రీనివాస్,లక్ష్మణ్ రాజు, శ్రీధర్,రామ క్రిష్ణ,పిట్ట శ్రీనివాస్,హన్మంతు,తదితర నాయకులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి పునాది వేసిన మహనీయుడు మౌలానా అబుల్ కలామ్ ఆజాద్.

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం.మంగళవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ 137వ జయంతి, మైనార్టీల సంక్షేమ దినోత్సవం మరియు జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన తో కలిసి హాజరై మౌలానా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి పునాది వేసిన మహనీయుడు మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ సేవలు అపారమని అన్నారు. ఆయన భారత తొలి విద్యాశాఖ మంత్రిగా దేశ విద్యా విధానానికి పునాది వేయడంతో పాటు పేద, వెనుకబడిన వర్గాల పిల్లల విద్యకు మార్గం చూపారని వివరించారు. మౌలానా ఆజాద్ బహుముఖ ప్రజ్ఞాశాలి, స్వాతంత్ర్య సమరయోధుడు, కవి, రచయిత, విద్యావేత్తగా దేశానికి ఎనలేని సేవలు అందించారని గుర్తు చేశారు. ఆయన చూపిన మార్గం నేటికీ విద్యావేత్తలకు, విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశం మరియు రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరు విద్యావంతులు కావాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాభివృద్ధి కోసం అనేక



సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. అర్హులందరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకుని తమ జీవితాన్ని అభివృద్ధి దిశగా నడిపించుకోవాలని సూచించారు. ప్రస్తుతం భారతీయులు ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో విశిష్టమైన సేవలు అందిస్తున్నారంటే, దానికి పునాది మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చూపిన విద్యా దార్శనికతేనని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధికారి సంజీవరావు, బీసీ వెల్ఫేర్ అధికారిని విజయలక్ష్మి, ఐడిఓసి అధికారులు, సిబ్బంది మరియు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం

### సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా




భద్రాద్రి కొత్తగూడెం (ఎల్లో సింగం ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరు కలసికట్టుగా కృషి చేద్దామని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పిలుపునిచ్చారు. మంగళవారం చైతన్యం, డ్రగ్స్ పై యుద్ధం పేరిట సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో సుజాతనగర్ నుండి ఇల్లందు క్రాస్ రోడ్ వరకు నిర్వహించిన బైక్ ర్యాలీలో కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రహమాన్, చుంచుపల్లి మండల సిపిఐ కార్యదర్శి వాసిరెడ్డి మురళి,సుజాత నగర్ మండల సిపిఐ కార్యదర్శి హనుమంత్ రావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ వాడకంతో చాలా మంది యువత పెడదోవపడుతున్నారని, మత్తులో నేరాలు చేస్తూ జైలుకు వెళుతున్నారన్నారు. డ్రగ్స్‌ను అరికట్టడానికి ప్రతి ఒక్కరు నడుం బిగించాలన్నారు.

## డా.కాకుమాను వెంకట వేణుకు ప్రింట్ మీడియా జర్నలిజం నుండి సౌత్ ఇండియా గోల్డెన్ నంది పురస్కార్ 2025 ప్రధానం




హైదరాబాద్/విశాఖపట్నం ఎల్లో సింగం:-

ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ ఏపీజేయు రాష్ట్ర అధ్యక్షుడు గ్రేటర్ టుడే జాతీయ తెలుగు దినపత్రిక నిఘా నిజం నిరంతర ప్రవాహం జాతీయ వార దినపత్రికకు ప్రచురణకర్తగా ఎడిటర్ గా సత్య సంచార్ హిందీ జాతీయ మాస పత్రికకు సహాయ సంపాదికునిగా ఉన్న డా. కాకుమాను వెంకట వేణు ప్రింట్ మీడియా జర్నలిజం నుండి సౌత్ ఇండియా గోల్డెన్ నంది పురస్కార్ 2025 అతిథులచే అందుకున్నారు. హైదరాబాదు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నందు మక్ష్ గ్లోబల్ ఫౌండేషన్ వారు నిర్వహించిన సౌత్ ఇండియా అవార్డ్స్ 2025 లో జర్నలిజం విభాగం నుంచి గోల్డెన్ నంది పురస్కారంను తెలంగాణ మొదటి సభాపతి సిరికొండ మధుసూదనాచారి ఇతర ప్రముఖులు, ఫౌండేషన్ నిర్వాహకులు ఎక్స్యూటివ్ డైరెక్టర్ దినేష్ చెరిపెల్లి ప్రధానం చేశారు. పురస్కార గ్రహీత డాక్టర్ కాకుమాను వెంకట వేణును సిరికొండ మధుసూదనాచారి అభినందిస్తూ పత్రికా రంగంలో ఇప్పటివరకు చేసిన కృషి ఒక ఎత్తు అయితే ఇకనుంచి మరింత బాధ్యతతో సమాజంలో మీ వృత్తి నైపుణ్యతతో ప్రత్యేకంగా ప్రజలను ఆకట్టుకునేలా ఉండాలని సూచిస్తూ రాబోయే కాలంలో మరిన్ని పురస్కారాలు అందుకోవాలని అన్నారు. పురస్కార గ్రహీత డాక్టర్ కాకుమాను వెంకట వేణును సిరికొండ మధుసూదనాచారి అభినందిస్తూ పత్రికా రంగంలో ఇప్పటివరకు చేసిన కృషి ఒక ఎత్తు అయితే ఇకనుంచి మరింత బాధ్యతతో సమాజంలో మీ వృత్తి నైపుణ్యతతో ప్రత్యేకంగా ప్రజలను ఆకట్టుకునేలా ఉండాలని సూచిస్తూ రాబోయే కాలంలో మరిన్ని పురస్కారాలు అందుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కాకుమాను వెంకట వేణు మాట్లాడుతూ గోల్డెన్ నంది అవార్డు అందుకున్నందుకు సంతోషంగా ఉందని ఈ సందర్భంగా నిర్వాహకులకు ముఖ్య అతిథులకు కృతజ్ఞతాభినందనలు తెలుపుతూ రాబోయే కాలంలో జర్నలిజంలో రేపటి తరానికి కావలసిన నాణ్యమైన వార్తా కథనాలతో ప్రజలకు మరింత చేరువగా నాయకులకు అధికారులకు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ వార్త వృత్తి నైపుణ్యం పై రేపటి తరాలకు ప్రత్యేక శిక్షణా తరగతులను ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ (ఏపీజేయు) రాష్ట్ర అధ్యక్షునిగాఇతర కార్యవర్గ సభ్యులతో కలిసి ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# జిల్లా పోలీసులు చేపట్టిన డ్రగ్స్ పై చైతన్య యుద్ధం

## కొత్తగూడెం.జిల్లా పోలీసులు మత్తు పదార్ధాలను రవాణా చేసే వ్యక్తుల సమాచారం అందించండి : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

### కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పిలుపు మేరకు నవంబర్ 15వ తేదీ వరకు జిల్లా పోలీసులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చైతన్యం-డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమాలలో భాగంగా సుజాతనగర్ పోలీసుల ఆధ్వర్యంలో సుజాతనగర్ సెంటర్ నుండి లక్ష్మీదేవిపల్లి,ఇల్లందు క్రాస్ రోడ్డు వరకు భారీ బైకు ర్యాలీని నిర్వహించడం జరిగింది. ముందుగా ఈ ర్యాలీని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ చైతన్యం అనే కార్యక్రమం ద్వారా నిషేదిత గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన యువత పడకుండా,వారికి అవగాహన కల్పించడం,గంజాయి అక్రమ రవాణాను అడ్డుకోవడం కోసం నిరంతర తనిఖీలు చేపట్టడం వంటి కార్యక్రమాలను జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు పోలీసులు చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి ప్రజలు సహకరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. గంజాయి అక్రమ రవాణా చేసే వారి సమాచారం అందించి భాధ్యత గల పౌరులుగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని కోరారు.మత్తుకు బానిసలై యువత తమ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని అన్నారు.ఎవరైనా నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ గానీ,విక్రయిస్తూ గానీ పట్టుబడితే అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుని,అవసరమైతే పీడియాక్టులను కూడా నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఎస్పీ జెండాను ఊపి బైకు ర్యాలీని ప్రారంభించారు. 1000 మందికి పైగా ఈ ర్యాలీలో స్థానికులు, ప్రముఖులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, కొత్తగూడెం 2టౌన్ సీఐ ప్రతాప్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,1టౌన్ సీఐ కరుణాకర్,లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి,సుజాతనగర్ ఎస్సై రమాదేవి సిబ్బంది పాల్గొన్నారు.



# గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదేశాల ప్రకారం

## జనజాతీయ గౌరవ్ దివాస్సింగం వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 19 మండలాలలో గుర్తించిన 131 ఆది సేవా కేంద్రాలలో ఈనెల13వ తేదీ గురువారం రోజున మొదటి జన్ సున్వాయి సెషన్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక గ్రామసభ నిర్వహించి గ్రామాలలోని మౌలిక వసతుల కల్పన మరియు సమస్యల గురించి చర్చించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి జన్ సున్వాయి సెషన్ కార్యక్రంలో భాగంగా పీఎం పీఎం - జన్మంజ్, డి ఏ.జగ్వే, ఆది కర్మయోగి అభియాన్ మరియు ఇతర పథకాల సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు, మరియు గ్రామాలలో నిర్వహిస్తున్న సమీక్షలపై స్థానిక ప్రజల స్పందనలు తెలుసుకోవాలని అన్నారు. అలాగే ప్రతి ఆది సేవా కేంద్రాలలో 15 నవంబర్ 2025న జాతీయ వేడుకలలో భాగంగా భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా ఇతర గిరిజన స్వాతంత్ర్య వీరులకు పుష్పగుచ్చాలు సమర్పించి వారిని స్మరించుకోవాలని, స్వయం సహాయక సంఘాలు, యువజన సంఘాలు, ఆది కర్మయోగి కార్యకర్తలు మరియు స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేసి తద్వార పురోగతి సాదించాలని, ఇది "ఆవురవ్, వికాస్ ఔర్ సమ్మాన్" ను సూచిస్తుందని మరియు ప్రతి ఆదిశేవా కేంద్రాన్ని ఒక శక్తివంతమైన కమ్యూనిటీని తయారు చేస్తుందని ఆయన అన్నారు. సంబంధిత ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమంలో భాగంగా నియమించబడ్డ సంబంధిత అధికారులు సిబ్బంది సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేవిధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు.



# నేడు పాల్వంచలో సిపిఐ జిల్లా స్థాయి మీటింగ్.

## సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం



కొత్తగూడెం : సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల-పట్టణ కార్యదర్శుల సమావేశం బుధవారం కొత్తగూడెం నియోజకవర్గం లోని పాల్వంచ కేఎల్ఆర్ డిగ్రీ కళాశాల రోడ్డులోని శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా నిర్మాణ బాధ్యుడు, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, కల్లూరి వెంకటేశ్వరరావు హాజరవుతున్నట్లు తెలిపారు. సమావేశంలో సిపిఐ వంద సంవత్సరాల వేడుకలు, రాష్ట్ర, జిల్లా ప్రచార జాతాలు, పైలాన్ల ఏర్పాటు, జనసమీకరణ, జనసేవాదళ్ క్యాంపుల నిర్వహణ, స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ సభ్యత్వం, పునరుద్ధరణపై చర్చించనున్నట్లు తెలిపారు. సభ్యులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల రోజున పోలింగ్ బూత్ ల వద్ద ప్రచార సరలిని పరిశీలిస్తున్న.

## రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

### కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం తథ్యం-కొత్వాల

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

హైదరాబాద్ : జూబ్లీహిల్స్ ఎన్నికల రోజు మంగళవారం బోరబండ డివిజన్ పరిధిలోని 46,47,48,49,50 పోలింగ్ బూత్ ల వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ప్రచార సరలి ని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పరిశీలించారు. కాంగ్రెస్ కార్యకర్తలకు తగు సూచనలు చేశారు ఓటింగ్ సరళిని బట్టి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం తథ్యం అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య,సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్,రిటైర్డ్ ఏడీఈ వై వెంకటేశ్వరరావు,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# విద్య ద్వారానే అభివృద్ధి....

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ కి నివాళులు



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

స్వతంత్ర భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రి భారత్ రత్న మౌలానా అబుల్ కలాం జయంతిని జాతీయ విద్యా దినోత్సవంగా మంగళవారం నాయుడువలస పాఠశాలలో హెచ్ ఎం రెడ్డి వేణు ఆధ్వర్యంలో నిర్వహిం చారు, ఈ సందర్భంగా ఇంగ్లీష్ పాఠశాల సహాయకులు కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు మౌలానా చిత్రపటానికి పూలమా ల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని అన్నారు.స్వాతంత్ర్య సమర యోధునిగా, మొట్టమొదటివిద్యా శాఖ మంత్రిగా దేశ విద్యావిధానాన్ని రూపొందించినవాడు, ప్రఖ్యాత కవిగా, బహుభాషా కోవిదునిగా దేశానికి 11 సంవత్సరాలు ఎనలేని సేవలను అందించిన మౌలానా ఆజాద్ చిరస్మరణీయుడు అని అ న్నారు.ఆయన జయంతిని జాతీయ విద్యా దినోత్సవంగా,మైనారిటీ సంక్షేమ దినోత్సవం గా ప్రభుత్వం నిర్వహిస్తుందని విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని అన్నారు.స్వాతంత్ర్య సమర యోధునిగా, మొట్టమొదటివిద్యా శాఖ మంత్రిగా దేశ విద్యావిధానాన్ని రూపొందించినవాడు, ప్రఖ్యాత కవిగా, బహుభాషా కోవిదునిగా దేశానికి 11 సంవత్సరాలు ఎనలేని సేవలను అందించిన మౌలానా ఆజాద్ చిరస్మరణీయుడు అని అ న్నారు.ఆయన జయంతిని జాతీయ విద్యా దినోత్సవంగా,మైనారిటీ సంక్షేమ దినోత్సవం గా ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలియజేశా రు.ఈ సమావేశంలో ఉపాధ్యాయులు రాజ మ్మ, జగదీశ్వరి,కృష్ణంనాయుడు,రమణ , విద్యార్థులు పాల్గొన్నారు...

# ఫ్లోటేడ్ ఫ్యాక్టరీ శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఉమామహేశ్వర రావు

## టీడీపి నాయకురాలు గులివిందల లీలావతి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం MSMEపారిశ్రామిక పార్కులు ఏర్పాట్లు లో భాగంగా రాష్ట్రంలోని 175 నియోజక వర్గాలలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదగా వర్చువల్ పద్ధతిలో ఫ్రోటేడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లకు శంకుస్థాపన చేశారు.అందులో భాగంగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం సింగ్ నగర్ ఎక్సెల్ ప్లాంట్ వద్ద 13.78 కోట్ల తో ఏర్పాటు కానున్న ఫ్లోటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నాకు జిల్లా కలెక్టర్ డాక్టర్.జి.లక్ష్మి శ్యామ గారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శంకుస్థాపన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ స్థానిక శాసనసభ్యులు గౌరవ శ్రీ బోండా ఉమా మహేశ్వర రావు పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, బిజెపి, జనసేన, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొనడం జరిగింది.

# ఏకగ్రీవమైన శ్రీ సీతారామ స్వదేశీ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు...

## అధ్యక్షుడిగా పి దుర్గారావు... ఉపాధ్యక్షుడిగా మజ్జిగ గణపతి



రాజాం వంగరఎల్లో సింగం

విజయనగరం జిల్లా వంగర మండలంలోని మంగళవారం నిర్వహించిన కొట్టిశ శ్రీ సీతారామ స్వదేశీ మత్స్య పారిశ్రామిక సహకార సంఘ ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. సొసైటీ అధ్యక్షుడిగా పెనుబోతుల దుర్గారావు. ఉపాధ్యక్షుడిగా మజ్జిగ గణపతి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా మత్స్యశాఖ డెవలప్మెంట్ అధికారి సిహెచ్ సంతోష్ కుమార్ వ్యవహరించి ఎన్నికల నిర్వహించారు. ఈ సొసైటీలో అధ్యక్షుడితో సహా 9 మంది సభ్యులను డైరెక్టర్ లు గా సొసైటీ సభ్యులు చేతులెత్తే విధానం ద్వారా ఎన్నుకోవడం జరిగింది. డైరెక్టర్లుగా కొక్కర గడ్డ నరసింహమూర్తి(కే సిహెచ్ పల్లి), మల్లి వీడు తవిటిం దొర( సంగా ము)పిల్లి జాను ( మరువాడ)కళింగ సూరయ్య(కింజంగి )రేగిడి సింహాచలం (గీతనాపల్లి)సాకేటి గురయ్య(వంగర) అరసాడ రామయ్య(కొట్టిశ) లను ఎన్నికయ్యారు. ఈ కమిటీలో సెక్రటరీగా మల్లి వీడు. తవిటిం దొర, ట్రెజరర్ గా గుడివాడ రామారావు దొర ను ఎంపిక చేశారు. అనంతర అధ్యక్ష ఉపాధ్యక్ష, డైరెక్టర్లకు సొసైటీ సభ్యులు, మత్స్యక అధికారులు శుభాకాంక్షలు తెలిపారు... అనంతరం సొసైటీ అధ్యక్షులు ఈ దుర్గారావు మాట్లాడుతూ తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రతి సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ సొసైటీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఉపాధ్యక్షులు మజ్జి గణపతి మాట్లాడుతూ ఈ సొసైటీ ఉపాధ్యక్షుడిగా తనకు అవకాశం కల్పించిన మాజీ మంత్రి, రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ గారికి మండల టిడిపి నాయకులకు, మండల పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీ మరింత అభివృద్ధి సాధించడానికి అహర్నిశలు పాటుపడతానని హామీ ఇచ్చారు, తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రతి సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ డెవలప్మెంట్ అధికారి సిహెచ్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ మడ్డువలస రిజర్వాయర్ చి లభించే చేపల ద్వారా సొసైటీ అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలన్నారు. ఈ సొసైటీ ప్రతి సభ్యుడు బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రభుత్వానికి కట్టవలసిన 57 లక్షల లీజును సత్వరమే కట్టి రిజర్వాయర్ పరిరక్షణకు, సొసైటీ పురాభివృద్ధికి ప్రతి ఒక్కరు నడుం బిగించాలని ఆయన సూచించారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా వంగర ఎస్ఐ షేక్ శంకర్, రేగిడి ఎస్ఐ వి. బాలకృష్ణ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యక అధికారులు అధికారులు, పోలీస్ సిబ్బంది, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు...లిలి”లిశ్రీ సీతారామ మత్స్య సహకార సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షుల కు పలువురు నాయకులు అభినందనలు... మడ్డువలస రిజర్వాయర్ లో గల శ్రీ సీతారామ మత్స్య సహకార సొసైటీ అధ్యక్షుడిగా పి దుర్గారావు. ఉపాధ్యక్షుడిగా మజ్జి గణపతి, డైరెక్టర్లను వంగర మండల మాజీ ఎంపీపీ మాజీ జడ్పిటిసి, సీనియర్ నాయకులు బొత్స వాసుదేవరావు నాయుడు, మాజీ ఏఎంసి చైర్మన్ పైల వెంకటరమణ, మాజీ ఎంపీపీ ప్రతినిధి ఎలకల దుర్గాప్రసాద్, పార్టీ మండల అధ్యక్షుడు పిన్నింటి మోహన్, పిఎసిఎస్ అధ్యక్షుడు బెజ్జిపురం రవి , రాజాం ఏఎంసి వైస్ చైర్మన్ లచ్చుభుక్త ధనలక్ష్మి కృష్ణమూర్తి, టిడిపి సీనియర్ నేత ఉత్తరవెల్లి మురళీకృష్ణ, తోటపల్లి ప్రాజెక్ట్ ఉపాధ్యక్షుడు కిషోర్ కుమార్, టిడిపి పార్టీ మండల మాజీ అధ్యక్షుడు బెజ్జిపురం త్రినాథ్, ఎంపీటీసీలు రమేష్, టిడిపి నాయకులు వేగిరెడ్డి కృష్ణ ,శ్రీను , టిడిపి నాయకులు అభినందనలు తెలిపారు. ఉపాధ్యక్షుడిగా ఎంపికైన దళిత నాయకుడు మజ్జి గణపతికి దళిత బహుజన సంఘాల నాయకులు మజ్జి. గణపతి రావు, గంగులు, చిన్న, డర్రు. రాంబాబు, సిర్లి. రాజు, గణపతి, బుజ్జి, సాయి, సింహాచలం, పలువురు దళిత బహుజన నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

# చెరువుల సమస్యను జల వనరుల శాఖ మంత్రికి వినతి పత్రం సమర్పించిన కోడూరు బాలసుబ్రమణ్యం



తిరుపతి (ఎల్లో సింగం)

తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కొడూరు బాలసుబ్రహ్మణ్యం , రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడు కి నేడు ఒక సమగ్ర వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ వినతిలో తిరుపతి నగరంలోని ప్రధాన చెరువుల అభివృద్ధి, అందంగా తీర్చిదిద్దడం మరియు ఆక్రమణల నుంచి రక్షించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.తిరుపతి “ల్యాండ్స్ ఆఫ్ లేక్”గా పేరుగాంచింది. అయితే గత కొన్నేళ్లుగా ఈ చెరువులు ఆక్రమణలు, మురుగు నీటి ప్రవాహం, మట్టి పేరుకుపోవడం వంటి కారణాలతో దెబ్బతిన్నాయి. దాంతో వాటి నీటి నిల్వ సామర్థ్యం తగ్గి, నగరంలో వరద ప్రమాదాలు పెరుగుతున్నాయని డాక్టర్ బాలసుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.అవిలాల చెరువు, పేరూరు చెరువు, రామాపురం చెరువు, కపిలతీర్థం చెరువు, తిమ్మినాయుడు పల్లి మరియు శ్రీనివాస మంగాపురం చెరువులను శుద్ధి చేయడం, బండ్ల బలపరచడం, ఆకర్షణీయమైన ఈకో పార్కులుగా అభివృద్ధి చేయడం వంటి ప్రాజెక్టులను ప్రతిపాదించారు.తిరుపతి అర్బన్ పరిధిలోని పూలవనిగుంట చెరువు సుమారు 30 ఎకరాల విస్తీర్ణంలో ఉండి, ప్రైవేట్ లేఅవుట్లు, అనధికార నిర్మాణాలతో తీవ్రంగా ఆక్రమించబడుతోందని ఆయన తెలిపారు. అలాగే చెన్నయ్యగుంట చెరువు, అన్నా చెరువు లాంటి చెరువులు కూడా ఆక్రమణలకు గురవుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. అవిలాల,పేరూరు,రామాపురం,పూలవనిగుంట చెరువులను అనుసంధానిస్తూ వర్షపు నీటి మురుగు వ్యవస్థను బలోపేతం చేయడం, నీరు%-%చెట్టు మరియు స్మార్ట్ సిటీ పథకాల కింద చెరువుల అందాలను పెంచే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.తిరుపతి చెరువుల జీఐఎస్ (%+×ూ%) ఆధారిత మ్యాప్ రూపొందించి,¬ ంవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ శాఖలు సంయుక్తంగా పర్యవేక్షణ చేయాలని సూచించారు,చెరువుల అభివృద్ధి కోసం డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టులు (%ణూ=ం%) సిద్ధం చేయడం,నిధులు మంజూరు చేయడం,తిరుపతి అర్బన్ చెరువుల అభివృద్ధి %a% రక్షణ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం, పూలవనిగుంట, చెన్నయ్యగుంట, అన్నా చెరువుల రక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు,తిరుపతి చెరువులు కేవలం నీటి నిల్వలు కాదు , ఇవి నగరానికి జీవనాధారాలు. ఇవి వరదలను అడ్డుకుంటాయి, భూగర్భజలాలను పెంచుతాయి, అలాగే నగర సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలు. ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకుంటే, చెరువుల పునరుద్ధరణతో తిరుపతి మళ్లీ ‘ల్యాండ్ ఆఫ్ లేక్’ గా తిరిగి నిలుస్తుంది” అని ఆయన తెలిపారు.

# ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం: అబుల్ కలాం ఆజాద్‌కు నివాళులు

## -చిట్వేల్ జెడ్పీహెచ్ఎస్‌లో ప్రత్యేక కార్యక్రమం - విద్య యొక్కప్రాముఖ్యతను స్మరించుకున్న ప్రధానోపాధ్యాయులు



చిట్వేల్, నవంబర్ 11: ఎల్లో సింగం ప్రతినిధి

భారత స్వాతంత్ర్య సమర యోధుడు, స్వతంత్ర భారతదేశపు తొలి విద్యా శాఖా మంత్రి అయిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్) చిట్వేల్ నందు మంగళవారం నాడు జాతీయ విద్యా దినోత్సవం కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు.

**-నివాళుల అర్పణ**

కార్యక్రమంలో భాగంగా, ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. దుర్గరాజు మరియు ఉపాధ్యాయ బృందం కలిసి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

**-ఆజాద్ కృషిని స్మరించుకుంటూ**

ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి. దుర్గరాజు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం నవంబర్ 11న దేశవ్యాప్తంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు. ఈ దినోత్సవాన్ని భారతదేశపు మొట్టమొదటి విద్యా మంత్రి మరియు ఆధునిక విద్యకు మార్గదర్శకుడైన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తారని వివరించారు. “విద్యా రంగంలో ఆయన చేసిన కృషిని మరియు విద్య యొక్క ప్రాముఖ్యతను ఈ సందర్భంగా స్మరించుకోవడం మనందరి బాధ్యత. ఆయన చూపిన మార్గంలో ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను సాధించాలి” అని ఆయన అన్నారు.

**-కార్యక్రమంలో పాల్గొన్నవారు:**

ఈ స్ఫూర్తిదాయక కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, రాజశేఖర్, శివ నారాయణ, విజయలక్ష్మి, కళావతి, సుహాసిని, సుజాత, రమాదేవి, ఈశ్వర్ రాజు మొదలగు ఉపాధ్యాయ బృందం, అలాగే పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భద్రాచలం ఏరియా ఆసుపత్రి సందర్శన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

భద్రాచలం టౌన్. ఏజెన్సీ గ్రామాలలో పనిచేస్తున్న వైద్యాధికారులు మరియు సిబ్బంది బాధ్యతతో పనిచేయడం వలన మన జిల్లాకు మంచి పేరు వచ్చిందని ఇదే స్ఫూర్తితో వైద్యాధికారులు పనిచేసే ప్రజల యొక్క మన్ననలు పొందాలని ఈ సందర్భంగా ఏరియా ఆసుపత్రిలో పనిచేసే వైద్యులకు సిబ్బందికి అభినందిస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం నాడు భద్రాచలంలోని ఏరియా ఆసుపత్రిని ఆయన సందర్శించి ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్ మరియు వార్డులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సి ఆర్ ఎం కామన్ రివ్యూ మిషన్ బృందం సభ్యులు భద్రాచలం ఆసుపత్రులలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారని, మారుమూల ప్రాంతాలలో కూడా స్పెషలిస్ట్ వైద్య సేవలు అద్భుతంగా అందుతున్నాయని కొనియాడారని అన్నారు. ఆస్పత్రులలో పని చేసే అన్ని స్థాయి సిబ్బంది శ్రద్ధ అంకితభావంతో సేవలు అందిస్తున్నట్లు తెలిపారని, మారుమూల ప్రాంతాలలోని ఆసుపత్రులతో పాటు ఏరియా ఆసుపత్రిలో కూడా స్పెషలిస్ట్ వైద్యులు మరియు డయాలసిస్ సెంటర్లు, రేడియాలజిస్టులు, ఐసీయూ నిర్వహణ ఆపరేషన్ థియేటర్ సేవలు బాగున్నాయని తెలిపారని ఆయన అన్నారు. భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో శానిటేషన్ నిర్వహణ సరిగా లేకపోవడం, ఆస్పత్రులలోని వార్డులలో స్లాబ్ పెచ్చులు ఉ డడం గమనించి సంబంధిత వైద్య సిబ్బందిపై మండిపడుతూ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు వహించి ఇటువంటి జరగకుండా చూసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ రవిబాబు, ఆస్పత్రి పర్యవేక్షకుడు రామకృష్ణ, ఆర్ ఎం ఓ రాజేశ్వర్ రెడ్డి మరియు డాక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలి

**-దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి**
**-సమాజంలో జీవన జ్యోతిని వెలిగించాలి స్త్రీ శక్తిని చాటాలి**
**-చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ,ఎమ్మెల్యే డాక్టర్ మురళి మోహన్**
**-మగువలు అన్ని రంగాల్లో ఎదిగేందుకు తోడ్పాటునందిస్తున్న ఏపీ సీఎం చంద్రబాబు చిత్ర పటానికి మహిళలు కలిసి పాలాభిషేకం చేసిన ఎంపీ, ఎమ్మెల్యేలు**

పూతలపట్టు తవణంపల్లి (ఎల్లో సింగం)
మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలని. దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, స్త్రీ శక్తిని చాటాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళి మోహన్ ఆకాంక్షించారు.
జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ -వెలుగు.పూతలపట్టు ఎమ్మెల్యే మురళి మోహన్ నేతృత్వంలో. పూతలపట్టు నియోజకవర్గం,తవణంపల్లిలో నిర్వహించిన తెలుగు మహిళా మార్ట్ లాభాలు , బ్యాంకు రుణాల పంపిణీ కార్యక్రమానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. అంతకు ముందు కార్యక్రమానికి విచ్చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుకు పూతలపట్టు నియోజకవర్గానికి చెందిన మండలాధ్యక్షులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు సాదర స్వాగతం పలికారు. ముందుగా మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి మహిళా మణులతో కలిసి పాలాభిషేకం చేశారు ఎంపీ ఎమ్మెల్యేలు.అనంతరం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ- వెలుగు, శ్రీ శక్తి పథకం కింద మంజూరైన రుణాలకు సంబంధించిన చెక్కులను లబ్ది దారులకు అందించారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే డాక్టర్ మురళి మోహన్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు డ్వాక్రా మహిళలకు గ్రామీణాభివృద్ధి సంస్థ వెలుగు.ద్వారా అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. మహిళలు అన్ని రంగాల్లో ఎదిగేందుకు సీఎం చంద్రబాబు చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. స్త్రీలు సమాజంలో జీవన జ్యోతిని వెలిగించి, స్త్రీ శక్తిని చాటాలని వారు పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ -వెలుగు అధికారిణి శ్రీదేవి, కూటమి నాయకులు, కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.



# సమాజంలో మార్పు తెచ్చేది విద్యే
# ఆ దిశగా టిడిపి పనిచేస్తోంది

**-తెలుగుదేశం హయాంలోనే మారుమూల ప్రాంతాల అభివృద్ధి**
**-అన్ని రకాల సౌకర్యాల ఏర్పాటుకు చర్యలు**
**-చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి**

పలమనేరు (ఎల్లో సింగం)
సమాజంలో మార్పు తెచ్చేది విద్యేనని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి అన్నారు.గిరిజన ప్రాంత ప్రజలు తమ పిల్లలను బాగా చదివించాలని వారు దొడ్డిపల్లి ఎస్టీ కాలనీ ప్రజలకు సూచించారు.
పలమనేరు మండలంలోని కొలమాసనపల్లి పంచాయతీ, దొడ్డిపల్లి ఎస్టీ కాలనీలో రోప్స్ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజనులకు బియ్యం, నిత్యావసరాలు, సైకిళ్ళు పంపిణీ కార్యక్రమానికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అంతకు ముందు దొడ్డిపల్లి ఎస్టీ కాలనీకి చేరుకున్న ఎంపీ, ఎమ్మెల్యేలకు రోప్స్ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ నిర్వాహకులు సాదర స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వలనతో సమావేశాన్ని ప్రారంభించారు.అనంతరం కాలనీలో ఏర్పాటు చేసిన సోలార్ లైట్లను వారు ప్రారంభించారు. అదేవిధంగా పలువురు విద్యార్థినీలకు సైకిల్స్ పంపిణి మరియు 50 పేద కుటుంబాలకు రేషన్ పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు,ఎమ్మెల్యే అమర్ నాథ్ రెడ్డి కాలనీ వాసులను ఉద్దేశించి ప్రసంగించారు. మారుమూల అటవీ ప్రాంతంలోని కాలనిలో సిసి రోడ్లు విద్యుత్ , ఇతర సౌకర్యాలు ఉండడం చాలా ఆనందంగా ఉందని ఎంపీ సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు తన వంతు సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే, హరిజన గిరిజన ప్రాంతాల అభివృద్ధి జరిగిందన్నారు. దొడ్డిపల్లి ఎస్టి కాలనీకి సౌకర్యాలు ఉన్నప్పటికీ చప్పిడిపల్లి నుంచి కాలనీ వరకు రోడ్డును త్వరలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటా ామన్నారు. మారుమూల ప్రాంతాలలోని పేదలను గుర్తించి వారికి సాయం అందిస్తున్న రూప్స్ స్వచ్ఛంద సంస్థను ఆయన అభినందించారు.
భవిష్యత్తులో నూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని నిర్వాహ కులకువారు సుచించారు. ఈ కార్యక్రమంలో ద్రవిడ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ దొరస్వామి నాయుడు, బైరెడ్డిపల్లి మండల పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ, పలమనేరు సింగిల్ విండో చైర్మన్లు వెంకట మునిరెడ్డి, పెద్దబ్బా పలమనేరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నాగరాజు రెడ్డి, గణేష్, ధనుంజయ రెడ్డి, వెంకటరత్నం, సెల్వరాజ్, గిరిబాబు అమర్నాథ్ రెడ్డి గిరిబాబు అమర్నాథ్ రెడ్డి, మంజులమ్మ, మంజులమ్మలతో పాటు రోప్స్ నిర్వాహకులు ధన శేఖర్, సిబ్బంది పౌల్ రాజ్, రమణమ్మ, సుభాషిని, అరవింద్ నిరంజన్ అరవింద్,నిరంజన్,గీత దీప, తదితరులున్నారు.



# ఉర్దూ పాఠశాలలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

## -భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలకు నివాళి - హిందూ-ముస్లిం ఐక్యతపై ప్రధాన దృష్టి





చిట్వేల్, నవంబర్ 11: ఎల్లో సింగం ప్రతినిధి
భారత స్వాతంత్ర్య సమరయోధులు, స్వతంత్ర భారతదేశ తొలి విద్యా శాఖా మంత్రి భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని, చిట్వేల్ మండల పరిషత్ ప్రాథమిక ఉర్దూ పాఠశాలలో మంగళవారం జాతీయ విద్యా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.

**-ఆజాద్ సేవలను స్మరించుకుంటూ.**

ఈ సందర్భంగా జరిగిన సభలో సీనియర్ ఉపాధ్యాయులు కామాటం వెంకటేశ్వర్లు మరియు సామాజిక కార్యకర్త గాడి ఇంతియాజ్ అహ్మద్ ముఖ్య వక్తలుగా పాల్గొన్నారు. వారు మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలను, విద్యా దినోత్సవం యొక్క విశిష్టతను విద్యార్థులకు వివరించారు.జాతీయ ఐక్యత:మౌలానా అబుల్ కలాం ఆజాద్‌గారు కేవలం స్వాతంత్ర్యం కోసం మాత్రమే కాకుండా, ఈ దేశంలోని హిందూ ముస్లింల ఐక్యతలిలిను సాధించడం అత్యంత ప్రధానమని బలంగా విశ్వసించి, అప్పట్లో ప్రకటించారని వక్తలు తెలిపారు.
విద్యా సేవ:విద్యాశాఖ మంత్రిగా ఆయన అమలు చేసిన విలక్షణమైన విద్యా ప్రణాళికలు అలాగే నేడు అగ్రగామిగా వెలుగొందుతున్న అకడమిక్, సాంకేతిక విద్యా సంస్థలకు ఆయన వేసిన పునాదులు అనిర్వచనీయమైనవని కొనియాడారు.సాహిత్యం %- % త్యాగం: చిన్న వయసులోనే (12 ఏళ్లకు) 'నైరంగే ఆలం' పత్రికను వెలువరించడం, 13వ ఏట అద్భుత సాహిత్య విమర్శను సృజించడం ఆయనలోని సాటి లేని విద్వాంసుడిని చాటి చెబుతుంది. స్వతంత్ర పోరాటంలో 10 సంవత్సరాల 7 నెలలు జైలు జీవితం గడపడం ఆయన త్యాగానికి నిదర్శనమని వక్తలు పేర్కొన్నారు.అలాగే, పలు గ్రంథాలను రచించి మహాకవిగా, పండితునిగా, అద్భుత మేధాశక్తిగల ధార్మికవేత్తగా ఆయన ఆర్జించిన ఖ్యాతిని వివరించారు. ఆయన సేవలకు గాను భారత ప్రభుత్వం భారతరత్న గౌరవాన్ని అందించిందని గుర్తుచేశారు. ఇలాంటి మహానుభావుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని విద్యార్థులకు ఉపదేశించారు.

**-విద్యాసామాగ్రి పంపిణీ**

తదనంతరం, పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు మిఠాయిలు మరియు విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఇప్పటికే పలు పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని వక్తలు తెలియజేశారు.

**-ముస్లిం సంక్షేమ సంఘం హామీ:**

కార్యక్రమానికి హాజరైన ముస్లిం సంక్షేమ సంఘ మహిళలు మాట్లాడుతూ, తమ వంతుగా ఉర్దూ పాఠశాల అభివృద్ధికి ఎల్లవేళలా సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. విశాలమైన భవన సదుపాయంతో నూతన పాఠశాల నిర్మాణం కొరకు మరియు విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు కృషి చేస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముస్లిం సంక్షేమ సంఘ సభ్యులు షేక్ మస్తాన్ భాషా, రియాజ్ భాషా, షేక్ షబ్బీర్ భాషా, షేక్ సాదిక్ అలీ, గాడి ఇంతియాజ్ అహ్మద్, మహమ్మద్ ఇలియాజ్, ముస్లిం మహిళలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కామాటం వెంకటేశ్వర్లు ఉర్దూ ఉపాధ్యాయురాలు కుమారి శశాంక , తదితరులు పాల్గొన్నారు.

# శంకుస్థాపన చేశారు రోడ్డు వేసే పనులు మరిచారు

**-తక్షణమే. బస్టాండ్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ కళాశాలకు.**
**సాయిబాబా గుడికి వెళ్లే రోడ్డు మొదలు పెట్టాలి**
**-బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో**
**మహా ధర్నా**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

చర్ల మండలం.టీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో సాయిబాబా గుడి రోడ్డు పనులు వెంటనే మొదలు పెట్టాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ చర్ల బస్టాండ్ ఎదురుగా ఉన్న సాయిబాబా గుడి, ప్రభుత్వం కళాశాలకు వెళ్ళే రోడ్డు గత జనవరిలో రూ 1 కోటి 10 లక్షలతో రోడ్డుకి అధికారులు అనుమతి ఇచ్చారని, 7 నెలల క్రితం బీఆర్ఎస్ పార్టీ రోడ్డు వేయించాలని ధర్నా చేయడం జరిగింది దానికి స్పందించి అడవుడిగా జూన్ 27 భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు శంకుస్థాపన చేసారని, రోడ్డు అనుమతి పోంది సంవత్సరం శంఖుస్థాపన చేసి 6 నెలలు అయినా ఇంత వరకు దాన్ని పట్టించుకున్న నాధుడే లేడని ఇది ప్రభుత్వ వైఫల్యమా లేక కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా అని అన్నారు. 6 గ్యారంటీలు 420 హామీలతో అనేక అబద్ధాలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెసు ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని, ఇప్పుడు ప్రజాప్రతినిధులు శంకుస్థాపనలతో మోసం చేస్తున్నారని, రాష్ట్రంలో ఏ వర్గానికి సంబంధించిన ప్రజలకు న్యాయం చేయడం లేదన్నారు. వెంటనే ఈ రోడ్డు పనులు ప్రారంభంచక పోతె నిరాహార దీక్షకు కూడ వెనుకాడమని, ప్రభుత్వానికి తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, దినసరపు భాస్కర్ రెడ్డి, పంజా రాజు, కాకి అనిల్, కోంభతిని రాము, తడికల బులేబ్బాయి, తుర్రం రవికుమార్, గోరంట్ల వెంకటేశ్వరరావు, కట్టం కన్నారావు, అంబోజి సతీష్, కారం కన్నారావు, కేప గణేష్, సంతపూరి సతీష్, ఎడ్ల రామదాసు, బట్ట కొమరయ్య, గాదం శెట్టి కిషోర్, యన్నమూరి సృజన్, కుకడపు సాయి, చెన్నుమల్ల వంశి, తడికల వెంకటేశ్వర్లు, సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధి పునాది మహనీయుడు

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి వేడుకలు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

భద్రాచలం టౌన్.భారతదేశ ముద్దుబిడ్డ స్వాతంత్ర సమరయోధుడు, విద్యా ప్రదాత, స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న దివంగత మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భద్రాచలం తెలంగాణ మెన్స్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి, దేశం కోసం, దేశ స్వాతంత్ర్యం కోసం, ఉజ్వల భవిష్యత్తు కోసం తమ ప్రాణాలను అర్పించిన మహనీయుల అందరికీ జోహార్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జమాత్-ఇస్లామీ- హింద్ అధ్యక్షులు మునాఫ్, ఐటీసీ ఐడియల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అబ్దుల్ సాబీర్ పాల్గొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రముఖులు అధిక సంఖ్యలో హాజరై మౌలానా ఆజాద్ ని స్మరించారు. ఈ సందర్భంగా మొహమ్మద్ అబ్దుల్ సాబీర్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత స్వాతంత్ర్య పోరాటంలో మాత్రమే కాకుండా, స్వతంత్ర భారతదేశ నిర్మాణంలో కూడా కీలక పాత్ర పోషించారని, ఆయన భారత విద్యా వ్యవస్థకు పునాది వేసిన దూరదృష్టి గల నాయకుడని, ఆయన నమ్మకం ప్రకారం విద్య అనేది వ్యక్తిగత అభివృద్ధి కోసం మాత్రమే కాక, సమాజ ప్రగతి కోసం కూడా అత్యవసరమని, ఆయన చెప్పిన మాటలు నేటికీ మార్గదర్శకంగా ఉన్నాయని అన్నారు. విద్య అనేది కేవలం పుస్తకాలలో కాకుండా, మన ఆలోచనల్లో, మన మనసులో మార్పును తెచ్చేది కావాలని, దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే తయారవుతుందని, అన్నీ మతాలు సత్యం నేర్పుతాయి, కానీ విద్య మనిషిని ఆ సత్యాన్ని అర్థం చేసుకునే స్థాయికి తీసుకెళ్తుందని తెలిపారు. మౌలానా స్ఫూర్తి మన విద్యా వ్యవస్థను సమానత్వం, మానవతా విలువలు, సామాజిక న్యాయం పట్ల కట్టుబడి ఉండేలా చేయాలని మనందరం సంకల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆజాద్ జీవిత స్ఫూర్తిదాయక ఘట్టాలను ప్రతిబింబించే సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం అందరూ ఆయన సేవలను స్మరించి నివాళ్ళు అర్పించారు.

# అరసాడలో 102 కోట్లతో బయోగ్యాస్ ప్లాంట్ కు వర్చువల్గా సీఎం భూమిపూజ



రాజాం ఎల్లోసింగం

సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో ఏపీ బ్రాండ్ ఇమేజ్ అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మీ సంతోషం భవిష్యత్తు.. ఇటికొక పారిశ్రామికవేత్త తయారీ నా లక్ష్యంఅని. పి 4 తో పేదరికం నిర్మూలన కూటమి ప్రభుత్వం ఆశయం అని సిఎం చంద్రబాబు నాయుడు. అన్నారు. ప్రజలు ఆలోచన చేయాల్సిన తరణం ఇది. రాష్ట్రం అభివృద్దే అందరి లక్ష్యం కావాలి అని పిలుపు నిచ్చారు. ప్రతీ ఒక్కరు పెట్టుబడులకు ఆకర్షితులు కావడమే కాక పెట్టుబడులు పెట్టే స్థాయికి యువత ఎదగాలని ఆకాంక్షించారు. మంగళవారం ప్రకాశం జిల్లా కనిగిరి నుండి పర్చువల్ గా రాష్ట్రంలో అనేక కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు ముఖ్యమంత్రి చేశారు. విజయనగరం జిల్లా వంగర మండలం ఆరసాడలో 102 కోట్ల రూపాయల పెట్టుబడితో ప్రారంభించనున్న కంప్రెసర్ బయోగ్యాస్ ప్లాంట్ కు ముఖ్యమంత్రి పర్చువల్ గా శంకుస్థాపన చేశారు. రాజాం తహశిల్దారు శార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి, రాజాం శాసన సభ్యులు కొండ్రు మురళీమోహన్ విజయనగరం శాసనసభ్యులు గజపతి రాజు, పారిశ్రామికవేత్త పి. రామ్మోహన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తో పారిశ్రామికవేత్త రామ్మోహన రావు, ఇంటరాక్ట్ అయ్యారు. తన కుటుంబ నేపథ్యం వివరించి, గతంలో సిఎం చంద్రబాబు పారిశ్రామికవేత్తలకు ఇచ్చిన ప్రోత్సాహంలో పరిశ్రమ ఏర్పాటు చేసానని, చెప్పారు. విరుపేద కుటుంబంలో పుట్టిన తాను బీటెక్ లో గోల్డ్ మెడల్ సాధించానని, 2017లో విశాఖలో జరిగిన సిఐఐ సదస్సులో తమరిసమక్షంలో ఎం ఓ యు జరిగిందని గుర్తు చేసారు. అప్పటినుండి ముఖ్యమంత్రి గారి స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు కొన సాగిస్తున్నట్లు తెలిపార

## రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా జనసేన భారతాల ప్రశాంత్ నియామకం



నందలూరు (ఎల్లో సింగం ప్రతినిధి)

రాజంపేట నియోజకవర్గంలోని జనసేన పార్టీ కార్యాలయం యల్లటూరు భవన్‌లో నందలూరు మండలానికి చెందిన జనసేన యువనేత భారతాల ప్రశాంత్ కు రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏ.ఏం.సి డైరెక్టర్‌గా నియమించిన సందర్భంగా ఆయనకు ఘన సత్కారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రశాంత్ రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజును కృతజ్ఞతలు తెలిపారు.తాను ఈ బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించి,రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.యల్లటూరు శ్రీనివాస రాజు ప్రశాంత్‌కి శాలువా కప్పి సన్మానించి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా శ్రమించాలన్నారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాజంపేట జనసేన నాయకులు, జనసైనికులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం లో ఏర్పాటు చేయబోతున్న ఎఫ్ ఎఫ్ సి నిర్మాణానికి ఈరోజు వర్చువల్ విధానంలో శంకుస్థాపన



కుప్పం ఎల్లోసింగం

కుప్పం నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా "ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక ఎం ఎస్ ఎం ఈ పార్క్" కార్యక్రమంలో భాగంగా పలర్లపల్లి (కుప్పం) లో ఏర్పాటు చేయబోతున్న ఎఫ్ ఎఫ్ సి నిర్మాణానికి ఈరోజు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. పలర్లపల్లిలో 18.5 ఎకరాల భూమిని కేటాయించి, రూ.15.66 కోట్ల పెట్టుబడితో ఈ పరిశ్రమ పార్క్ నిర్మాణం ప్రారంభమైంది. ఈ పార్క్ ద్వారా కుప్పం పరిసర ప్రాంతాల్లో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు, పరిశ్రమల అభివృద్ధి, మరియు ఆర్థిక పురోభివృద్ధికి దారితీసే అవకాశాలు ఏర్పడనున్నాయి.ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.




అందరికి నమస్కారం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు మేరకు మరియు పిలుపుమేరకు సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అన్న బోండా ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ఈరోజు సెంట్రల్ నియోజకవర్గం పరిధిలోని ఎక్సెల్ ప్లాంట్లో పరిశ్రమలు ఉపాధి కల్పన అనే కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అధికారులు కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు. ఇట్లు.... సెంట్రల్ నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు మీద దాసరి ఉదయశ్రీ యాదవ్

# గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ సదా భార్గవి తో ఎమ్మెల్యే భేటీ..



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ సదా భార్గవి తో పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర మంగళవారం భేటీ అయ్యా రు.అమరావతిలో కమిషనర్ ను కలిసిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ట్రై కార్ నిధులు వెంటనే మంజూరు చేయించాలని, వ్యవసాయ పనిముట్లు కు అవసరమైన వనరులు సమకూర్చాలని, గిరిజన రైతులకు రుణాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే గిరిజన సంక్షేమ శాఖ నిధులను త్వరగా విడుదల చేసి గిరిజనుల అవసరాలు తీర్చాలని కోరారు. దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర తెలియజేశారు..

# తెలుగుదేశం పార్టీ కార్యాలయం స్థలం కేటాయింపు

## ఆనందనీయం గోల్ల నరసింహ యాదవ్

తిరుపతి (ఎల్లో సింగం)

తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి పాదాల చెంత తిరుపతిలో తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ కార్యాలయానికి స్థలం మంజూరు పై తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.మొదటినుంచి అన్న నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించినప్పటి నుంచి తిరుపతి అంటే ఎనలేని అభిమానం అని, ఏ సినిమా రిలీజ్ అయిన తిరుమల శ్రీవారి పాదాల తన సినిమా రీలు కు పూజ చేసిన తర్వాత రిలీజ్ చేసే వారని,అదే సంప్రదాయంగా పార్టీ స్థాపించినప్పుడు తిరుపతిలో బహిరంగ మీటింగు ఏర్పాటు చేయడం ఎక్కడెక్కడ నుంచో తండోపతండాలుగా జనాలు వచ్చి మీటింగును భారీ సక్సెస్ చేయడం జరిగిందన్నారు. తిరుపతి రూరల్ మండలం అవిలాల పంచాయితీ లెక్క ధాఖల సర్వే నెంబర్ 495/5, 495/11 రెండు ఎకరాలు స్థలాన్ని మంజూరు చేస్తూ క్యాబినెట్ మీటింగ్ లో ఆమోదించడం చాలా ఆనందదాయకమని అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి ధన్యవాదాలు తెలిపారు. తిరుపతి జిల్లా లో ఏడు నియోజకవర్గాలకు కలిపి స్థలం మంజూరు చేసుకోవడం, భవనం తొందర్లోనే నిర్మించడం జరుగుతుందని, ప్రజల సమస్యలను,పరిష్కరించడానికి సులువుగా ఉంటుందని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని కి, శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కి, గూడూరు ఎమ్మెల్యే సునీల్ కి, వెంకటగిరి ఎమ్మెల్యే రామకృష్ణ కి, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నేను పార్టీ స్థాపించినప్పటి నుంచి తెలుగుదేశం పార్టీలో సుమారు 43 సంవత్సరాలుగా, పార్టీ కార్యకర్త నుంచి ప్రజలకు అందుబాటులో ఉంటూ నిత్యం ప్రజా సమస్యల మీద పోరాడుతూ వున్నానని, పార్టీకి సొంత ప్రజలకు అందుబాటులో ఉంటూ నిత్యం ప్రజా సమస్యల మీద పోరాడుతూ వున్నానని, పార్టీకి సొంతస్థలం లేకపోవడం చాలా బాధగా ఉండేదని అది ఈరోజుతో నెరవేరిందని తెలియజేశారు.పార్టీ కార్యాలయానికి స్థలం మంజూరు చేయడం వలన ఎన్టీఆర్ అభిమానులు పార్టీ కార్యకర్తలు హర్షాన్ని ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు తెలుగుదేశం వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు అతి ఇష్టమైన ప్రదేశం తిరుమల తిరుపతి ఈ ప్రాంతంలో పార్టీ కార్యాలయానికి స్థలాన్ని కేటాయించిన నారా చంద్రబాబు నాయుడు మరియు క్యాబినెట్ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేయడమే కాకుండా నందమూరి అభిమానులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానికులు అందరు కూడా ఈ నిర్ణయాన్ని హర్షిస్తూ ఉన్నారన్న విషయాన్ని తెలియజేయుచున్నాను,జి నరసింహ యాదవ్ తిరుపతి



పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు రాష్ట్ర యాదవ సంక్షేమ అభివృద్ధి సంస్థ చైర్మన్

## అందెశ్రీ కాంస్య విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై తెలంగాణ ప్రభుత్వం వెంటనే నిర్మించాలి.

### రామవరం,మాదిగ సంక్షేమ సంఘం జిల్లా నాయకత్వం.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : జయ జయహే తెలంగాణ గేయ రచయిత,అభ్యుదయ వాది, తెలంగాణ ఉద్యమకారుడు అందెశ్రీ ఆకస్మిక మృతితో తెలంగాణ రాష్ట్రం ప్రజా కళాకారున్ని కోల్పోయిందని ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటు అని, అందేశ్రీ విగ్రహాన్ని వెంటనే హైదరాబాద్ ట్యాంకు బండ్ పై నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని రామవరం మాదిగ సంక్షేమ సంఘం జిల్లా నాయకత్వం. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రముఖ కవి,గాయకుడు అయిన అందెశ్రీ తన గేయాలతో తెలంగాణ ఉద్యమంలో చైతన్య పరచిన వ్యక్తి అని అన్నారు.ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జయ జయహే తెలంగాణ గేయం తో కోట్లాది తెలంగాణ ప్రజలకు ఉద్యమ స్ఫూర్తిని తెలియజేసిన మహోన్నత వ్యక్తి అందెశ్రీ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన ఉద్యమ స్ఫూర్తి కి ప్రోత్సాహకంగా నంది అవార్డును అందించిందన్నారు.ఆయన మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ



సానుభూతి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొయ్యడ వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి సామర్ల సమ్మయ్య, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బరిగెల భూపేష్ కుమార్, జిల్లా నాయకులు బొంకూరి పోశం,ఆవునూరి సంజీవరావు, కొత్తూరు మదనయ్య, ఇండిగపల్లి శంకర్, గొర్రె బాబురావు, మాటేటి అంజయ్య, ఇల్లందుల పోచయ్య, మద్దికుంట గణేష్, నమిల్ల మధు, నాగేల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అన్నమయ్య జిల్లాకు

### సీఎం చంద్రబాబు నాయుడు

**దేవగుడిపల్లిలో పక్కా గృహాల గృహ ప్రవేశాలు - పాల్గొననున్న ఏపీ ఖాదీ బోర్డు చైర్మన్ కె.కె. చౌదరి**

చిట్వేల్, నవంబర్ 11 ఎల్లో సింగం ప్రతినిధి




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు బుధవారం అన్నమయ్య జిల్లాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో ఆయన రాయచోటి నియోజకవర్గం, చిన్నమండెం మండలం, దేవగుడిపల్లి గ్రామంలో ముఖ్యమైన ప్రభుత్వ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు.

**గృహ ప్రవేశాల కార్యక్రమం:**

సీఎం చంద్రబాబు నాయుడు నేడు దేవగుడిపల్లిలో ప్రభుత్వం నిర్మించిన పక్కా గృహాల్లో గృహప్రవేశాల కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. నిరుపేదలకు అందించే ఈ గృహాల ప్రవేశోత్సవం ద్వారా జిల్లాలో గృహ నిర్మాణ పథకం అమలు తీరును ప్రభుత్వం సమీక్షించనుంది.

**చైర్మన్ కె.కె. చౌదరి భాగస్వామ్యం:**

ముఖ్యమంత్రి పర్యటనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కె.కె. చౌదరి పాల్గొననున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న గ్రామీణాభివృద్ధి, గృహ నిర్మాణ కార్యక్రమాల విశిష్టతను ఈ వేదిక ద్వారా ఆయన వివరించనున్నారు.ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం, టీడీపీ మరియు కూటమి పార్టీల నాయకులు అన్ని ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

## నక్కలపల్లిలో ప్రదోషకాల శోభ స్వామివారికి పంచామృతాభిషేకం

### -కార్తీక మాస సందర్భంగా 21 రోజు ప్రదోష పూజలు వైభవం

నక్కలపల్లి, నవంబర్ 11: ఎల్లో సింగం ప్రతినిధి

అత్యంత పవిత్రమైన కార్తీక మాస శుభ సందర్భంగా, నక్కలపల్లి గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ భవాని శంకర స్వామి వారి దేవస్థానం ఆధ్యాత్మిక కాంతులతో మెరిసిపోతోంది. ఈ మాసంలో స్వామివారికి నిర్వహించే పూజా కార్యక్రమాలలో భాగంగా, ఆలయంలో ప్రతిరోజూ ప్రదోష కాలమునందు విశేష సేవలు జరుగుతున్నాయి.

**-నిరంతర అభిషేకం:**

కార్తీక మాస ప్రత్యేక పూజల్లో భాగంగా 21 రోజులు పాటు నిరంతరంగా ఈ ప్రదోషకాల పూజలను నిర్వహించడానికి ఆలయ కమిటీ



ఏర్పాటు చేసింది. ఈ పూజల్లో భాగంగా: ముందుగా స్వామివారికి పంచామృతాభిషేకం అత్యంతభక్తిశ్రద్ధలతోనిర్వహించ బడింది. అనంతరం శ్రీ భవాని శంకర స్వామి వారికి రకరకాల పుష్పాలతో విశేషాలంకరణ జరిపారు.ప్రదోష కాలంలో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివస్తున్నారు. భక్తులు ఉత్సాహంగా “ఓం నమశ్శివాయ” నామస్మరణ చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది.కార్తీక మాసం చివరి వరకు ప్రతిరోజూ ఈ విధంగా ప్రదోష పూజలు, అభిషేకాలు జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## 1 వ వార్డ్ కోటవీధిలో ఇర్లకట్ట దగ్గర బోరింగ్ మరమ్మత్తులు చేపట్టండి

హొళగుందఎల్లో సింగం న్యూస్

1 వ వార్డ్ కోటవీధిలో ఇర్లకట్ట దగ్గర బోరింగ్ మరమ్మత్తులు చేపట్టాలని ఆ కాలనీవాసులు సంబంధిత అధికారులకు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ మండల కేంద్రమైన హొళగుంద స్థానిక కోట వీధిలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఈ బోరింగ్ పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని



కాలనీ వాసులు వారిని కోరారు గత కొన్ని రోజులుగా బోరింగ్ పనిచేయకపోవడంతో మూగజీవులకు త్రాగడానికి నిరు తీవ్ర ఇబ్బందిగా ఉందని అదేవిధంగా కాలనీవాసులకు వాడుకోవడానికి కష్టంగా మారిందని ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులకు వారు కోరారు ఈ కార్యక్రమంలో అమ్రేష్ హనుమంతు చంద్ర సాయిబేష్ తదితరులు పాల్గొన్నారు

## మండలంలోని పర్యటించిన ట్రైని కలెక్టర్లు

ఎల్లో సింగం న్యూస్ హొళగుంద

మండలంలోని దేవరగట్టు శ్రీ మాల మల్లేశ్వర స్వామి ఎల్లార్తి హజరత్ షేక్షావలి షా షావలి ఎన్ ఆర్ జి ఎస్ కార్యాలయం వెలుగు కార్యాలయం రైతు సేవ కార్యాలయాన్ని సందర్శించారు ఈ సందర్భంగా దేవరగట్టులో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆనవాయితీగా జరుగుతున్న దేవరగట్టును బన్నీ ఉత్సవాలపై గ్రామ పెద్దలతో చర్చించారు అనంతరం ఎల్లార్తి శేక్షావలి షాషావలి దర్గాలలో ప్రత్యేక ఫాతిహాలు నిర్వహించి గ్రామంలోని సందర్శించారు అనంతరం మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవన్లో పొదుపు సంఘాల మహిళలతో మాట్లాడారు ప్రభుత్వం నుంచి పొదుపు మహిళల కోసం వచ్చే రుణాలను ఏ విధంగా సద్వినియోగించుకుంటున్నారో వెలుగు అధికారులతో ఆరా తీశారు అనంతరం ఎనర్జీ ఎస్ కార్యాలయంలో అధికారులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పనులపై ఆర తీశారు అనంతరం రైతు సేవ కేంద్రం నందు రైతులు తమ



యొక్క పంట పొలాల్లో ఖరీఫ్ సీజన్ రభి సీజన్లో ఏ విధంగా పంటలు సాగు చేస్తున్నారు పంటలకు చీడ పీడ పురుగుల మందులకు నివారణ కోసం ఎటువంటి పురుగు మందులను వాడుతున్నారు అని మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోక దళ్ అడిగి తెలుసుకున్నారు

# ఘనంగా చిత్తూరు నియోజకవర్గం తెదేపా కార్యవర్గాల ప్రమాణ స్వీకారం

**-ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**-పార్టీ బలోపేతానికి కృషి చేద్దామని తెలుగు తమ్ముళ్లకు పిలుపునిచ్చిన ఎంపీ, ఎమ్మెల్యేలు**

చిత్తూరు (ఎల్లో సింగం)
చిత్తూరులోని తెలుగు దేశం పార్టీ జిల్లా కార్యాలయంలో
చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని చిత్తూర్ అర్బన్, గుడిపాల, చిత్తూరు రూరల్ మండల, క్లస్టర్, టౌన్, యూనిట్, అనుబంధ సంఘాల కార్యవర్గాల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్ మోహన్,చిత్తూరు పార్లమెంటరీ తెదేపా అధ్యక్షుడు సీఆర్ రాజన్, శాప్ చైర్మన్ రవి నాయుడు, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, మాజీ ఎమ్మెల్యే ఎఎస్ మనోహర్, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, చిత్తూరు టీడీపీ పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ తదితరులు హాజరై .చిత్తూర్ అర్బన్, గుడిపాల, చిత్తూరు రూరల్ మండల, క్లస్టర్, టౌన్, యూనిట్, అనుబంధ సంఘాల కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు. ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ మాట్లాడుతూ.
తెలుగుదేశం పార్టీలో నూతనంగా పదవులు పొందిన వారంతా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేస్తూ.ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ కలిగిన పార్టీ అని, బడుగు బలహీన వర్గాలు, మహిళల కోసం నాడు ఎన్టీ రామారావు పార్టీని స్థాపిస్తే.. నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , యువ నేత నారా లోకేష్ పార్టీని ముందుకు నడిపిస్తున్నారని, వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అన్నింటిని నెరవేర్చామని, కూటమిలోని జనసేన, భాజాపా పార్టీలను కలుపుకొని ముందుకెళ్లాలన్నారు. పార్టీని బలోపేతం చేస్తూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి అన్నారు. పదవులు రాలేదని అపార్థం వద్దని, కష్టపడిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పరిశీలకులు సునీల్ కుమార్, మేయర్ ఎస్ అముద, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజులు, చిత్తూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ వెంకటేష్, గుడిపాల మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బా నాయుడు, సురేంద్ర కుమార్, చంద్ర ప్రకాష్, చిత్తూరు టౌన్ కమిటీ అధ్యక్షుడు నరేష్, ఉపాధ్యక్షులు వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శి పచ్చప్ప, అనుబంధం విభాగాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, పార్టీ నాయకులు భారీగా కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిని కలిసిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర...

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అమరావతిలో ఆయనను కలిసి పార్వతీపురంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాసెస్ యూనిట్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రస్తుతం ఉన్న డంపింగ్ యార్డ్ ను పరిశుభ్రం చేయించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన పట్టాభి వచ్చేవారం పార్వతీపురంలో పర్యటించి కొత్త ప్రాసెస్ యూనిట్ మంజూరుతో పాటు డంపింగ్ యార్డ్ క్లీనింగ్ పనులు చేయిస్తానని హామీ ఇచ్చారు. అడగ్గానే సానుకూలంగా స్పందించిన స్వచ్ఛంద్ర కార్పోరేషన్ చైర్మన్ పట్టాభికి ఎమ్మెల్యే విజయ్ చంద్ర కృతజ్ఞతలు తెలియజేశారు త్వరలోనే పార్వతీపురానికి సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాసెస్ యూనిట్ మంజూరు కానుందని, ప్రస్తుతం ఉన్న డంపింగ్ యార్డ్ ప్రదేశం క్లియర్ చేసి పార్కు ఏర్పాటుకు అంగీకారం కుదిరిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోనేల విజయ్ చంద్ర తెలియజేశారు.



## నందలూరులో రోడ్లపై ఇంటర్నెట్ కేబుల్‌లు భయాందోళనలో ప్రజలు

నందలూరు (ఎల్లో సింగం ప్రతినిధి)
నందలూరు మండలంలోని ప్రధాన వీధులు, కాలనీలలో రోడ్లమీదుగా వదిలేయబడిన ఇంటర్నెట్ కేబుల్‌లు మరియు టెలి కమ్యూనికేషన్ కేబుల్ జాయింట్ బాక్సులు ప్రజలకు ఇబ్బందులతో పాటు భయాందోళనలను కలిగిస్తున్నాయి. కేబుల్‌లలో కరెంట్ ప్రవహిస్తుందో లేదో తెలియక వాహనదారులు, పాదచారులు ఆందోళన చెందుతున్నారు.ప్రజలు చెబుతూ ఈ కేబుల్‌లు రోడ్డంతా అడ్డంగా పడి ఉన్నాయి అని.వర్షం పడినప్పుడు మరింత ప్రమాదకరంగా వారి అవకాశం ఉందని.పిల్లలు,వృద్ధులు బయటకు వెళ్లడం కూడా భయంగా మారింది అని ఆవేదన వ్యక్తం చేశారు.స్థానికులు పంచాయతీ అధికారులు,సంబంధిత ఇంటర్నెట్ కంపెనీలు వెంటనే చర్యలు తీసుకొని కేబుల్‌లను తొలగించి సురక్షితంగా ఉండే చోట అమర్చాలని,రోడ్లను పరిశుభ్రంగా ఉంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



# సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి అన్నివేళలా సంసిద్ధం

**-మెడికల్ అటెండెన్స్ నిబంధనలు సరళతరం చేస్తాం,సకాలంలో పదోన్నతులకు చర్యలు తీసుకుంటాం.**

**-ఉద్యోగులు, అధికారులపై విచారణలు కాలపరిమితిలో పూర్తి త్వరలో గనుల వేలంలో 10 బొగ్గు బ్లాక్ల సాధనకు ప్రయత్నాలు.**

**-సింగరేణిని 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి స్థాయికి పెంచుదాం.**

**-కార్మిక సంఘాల సహకారం ఎంతో అవసరం**

**-38వ సంయుక్త సంప్రదింపుల కమిటీ సమావేశంలో సీఎండీ ఎన్.బలరామ్.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం
సింగరేణి భవన్ : గతానికి భిన్నంగా ఈసారి గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక, అధికార సంఘాలతో జరిగిన నిర్మాణాత్మక సమావేశాలు ప్రశాంతంగా , నిర్మాణాత్మక సూచనలతో, సలహాలతో హుందాగా జరిగాయని, కార్మిక సంఘాలు సూచించిన అన్ని సమస్యల పైన కూలంకషంగా చర్చించి సానుకూలంగా నిర్ణయాలు తీసుకుంటామని సీఎండీ ఎన్ బలరామ్ పేర్కొన్నారు.హైదరాబాద్ సింగరేణి భవన్ లో మంగళవారం గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాలు, అధికారుల సంఘం ప్రతినిధులతో 38వ సంయుక్త సంప్రదింపుల కమిటీ సమావేశంలో ఆయన ప్రసంగించారు. కార్మిక సంఘాలు సూచించిన విధంగా మెడికల్ అటెండెన్స్ నిబంధనలను సరళతరం చేస్తామని, కార్మికులకు, అధికారులకు రావాల్సిన పదోన్నతుల్లో ఎటువంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఒకవేళ ఉద్యోగులకు, అధికారులకు ఛార్జీషీట్లు జారీ అయిన పక్షంలో నిర్ణీత వ్యవధిలో వాటిపై విచారణను పూర్తి చేసేలా చూస్తామన్నారు.ఈ సమావేశంలో పాల్గొన్న గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్, ప్రాతినిధ్య కార్మిక సంఘం ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ మరియు రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ జనక్ ప్రసాద్, అధికారుల సంఘం అధ్యక్షులు లక్ష్మీపతి గౌడ్ లు సూచించిన అనేక సమస్యలపై, సూచనలపై సీఎండీ ఎన్.బలరామ్ సానుకూలంగా స్పందించారు. సంస్థ ప్రగతి పైన భవిష్యత్తు ప్రణాళికలను ఎంతో ఉద్వేగంగా వివరించారు.గతంలో బొగ్గు బ్లాకుల వేలం పాటలో పాల్గొనకపోవడం వల్ల కొత్త బ్లాకులను చేపట్టలేకపోయామని, త్వరలో జరగనున్న సుమారు 100కు పైగా బొగ్గు బ్లాకుల వేలం పాటలో పాల్గొని లాభసాటిగా ఉండే కనీసం 10 బొగ్గు బ్లాకులను కచ్చితంగా సాధిస్తామన్న నమ్మకం ఉందన్నారు. ఈ విధంగా సింగరేణి సంస్థను 100 మిలియన్ టన్నుల ఉత్పత్తి సంస్థగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని, ఇందుకు కార్మిక సంఘాలు పూర్తి సహకారం అందించాలన్నారు. ముఖ్యంగా పని సంస్కృతి మెరుగుపడాలని పునరుద్ఘాటించారు. అధికారులు గానీ కార్మికులు గానీ షిఫ్ట్ లోని ఎనిమిది గంటల సమయాన్ని పూర్తిగా సద్వినియోగం చేస్తేనే సంస్థకు మనుగడ ఉంటుందని స్పష్టం చేశారు. ప్రమాదాలు జరిగినప్పుడే రక్షణపై చర్చించడం కాదు.. నిరంతర రక్షణ నియమాలు పాటిస్తూ పనిచేయాలన్నారు. గత ఏడాది కాలంగా రక్షణ పెంపుదలకు తీసుకున్న చర్యలు మంచి ఫలితాలు ఇచ్చాయన్నారు. సింగరేణిని శూన్య ప్రమాద కంపెనీగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు.




బొగ్గు మార్కెట్లో నిలబడటానికి, వినియోగదారులను మనతో ఉంచుకోవడానికి ఇటీవలనే బొగ్గు ధరను దాదాపు వెయ్యి రూపాయల వరకు తగ్గించడం జరిగిందని, నాణ్యత పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. కార్మిక సంఘాలు ఈ అంశాలపై కూడా దృష్టి సారించి తమ వంతుగా సహకరించాలని, కార్మికుల్ని చైతన్య పరచాలని ఆయన పిలుపునిచ్చారు. కేవలం బొగ్గు ఆధారిత కంపెనీగా మాత్రమే కాకుండా బహుళ వ్యాపార విస్తరణ చర్యలను సింగరేణి చేపడుతుందని ఆయన వివరించారు. ముఖ్యంగా కీలక ఖనిజాలకు రానున్న కాలంలో మంచి డిమాండ్ ఉండబోతుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని కీలక ఖనిజ అన్వేషణ, ఉత్పత్తి కోసం ప్రముఖ జాతీయస్థాయి పరిశోధన సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నట్లు వివరించారు.

**అంతర్జాతీయంగా ఐదు దేశాలకు సింగరేణి..**

దేశంలోని 10 రాష్ట్రాల్లో సింగరేణి కార్యకలాపాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు సీఎండీ ఎన్.బలరామ్ వివరించారు. అలాగే చిలీ, బ్రెజిల్, అర్జెంటీనా, ఆస్ట్రేలియా వంటి ఐదు దేశాల్లో కీలక ఖనిజ రంగంలో పనిచేయడానికి ప్రణాళికలు రూపొందించినట్లు వెల్లడించారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఇప్పటికే కార్బన్ డ యాక్సైడ్ నుండి మిథనాల్ తయారీ విజయవంతమైందని తెలిపారు. అలాగే గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి రంగాల్లో కూడా అడుగుపెట్టనున్నామని , 500 మెగావాట్ల పంప్డ స్టోరేజ్ ప్లాంటు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఒడిశాలో 2400 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ ఏర్పాటుతో థర్మల్ విద్యుత్ ద్వారా ఏటా గణనీయమైన లాభాలు వచ్చే అవకాశం ఉందని వివరించారు.సింగరేణి సంస్థ అమలు జరిపిన రూ.1.25 కోట్ల ప్రమాద బీమా పథకం నేడు దేశానికి ఆదర్శంగా నిలవడమే కాకుండా అన్ని సంస్థల్లోనూ అమలు జరపాలని ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి ఆదేశాలు వచ్చాయని వెల్లడించారు. అధికారులకు సంబంధించిన పీఆర్పీ విషయంలోనూ త్వరలో సానుకూల నిర్ణయం రానుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముందుగా డైరెక్టర్(పర్సనల్) గౌతమ్ పొట్రు స్వాగతోపన్యాసం చేయగా.. డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, ఎం.తిరుమలరావులు వివిధ అంశాలపై మాట్లాడారు. జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, జీఎం(పర్సనల్) ఐఆర్, పీఎం కవితా నాయుడు, మరియు కార్పోరేట్ జీఎంలు పాల్గొన్నారు.

# ఘనంగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి



హొళగుందఎల్లో సింగం న్యూస్
మండల కేంద్రమైన హొళగుంద లోని కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఎం అమానుల్లా మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానుల ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జాతీయ విద్యా దినోత్సవం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరుపుకోవడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ అమానుల్లా మంగళవారం మాట్లాడుతూ. మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ 1888 నవంబర్ 11న మక్కా నగరంలో జన్మించారన్నారు పాలన అబుల్ కలాం ఆజాద్ గాంధీజీ ప్రారంభించిన సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొని అందులో 1920 లో భారత జాతీయ కాంగ్రెస్లో చేరారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఢిల్లీ కాంగ్రెస్ ప్రత్యేక స్టేషన్ అధ్యక్షుడిగా 1923లో ఎన్నికయ్యారు. మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ 1940 లో రామ్గడ్ లో కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికయ్యారనీ. ఈయన 19 46 వరకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవులు ఉన్నారు. భారతదేశ తొలి కాంగ్రెస్ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ మంత్రివర్గంలో తొలి భారత దేశ కేంద్ర విద్యా శాఖ మంత్రిగా బాధ్యత చేపట్టిన ఏకైక ముస్లిం అయినటువంటి మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిగా బాధ్యత అప్పగించడం జరిగిందన్నారు దేశంలో ఉన్న చరిత్రక సామాజిక పరిస్థితులకు అనుగుణంగా పాఠ్యాంశాలను నిర్ణయించడంలో కీలక పాత్ర పోషించారు. సహాయ నిరాకరణ ఉద్యమం ఉప్పు సత్యాగ్రహం క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని. భారతదేశ స్వాతంత్రం కోసం పోరాడి మన భారతీయుల కోసం స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారి చేతిలో అనేక సంవత్సరాలు కారాగార శిక్ష అనుభవించిన ముస్లిం మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అన్నారు ఆయన చేసిన సేవకు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షునిగా చేపట్టడం జరిగిందనీ అదేవిధంగా 1992లో భారతరత్న పురస్కారంతో గౌరవించి ఆయన జన్మదినం జాతీయ విద్యా దినోత్సవం గా ప్రకటించి భారత జాతి తన గౌరవాన్ని చాటుకుందని మండల కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఎం అమానుల్లా ధీమా వ్యక్తం చేశారుముస్లింలకు గౌరవించే పార్టీ ఏదైనా ఉందంటే కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని అమానుల్లా అన్నారు.ఎందుకంటే పక్క రాష్ట్రమైన తెలంగాణలో మాజీ క్రికెట్ కెప్టెన్ అజారుద్దీన్ కి మంత్రి పదవి ఇచ్చిన ఘనత మన కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని దీనిద్వారా అర్థమవుతుందని కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఎం అమానుల్లా హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పరిశ్రమలు ఉపాధి కల్పన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన దగ్గుమళ్ళ ప్రసాదరావు



చిత్తూరు (ఎల్లోసింగం)
చిత్తూరు రూరల్ మండలం, వెంకటాపురం వద్ద పరిశ్రమలు- ఉపాధి కల్పన పేరుతో నూతనంగా ఏర్పాటు చేసిన ఎం ఎస్ ఈ- సి డి పి కి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో విశాఖపట్నం నుంచి భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా 5-వెంకటాపురంలో నిర్వహించిన కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద రావు,తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటు జిల్లా అధ్యక్షుడుసి.ఆర్.రాజన్ ,నగర మేయర్ కుమారి అముద , మాజీఎమ్మెల్సీదొరబాబు ,చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ , జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ , చుడా ఛైర్పర్సన్ కఠారి హేమలత , శాప్ చైర్మన్ రవి నాయుడు , టిడిపి చిత్తూరు పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ ,టిడిపి సీనియర్ నేత చంద్రప్రకాష్ , ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పాల్గొన్నాను.రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తూరు నియోజకవర్గం పరిధిలోని చిత్తూరు రూరల్ మండలం,5-వెంకటాపురంలో పరిశ్రమలు -ఉపాధి కల్పన పేరుతో ఎం ఎస్ ఈ- సి డి పి ప్రారంభించడం అభినందనీయమన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు .దీని వల్ల చిత్తూరు పార్లమెంటు పరిధిలోని చిత్తూరు రూరల్ మండలంలో నిరుద్యోగ సమస్యకు పరిష్కారం లభించినట్లు అయింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్తూరు రూరల్ మండలాన్ని పరిశ్రమల సబ్ తీర్చిదిద్దేందుకు నడుంబిగించడం .ఆయన చిత్తశుద్ధికి, పాలనా దక్షతకు నిదర్శనం.ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సి.యం.చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్న వీరమల్లు నరసింహారావు



ఏలూరు జిల్లా ముదినేపలి ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి
ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్న వీరమల్లు నరసింహారావు ముదినేపల్లి మండలం వడాలి లో రైతులు తో మాట్లాడుతూ దళారుల బారిన పడి రైతులు నష్టపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని టిడిపి నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు రైతులను కోరారు. మండలంలోని వడాలి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత ప్రమాణంతో తన పంటను కనీస మద్దతు ధర కన్నా తక్కువకు విక్రయించుకోవలసిన పనిలేదన్నారు. దళారులు , మధ్యవర్తులు , మిల్లర్ల చేతిలో నష్టపోకుండా రైతులు తమ ధాన్యాన్ని విక్రయించుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఏవో బి వేణుమాధవ్ , రైతులు కట్టా కోటయ్య , మారగాని వీర శంకర్రావు , కట్టా రామయ్య , గొర్రెల అర్జునరావు , అనగాని రాంబాబు , వివిఏ సంధ్య , వీఆర్వో పద్మావతి , యూనిట్ ఇంచార్జి వీరమల్లు శేషు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా మార్చండి



హొళగుంద ఎల్లో సింగం న్యూస్
ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా మార్చాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ ఆసుపత్రి అప్ గ్రేడ్ చేసేందుకు సహకరించలని ట్రైనీ ఐఏఎస్ లకు టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులుఅబ్దుల్ సుబాన్, సిబిఎన్ ఆర్మీ మోయిన్,వలి బాషా,తాహెర్ వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ మారుమూల మండలమైన హొళగుంద ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వసతులు లేక ప్రజలు ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిని ముప్పై పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేస్తే ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని వారు తెలియజేశారు సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు సహకరించాలని కోరారు

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డ్ డైరెక్టర్ గా ఆర్ మహేశ్వరి



తిరుపతి (ఎల్లో సింగం)
నియమితులయ్యారు.సోమవారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం శ్రీమతి ఆర్ మహేశ్వరి,రాష్ట్ర సభ్యురాలుగా నియమిస్తూ ప్రకటన జారీ చేసింది. గత కొన్ని ఏళ్లుగా తెలుగుదేశం పార్టీలో అంకితభావంతో పార్టీ ప్రతిష్ట పెంచేందుకు కృషి చేసిన శ్రీమతి ఆర్ మహేశ్వరి పార్టీ గుర్తింపు నిస్తూ రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ డైరెక్టర్ సభ్యురాలుగా నియమించింది.తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గాలో టిడిపి తిరుపతి రూరల్ మండలం విశిష్ట సేవలు అందించిన ఆర్ మహేశ్వరి,ఆంధ్రప్రదేశ్ లేబర్ వెల్ఫేర్ బోర్డ్ డైరెక్టర్ నియమితులవడంతో పలువురు నాయకులు, కార్యకర్తలు ఆర్,మహేశ్వరి అభినందనలు తెలియజేశారు.

# ఐక్యంగా అభివృద్ధి సాధిద్దాం...

### ఘనంగా మైనారిటీ సంక్షేమ - విద్యా దినోత్సవం-ఎస్టీవో పి వి పద్మనాభం






బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
ఐక్యంగా ఉంటే అభివృద్ధిని సాధించటం సాధ్యమవుతుందని బొబ్బిలి ఉప ఖజానా ధికారి పి వి పద్మనాభం అన్నారు.మంగళ వారం స్థానిక ఎన్జీవో హోమ్ నందు కారు ణ్య, రోటరీ సంస్థలు సంయుక్తంగా నిర్వ హించిన భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి నేపథ్యంలో మైనా ర్టీ సంక్షేమం, జాతీయ విద్యా దినోత్సవాన్ని కారుణ్య కార్యదర్శి ప్రవీణ్ కుమార్, రోటరీ కార్యదర్శి శివకాంత్ ఆధ్వర్యంలో కార్యక్ర మాన్ని నిర్వహించారు.ముందుగా స్వతంత్ర భారత దేశ మొదటి విద్యా శాఖ మంత్రి భారత్ రత్న మౌలానా అబుల్ కలాం ఆజా ద్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు.అనంతరం కారుణ్య , రోట రీ జిల్లా చైర్మన్ జె సి రాజు మాట్లాడుతూ మైనారిటీ సంక్షేమం కోసం ఒకరినొకరం సహకరించుకోవాలన్నారు. విద్యా ద్వారా మాత్రమే అభువృద్ధి సాధ్యమని అన్నారు. మైనారిటీ కమ్యూనిటీ విద్యకు అధిక ప్రాధా న్యత నివ్వాలని కోరారు.అనంతరం ముస్లిం సంక్షేమానికి కృషి చేస్తున్న హుదా ముస్లిం వెల్ఫేర్ సంఘం సభ్యులు ఏడుగురికి, ముగ్గురు మైనారిటీ ఉత్తమ ఉపాధ్యాయు లను ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అ ధ్యక్షులు వారణాసి శ్రీహరి, కారుణ్య సభ్య లు రామకృష్ణ, కృష్ణమోహన్, జి సిహెచ్ జి శర్మ, నాగురు రమేష్, సజ్జ అప్పలరాజు, హుదా ముస్లిం సంక్షేమ సంస్థ సభ్యులు పాల్గొన్నారు...

# తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలను

## పటిష్ట కార్యాచరణతో విజయవంతం చేయాలి



**తిరుపతి,(ఎల్లో సింగం)**
పంచమితీర్థానికి విస్తృతంగా ఏర్పాట్లు.కంట్రోల్ కమాండ్ సెంటర్ నుండి పర్యవేక్షణ.అమ్మవారి బ్రహ్మోత్సవాలకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాక, టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్.తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు నవంబర్ 17 నుండి 25వ తేదీ వరకు జరుగనున్న నేపథ్యంలో పటిష్ట కార్యాచరణతో సక్సెస్ చేయాలని టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. తిరుచానూరు ఆస్థానమండంలో మంగళవారం బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, టిటిడి సీవీఎస్వో శ్రీ కే. వి. మురళీకృష్ణ లతో కలసి టిటిడి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, తిరుచానూరు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఇప్పటికే రెండుమార్లు జిల్లా ఎస్పీ, టిటిడి సివిఎస్వో, టిటిడి జేఈవో సమీక్ష నిర్వహించారు. తిరుచానూరు ఆలయం పరిసరాలలోను, పద్మసరోవరం, హెూల్డింగ్ పాయింట్లు వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. పంచమి తీర్థం రోజు దాదాపు 75 వేల మందికి పైగా భక్తులు వచ్చే అవకాశం ఉందని అందుకు తగ్గట్లు అన్నప్రసాదాలు సిద్ధం చేసుకోవాలని, పటిష్ట క్యూలైన్లు, జర్మన్ షెడ్లు, పారిశుధ్య పనులు, వర్షం వచ్చినా భక్తులకు ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. దాదాపు 600 మంది పోలీసులు, 700 మంది టిటిడి సెక్యూరిటీ , 900 మంది శ్రీవారి సేవకులు, 2 వేల మంది పారిశుద్ధ్య కార్మికులు సేవలు అందిస్తారన్నారు.అదేవిధంగా, రోజువారి 10 వేల మందికి అన్నప్రసాదాలు, పంచమి తీర్థం రోజున హెూల్డింగ్ పాయింట్లలో దాదాపు 25 వేల మందికి పైగా భక్తులు వేచియుండే అవకాశం ఉందన్నారు. తిరుమల తరహాలో విద్యుత్ దీపాలంకరణలు, పుష్పాలంకరణలు చేపట్టాలని సూచించారు. భక్తులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా కమాండ్ కంట్రోల్ సెంటర్ లో అన్ని శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి చర్యలు చేపడుతారన్నారు.శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు భారత ఉపరాష్ట్రపతి గౌరవనీయులు సిపి రాధాకృష్ణన్ వచ్చారని, శ్రీ పద్మావతీ అమ్మవారి బ్రహ్మోత్సవాలకు భారత రాష్ట్రపతి గౌరవనీయులు ద్రౌపతి ముర్ము వస్తున్నారని చెప్పారు. తిరుచానూరులో భారత రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. తిరుచానూరులో ఏడాదికేడాది భక్తుల సంఖ్య పెరుగుతోందని, భక్తుల రద్దీకి తగ్గట్లు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఆలయాలకు మహిళా భక్తుల సంఖ్య పెరుగుతోందని, బ్రహ్మోత్సవాలకు మరింత రద్దీ ఉండే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా తిరుచానూరు బ్రహ్మోత్సవాలకు భక్తులను టిటిడి ఈవో ఆహ్వానించారు. అంతకుముందు, టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మంశ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏపీ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నవంబర్ 17వ తేది సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వం తరుపున శ్రీ పద్మావతీ అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించనున్నారని తెలిపారు.తిరుచానూరు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ మాట్లాడుతూ, నవంబర్ 25న పంచమి తీర్థం ఉత్సవాన్ని పురస్కరించుకుని శ్రీవారి ఆలయం నుండి వచ్చే సారె ఊరేగింపు సందర్భంగా తిరుపతి నగరంలో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు మాట్లాడుతూ, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని, ఈ ఏడాది పంచమి తీర్థం రోజున పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. భక్తులకు అవగాహన కల్పించేందుకు ఈసారి మహిళా పోలీసులను ఎక్కువ మందిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.టిటిడి సివిఎస్వో మాట్లాడుతూ ,బ్రహ్మోత్సవాలకు అవసరమైన సిసి కెమెరాలను , సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేసి నాలుగు మాడ వీధులలోను, పంచమి తీర్థం రోజున ప్రవేశ, నిష్క్రమణ మార్గాల యందు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.అంతకుముందు టిటిడి ఈవో, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జేఈవో, సివిఎస్వోలు అధికారులతో కలిసి ఆలయ వాహన మండపం, నాలుగు మాడ వీధులలో, పద్మసరోవరణం, గేట్ నెంబర్ - 4, జెడ్పీ హైస్కూల్, పూడి, నవజీవన్ హెూల్డింగ్ పాయింట్లను పరిశీలించారు. ఈ సమావేశంలో ఆలయ అర్చకులు బాబు స్వామి, మణికంఠ స్వామి, సీఈ శ్రీ టి.వి. సత్యనారాయణ, ఎఫ్.ఎ అండ్ సీఏవో ఓ బాలాజీ, ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, పలువురు ఇతర తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ డాక్టర్ల అవగాహన కార్యక్రమం

## ముఖ్యఅతిథిగా డాక్టర్ సురేష్ బాబు



**కుప్పం, నవంబర్,11/ఏల్లో సింగం**
కుప్పం ఆర్.ఎం.బి గెస్ట్ హౌస్ లో ఈరోజు ఆర్ఎంపి డాక్టర్లకి అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిధి డాక్టర్ సురేష్ బాబు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ గంగాదేవి చిత్తూరు జిల్లా ఆర్ఎంపి ఇన్చార్జ్ చిత్తూరు జిల్లా ఇంచార్జ్ రవి సెక్రెటరీ మరియు నియోజకవర్గ ఆర్ఎంపీ డాక్టర్స్ తగు సూచనలు ఇస్తూ ట్రీట్మెంట్ కోసం వచ్చేవారిని వారి తగిన చికిత్స మాత్రమే చేసి మితిమీరిన ఇంజక్షన్లు వెయ్యరాదు వారికి తెలియని వైద్యం నిర్వహించరాదు డాక్టర్స్ అంటే సమాజంలో ఒక గొప్ప అభిప్రాయం ఉంది ఆ అభిప్రాయాన్ని ప్రజల్లో అలాగే ఉండేలా చూసుకోవాలని డాక్టర్ సురేష్ బాబు వివరించారు కార్యక్రమంలో డాక్టర్ సురేష్ బాబు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ గంగాదేవి చిత్తూరు జిల్లా ఆర్.ఎం.పి ఇంచార్జ్ రవి పల సూచనలు వివరిస్తూ మన జాగ్రత్తలో మనం వైద్యం చేస్తే మన వృత్తి ప్రజల్లో మంచి అనే దానికి మారుపేరుగా నిలబడుతుంది ఇక్కడికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలుపుతూ నాము

# స్వామి వారి విగ్రహా ప్రతిష్ఠ కార్యక్రమం

## పాల్గొన్న తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి



**ఏలూరు జిల్లా ఎల్లో సింగం**
: కుక్కునూరు మండలం మాధవరం గ్రామంలో కౌండిన్య ముక్తేశ్వర స్వామివారి దేవాలయ ప్రాంగణంలో నూతన నవగ్రహమండపము నాగ బంధ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి విగ్రహా ప్రతిష్ఠ కార్యక్రమంలో తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి ముఖ్య అతిధి గా పాల్గొన్నారు . ఈ సందర్భంగా ప్రజలంతా సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆశివయ్యను ప్రార్థించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కొరకు తపన ఫౌండేషన్ ద్వారా ఆలయ అభివృద్ధి కొరకు 1 లక్ష రూపాయలు విరాళం ఇస్తానని హామీయిచ్చారుఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు తూము వెంకటేశ్వర రావు , ఆలయ కమిటీ చైర్మన్ (విగ్రహ దాత) పోతుల విశ్వేశ్వర రావు, మేడిపల్లి బాబు, నకిరికంటి యేసు బాబు , హనుమంత రావు , గుత్తా లక్ష్మణ రావు, గుత్తా మెహన్ రావు , ఎస్ ఎస్ ఎఫ్ జిల్లా కో. కన్వీనర్ రామకృష్ణ బాల వికాస్ జిల్లా కో కన్వీనర్ వేదాంత కుమార్ , ఎస్ ఎస్ ఫ్ కుక్కునూరు ఖండ ధర్మ ప్రచారక్ కరి ముక్తేశ్వర రావు, వాడపల్లి లక్ష్మణా చార్యులు , వాడపల్లి సాయి వల్లాల రాధాకృష్ణ ముప్పాలా సాంబ శివ , దుద్దుకూరి కృష్ణార్జున రావు, కె వి ఆర్ , మైసాక్షి రామాచారి, బిట్టా అప్పారావు వేముల శేషగిరి, వెలకం బాలకృష్ణ, కోమాళ్ళ బీక్ష్మా చారీ చారీ కెవి ఎన్ దొర, గ్రామస్థులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

# రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల ప్రారంభమైన స్టార్ టర్న్ ఎల్.ఎల్.పి హెూటల్స్.




**చంద్రగిరి (ఎల్లో సింగం)**
మన ప్రియతమ నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదగా వర్చువల్ పద్ధతిలో హెూటల్స్ ని ప్రారంభించారు.
చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని తిరుపతి రూరల్ మండలం తన పల్లి క్రాస్ సమీపంలో ఘనంగా ప్రారంభమైన స్టార్ టర్న్ హెూటల్ ప్రారంభోత్సవం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు ఈ ప్రారంభోత్సవానికి హాజరైన మండల నాయకులు,స్థానిక క్లస్టర్ ఇన్చార్జిలు

# ఏజెన్సీలో ముమ్మరంగా వాహన తనిఖీలు



**సీతంపేట నవంబర్11(ఎల్లోసింగం)**
దేశ రాజధానిలో ఢిల్లీలో బాంబు పేలుడు ఘటనలో భాగంగారాష్ట్ర ప్రభుత్వం హై అలర్ట్ ప్రకటించింది. దీంతోజిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు. దీనిలో భాగంగా స్థానిక ఎస్సై వై. అమ్మనరావు హఆధ్వర్యంలోమంగళవారం సీతంపేట స్థానిక అడ్వెంచర్ పార్కు వద్ద ప్రతి కారును క్షుణంగా తనిఖీచేశారు. ద్విచక్ర వాహనాలు సైతం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ట్రైనీఎస్సైలు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో, శ్రీవెంకటేశ్వర గ్రూప్స్ త్రీస్టార్ హెూటల్ భూమి పూజ






నంద్యాల జిల్లా, ( ల్లోసింగం ప్రతినిధి ) ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీ బీసీ జనార్ధనరెడ్డి గారు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. శ్రీశైలం దేవస్థానానికి తరలివచ్చే భక్తులకు ఆధునిక సౌకర్యాలతో కూడిన వసతి కల్పించే ఉద్దేశంతో ఈ త్రీస్టార్ హెూటల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. భూమి పూజ కార్యక్రమంలో.. శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారు, ఆలయ ఛైర్మెన్ శ్రీ పి రమేష్ నాయుడు గారు, ఈవో ఎం.శ్రీనివాసరావు గారు, శ్రీ వెంకటేశ్వర గ్రూప్స్ వ్యవస్థాపకులు శ్రీ రామస్వామి వెంకటరమణ గారు పాల్గొన్నారు.స్వామి వారి విగ్రహా ప్రతిష్ఠ కార్యక్రమంపాల్గొన్న తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి

ఏలూరు జిల్లా ఎల్లో సింగం స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 11: కుక్కునూరు మండలం మాధవరం గ్రామంలో కౌండిన్య ముక్తేశ్వర స్వామివారి దేవాలయ ప్రాంగణంలో నూతన నవగ్రహమండపము నాగ బంధ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి విగ్రహా ప్రతిష్ఠ కార్యక్రమంలో తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి ముఖ్య అతిథి గా పాల్గొన్నారు . ఈ సందర్భంగా ప్రజలంతా సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆశివయ్యను ప్రార్థించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కొరకు తపన ఫౌండేషన్ ద్వారా ఆలయ అభివృద్ధి కొరకు 1 లక్ష రూపాయలు విరాళం ఇస్తానని హామీయిచ్చారుఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు తూము వెంకటేశ్వర రావు , ఆలయ కమిటీ చైర్మన్ (విగ్రహ దాత) పోతుల విశ్వేశ్వర రావు, మేడిపల్లి బాబు, నకిరికంటి యేసు బాబు , హనుమంత రావు , గుత్తా లక్ష్మణ రావు, గుత్తా మెహన్ రావు , ఎస్ ఎస్ ఎఫ్ జిల్లా కో. కన్వీనర్ రామకృష్ణ బాల వికాస్ జిల్లా కో కన్వీనర్ వేదాంత కుమార్ , ఎస్ ఎస్ ఫ్ కుక్కునూరు ఖండ ధర్మ ప్రచారక్ కరి ముక్తేశ్వర రావు, వాడపల్లి లక్ష్మణా చార్యులు , వాడపల్లి సాయి వల్లాల రాధాకృష్ణ ముప్పాలా సాంబ శివ , దుద్దుకూరి కృష్ణార్జున రావు, కె వి ఆర్ , మైసాక్షి రామాచారి, బిట్టా అప్పారావు వేముల శేషగిరి, వెలకం బాలకృష్ణ, కోమాళ్ళ బీక్ష్మా చారీ చారీ కెవి ఎన్ దొర, గ్రామస్థులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

# ఢిల్లీ బాంబు పేలుడు అమానుషం

## జనసేన నాయకులు మాదాసు నరసింహా

## 'ఇది పిరికిపంద చర్య' -మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి

చిట్వేల్/, నవంబర్ 11: ఎల్లో సింగం ప్రతినిధి




దేశ రాజధాని ఢిల్లీలోని చారిత్రక ఎర్రకోట వద్ద సోమవారం రాత్రి జరిగిన కారు బాంబు పేలుళ్ల సంఘటన అత్యంత అమానుషమని చిట్వేలి మండల జనసేన నాయకులు మాదాసు నరసింహ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై ఆయన మీడియాతో మాట్లాడుతూ, అమాయక ప్రజలు 9 మంది మృతి చెందడం మరియు 20 మందికి పైగా గాయాలబారిన పడటం తీవ్ర విచారకరమన్నారు.అమానవీయ చర్య:'ఏమాత్రం దయ, కనికరం లేకుండా, అన్యం పుణ్యం ఎరుగని సామాన్య ప్రజల పట్ల ఇంతటి క్రూరంగా వ్యవహరించడం పిరికిపంద చర్య గా ఆయన అభివర్ణించారు. దేశ భద్రతను ఉల్లంఘిస్తూ, పౌరుల ప్రాణాలను తీయడం అత్యంత హేయమైన చర్య" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

**డిమాండ్‌లు:**

ఈ పేలుళ్లకు బాధ్యులైన వారిపై కేంద్ర ప్రభుత్వం తక్షణం కఠిన చర్యలు తీసుకోవాలని, వారిని చట్టం ముందు నిలబెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.మృతుల కుటుంబాలకు జనసేన పార్టీ తరపున తమ ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నామన్నారు.ఇటువంటి అమానవీయ సంఘటనలను రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరూ తీవ్ర స్థాయిలో ఖండించాలని, ఉగ్రవాద చర్యలను అణిచివేసేందుకు ప్రభుత్వానికి సహకరించాలని ఆయన ప్రజలను కోరారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం MSME పారిశ్రామిక పార్కుల ఏర్పాటులో భాగంగా 175నియోజకవర్గాలలో మన గౌ" ముఖ్యమంత్రి వర్యులు శ్రీ.నారా.చంద్రబాబు నాయుడు గారి చేతులమీదుగా వర్చ్యువల్ పద్ధతిలో ఫ్లోటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లకు శంకుస్థాపన కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది .విజయవాడ సింగ్ నగర్ ఎక్సెల్ ప్లాంట్ నందు నిర్వహించిన ఈ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎంఎల్ఏ మరియు ప్రభుత్వ విప్ శ్రీ బొండా ఉమా మహేశ్వర రావు గారు, కలెక్టర్ లక్ష్మీషా గారు,ఆంధ్రప్రదేశ్ నాగవంశం సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు.రమణారావు గారు, కార్పొరేటర్ కంచి.దుర్గ మరియు అధికారులు ,కార్యకర్తలు,ప్రజలు

# గోళ్లవారిపల్లె బాధిత కుటుంబానికి అండగా ఎంపీ విపిఆర్



**- 5 లక్షల చెక్కు అందజేసిన విపిఆర్ సిబ్బంది**

**- కర్నూలు బస్సు ప్రమాద బాధిత కుటుంబానికి అండగా ఉంటానని నాడు హామీ ఇచ్చిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి**

**- ఇచ్చిన మాట మేరకు ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా**

కర్నూలు ఎల్లో సింగం

రోడ్డు ప్రమాద ఘటనలో మృతి చెందిన వింజమూరు మండలం గోళ్లవారిపల్లెకు చెందిన గోళ్ల రమేష్ కుటుంబ సభ్యులకు నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆర్థిక భరోసా అందించారు. బాధిత కుటుంబానికి 5 లక్షల చెక్కు అందజేశారు. ఈ మేరకు విపిఆర్ సిబ్బంది శంకర్, రమేష్ తదితరులు రమేష్ కుటుంబాన్ని కలిసి చెక్కును అందించారు. ఇటీవల ప్రమాదంలో చనిపోయిన బాధిత కుటుంబాన్ని పరామర్శించే సమయంలో తన తరపున 5 లక్షలు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట మేరకు మంగళవారం మృతుడు రమేష్ తండ్రి మాలకొండయ్య, తల్లి సుశీలకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి మనోధైర్యం అందించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి బాధిత కుటుంబానికి ఎప్పుడూ అండగా ఉంటారని వారు తెలిపారు. ఎలాంటి పరిస్థితుల్లో అయినా తప్పకుండా సహాయం చేసేందుకు ముందుం టామని వెల్లడించారు. బాధిత కుటుంబ సభ్యులు కొండా మహేశ్వర రావు మాట్లాడుతూ ఇచ్చిన మాట మేరకు తమ కుటుంబానికి అండగా నిలబడిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారికి



ధన్యవాదాలు తెలిపారు. ఎంపీ వేమిరెడ్డి గారి మద్దతు ఎప్పుడు ఇలాగే ఉండాలని వారు కోరారు.

# నాణ్యత ప్రమాణాలలో ఎక్కడా రాజీ పడొద్దు : అధికారులకు మంత్రి నారాయణ ఆదేశం



ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులపై మంత్రి నారాయణ ప్రత్యేక దృష్టి పెట్టారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు విద్యనందించేలా చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా సిటీ నియోజకవర్గంలో ఉన్న పలు ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి పొంగూరు నారాయణ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎనిమిదవ డివిజన్లోని స్టోన్ హౌస్ పేటలో ఉన్న ఆర్ఎస్ఆర్ స్కూల్ తో పాటు.. 14వ డివిజన్లోని మల్లెల సంజీవయ్య స్కూల్ ఆధునీకీకరణ పనులపై ఆరా తీశారు. పనులు జరుగుతున్న చోటుకు వెళ్లి పరిశీలించారు. అత్యున్నత ప్రమాణాలతో పాఠశాలల ఆధునికీకరణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వి ఆర్ మున్సిపల్ హై స్కూల్ కంటే మెరుగ్గా మౌలిక వసతులు ఉండాలన్నారు.. నాణ్యత ప్రమాణాలలో ఎక్కడా రాజీ పడుద్దని అధికారులను ఆదేశించారు.. తాను తరచుగా ఆకస్మిక తనిఖీలు చేస్తుంటానని.. పనులలో జాప్యం నిర్లక్ష్యం వహించ వద్దన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ విజేత రెడ్డి, 14 డివిజన్ కార్పొరేటర్ కర్తం ప్రతాప్ కుమార్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పసుపులేటి మల్లి,టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in